# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 233 | బుధవారం 20 -08 -2025 | పేజీలు : 12 | వెల-3


## అమరావతి జోలికొస్తే పాతాళానికి తొక్కుతాం
# జగన్ కు కొలికపూడి వార్నింగ్



**పసికూన అమరావతిని నాశనం చేయాలని చూడొద్దన్న కొలికపూడి - విషపు రాతలతో జగన్ పైశాచిక ఆనందం పొందుతున్నారని మండిపాటు - అమరావతిపై చర్చకు రావాలని జగన్ కు సవాల్**

2లో

వైసీపీ అధినేత జగన్ అమరావతిపై ఉద్దేశపూర్వకంగా విషపు ప్రచారం చేయిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మండిపడ్డారు. ఇప్పుడే పుట్టిన పసికూన లాంటి అమరావతిని నాశనం చేయాలని చూస్తే, రైతులు

## తప్పుడు పోస్టుల దండుపాళ్యం బ్యాచ్‌పై కఠిన చర్యలు



**అసత్య ప్రచారాలు చేసే వారిపై చర్యలకు ప్రత్యేక చట్టం తెస్తాం**

**అమరావతి ఎక్కడ మునిగింది? వైసీపీ దుష్ప్రచారంపై హోం మంత్రి అనిత ఫైర్**

2లో

సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించి అభద్రతా భావానికి గురి చేసే దండుపాళ్యం బ్యాచ్‌పై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. దీనిపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేక చట్టాన్ని కూడా తీసుకురానున్నట్లు ఆమె స్పష్టం చేశారు. మంగళవారం ఆమె అమరావతి సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. 'ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పినా వైసీపీ నేతల్లో

# మట్టి దోపిడీ..!

**ప్రతి మండలంలోనూ సాగుతున్న తంతు కొండలు, గుట్టలను మాయం చేస్తున్న వైనం చోద్యం చూస్తున్న గనుల శాఖ అధికారులు**

2లో

జిల్లాలో మట్టి దోపిడీ యథేఛగా సాగుతోంది. మట్టి మాఫియా.. కొండలు, గుట్టలను సైతం తవ్వేసి, మైదానాలుగా మార్చేస్తోంది. గత రెండు, మూడు దశాబ్దాల కాలంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా.. మట్టి దందా మాత్రం ఆగలేదు. ప్రభుత్వానికి చెల్లించేది గోరంతైతే... తవ్వేది మాత్రం కొండలనే. గనుల శాఖ పరిధిలో ఉన్న తవ్వకాల అనుమతులను వైసీపీ హయాంలో ప్రైవేటు సంస్థలకు అప్పగించడంతో మట్టి దోపిడీ మరింత అధికమైంది. జిల్లాలో తక్కువ ప్రాంతాల్లో మట్టి తవ్వకాలకు అనుమతులిచ్చారు. అనధికారికంగా చాలా ప్రాంతాల్లో తవ్వకాలు చేపడుతున్నారు. యథేఛగా తవ్వకాలు చేపడుతున్నా గనుల శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారనే విమర్శలువస్తున్నాయి.

### ఇష్టారాజ్యంగా మట్టి తవ్వకాలు

జిల్లాలో అనుమతుల్లేకపోయినా ఇష్టారాజ్యంగా మట్టి తవ్వేస్తున్నారు. గుట్టలు, కొండలను సైతం కరిగించేస్తున్నారు. పెద్దపెద్ద కొండలైతే ఎక్స్‌కవేటర్లను ఉపయోగించి తొలగిస్తున్నారు. మట్టిని వెంచర్లు, భూములు, ఇళ్లు, రోడ్ల నిర్మాణాలకు తరలిస్తున్నారు. టిప్పర్‌కు రూ. 8వేల నుంచి రూ. 10వేలు సొమ్ము చేసుకుంటున్నారు.



**32.55 హెక్టార్లకే అనుమతులు...**

జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో మాత్రమే మట్టి తవ్వకాలకు అనుమతులున్నాయి. బుక్కరాయసముద్రం పరిధిలో 3, రాప్తాడు మండలం గొందిరెడ్డిపల్లి వద్ద 2, తాటిచర్ల వద్ద 3, చియ్యేడు వద్ద రెండు వేర్వేరు ప్రాంతాల్లో 5.66, డీ.హీరేహాళ్ మండలం పులకుర్తి వద్ద 5.65, గుమ్మఘట్ట మండలం గొల్లపల్లి వద్ద 1.8, కూడేరు మండలం కమ్మూరు వద్ద 3.24, పామిడి సమీపాన 3.3 హెక్టార్లలో,

అనంతపురం రూరల్ మండలం కొడిమి వద్ద 4.9 ఎకరాల్లో మట్టి తవ్వకాలకు గనుల శాఖ అధికారులు అనుమతులు ఇచ్చారు. అనధికారికంగా జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో మట్టి తవ్వకాలు చేపడుతున్నారు.



2లో

# పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వం సీఎం

**పేదరికంపై ప్రజా భాగస్వామ్యంతో పోరాటమని స్పష్టం చేసిన సీఎం**

**కుప్పంలో 250 పేద కుటుంబాలను వ్యక్తిగతంగా దత్తత తీసుకున్న చంద్రబాబు**

**ప్రజల ఆరోగ్యం కోసం 'సంజీవని' పేరుతో సరికొత్త పథకం ప్రకటన**

**సాయంతో పాటు పేద కుటుంబాలకు భరోసా ఇవ్వాలని మార్గదర్శులకు పిలుపు**

**13 లక్షలకు పైగా కుటుంబాలను దత్తత తీసుకున్న 1.41 లక్షల మంది మార్గదర్శులు**

"నేను కూడా ఒక మార్గదర్శినే. మాటలు చెప్పడమే కాదు, చేతల్లో చూపిస్తాను" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. తన సొంత నియోజకవర్గమైన కుప్పంలో 250 పేద కుటుంబాల బాధ్యతను వ్యక్తిగతంగా తీసుకుంటున్నానని ఆయన ప్రకటించారు. ముఖ్యమంత్రిగా, పార్టీ అధ్యక్షుడిగా తాను ఎంత బిజీగా ఉన్నప్పటికీ, దత్తత తీసుకున్న ఆ కుటుంబాల బాగోగుల కోసం కచ్చితంగా సమయం కేటాయిస్తానని హామీ ఇచ్చారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో మంగళవారం జరిగిన 'పీ4' (ప్రజలు-ప్రభుత్వం-ప్రైవేటు భాగస్వామ్యంతో పేదరిక నిర్మూలన) కార్యక్రమం ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, "పేదలకు సేవ చేసినప్పుడు కలిగే సంతృప్తి మరెందులోనూ రాదు. సమాజం ఇచ్చిన సహకారంతో పైకి వచ్చిన వారు, తిరిగి సమాజానికి సేవ చేయాలి. మార్గదర్శులు కేవలం డబ్బులు ఇచ్చి చేతులు దులుపుకోకుండా, బంగారు కుటుంబాలకు అండగా నిలిచి భరోసా ఇవ్వాలి" అని పిలుపునిచ్చారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనే ఎన్టీఆర్ సిద్ధాంతాన్ని తాము బలంగా నమ్ముతామని, కూటమి ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర?యం పేదల కోసమే ఉంటుందని చంద్రబాబు పునరుద్ఘాటించారు.

# ఎనర్జీ ఆడిట్‌లో తొలి ఆలయం గుట్ట

**నాలుగు ఐఎస్ఓ సర్టిఫికేషన్ పురస్కారాలు పత్రాలు అందుకున్న దేవాదాయ అధికారులు**

2లో



## జోరు వానలోనూ బారులు



**తెల్లవారకముందే యూరియా కోసం పరుగులు.. గొడుగులు పట్టుకుని భారీ క్యూ లైన్లలో నిరీక్షణ - పలు జిల్లాల్లో కొనసాగుతున్న రైతుల తిప్పలు**

2లో

## ఇకనైనా ఏడుపులు ఆపండి



**లేకుంటే ఈసారి 11 కూడా ఇవ్వరు**

**నిర్మాణ సమయంలో వర్షానికి గుంతల్లోకి నీళ్లు రావా?**

**ఆ మాత్రానికే ఐకానిక్ భవనాలు మునిగిపోయినట్లా..!: మంత్రి నారాయణ**

**ఏడీసీ సీఎండీతో కలసి క్షేత్రస్థాయి పర్యటన**

2లో

# మట్టి దోపిడీ..!

చెల్లించేది గోరంత... మట్టి తవ్వకాల విషయంలో ప్రభుత్వానికి తక్కువ చెల్లించి ఎక్కువ దోపిడీ చేస్తున్నారు. క్యూబిక్ మీటర్‌కు రూ.200 సీనరేజీ ఫీజు, రవాణాకు టన్నుకు రూ.55 మాత్రమే చెల్లిస్తున్నారు. టిప్పర్‌కు రూ.8వేల నుంచి రూ.10వేల వరకు, ట్రాక్టర్‌కు రూ.3వేల నుంచి రూ.4 వేలు వసూలు చేస్తున్నారు. అనుమతి తీసుకున్న లీజుదారులు కొంత పరిధి దాటి అక్రమంగా తవ్వకాలు చేస్తున్నారని సమాచారం. ఇక అనుమతులు లేకుండానే జిల్లా వ్యాప్తంగా భారీగా తవ్వకాలు చేపడుతున్నారు.

**రాయల్టీ ఇనస్పెక్టర్ల ముసుగులో వసూళ్లు** మట్టి తవ్వకాల్లో అనేక రకాలున్నాయి. గ్రామాల పరిధిలో ఎక్కువగా పొలాల్లో మార్పు కోసం మట్టిని తవ్వుతుంటారు. ఇక వెంచర్లు, ఇళ్ల నిర్మాణాలకు అధికంగా వాడుతుంటారు. రాయల్టీ ఇనస్పెక్టర్ల (ఆర్ఐ) ముసుగులో కొందరు వసూళ్లకు పాల్పడుతున్నారు. ఆర్ఐల అసిస్టెంట్లమని చెప్పి గ్రామీణ ప్రాంతాల్లో ఎవరైనా ట్రాక్టర్లతో మట్టి తరలిస్తుంటే రూ.2వేల నుంచి రూ.3వేలవరకు వసూలు చేస్తుంటారు. వెంచర్లకు తవ్వుతుంటే రూ.5వేల నుంచి రూ.10వేల వరకు వసూలు చేస్తున్నట్లు తెలిసింది.

**జిల్లాలో అక్రమ మట్టి తవ్వకాల్లో కొన్ని..** - గార్లదిన్నె మండలం కల్లూరు సమీపాన ఎక్స్‌కవేటర్‌తో తవ్వి, ట్రాక్టర్లు, టిప్పర్లతో వెంచర్లకు మట్టి తరలించారు. ఇక్కడ తవ్వకాలకు అధికారుల అనుమతి లేదు. మట్టి తవ్వుతుండగా వారంరోజుల క్రితం స్థానికంగా ఉన్న ఇద్దరు వీఆర్వోలు అడ్డుకున్నారు. వారిపై మట్టి తవ్వకాల్లో కీలకంగా ఉన్న టీడీపీ నాయకులే దాడి చేశారు. అయినా పోలీసులు జోక్యం చేసుకోలేదు. - అనంతపురం నగరం చుట్టుపక్కల ప్రాంతాల్లోని కొండలను భారీగా తవ్వేశారు. రియల్ ఎస్టేట్ వెంచర్ల కోసం మట్టిని టిప్పర్లలో తరలిస్తున్నారు.

- అనంతపురం రూరల్ మండలం చియ్యేడు, క్రిష?మరెడ్డిపల్లి, నరసనాయనికుంట, పూలకుంట, ఆలమూరు ప్రాంతాల్లో మట్టి తవ్వకాలు చేపడుతున్నారు. వాటి నుంచి లేఅవుట్లకు సరఫరా చేస్తున్నారు. తాటిచర్ల ఎర్రమట్టి తవ్వకాలకు అనుమతులున్నా సమీపంలో తాజాగా ఓ ఇరిగేషన అధికారి సాయంతో నల్లమట్టి తవ్వారు. వర్షాలు కురుస్తుండటంతో ఈ మధ్యనే ఆపేశారు.- బుక్కరాయసముద్రం సమీపాన, శింగనమల మండలం కొరివిపల్లి, నార్పల మండలం మదుగుపల్లి ప్రాంతాల్లో తవ్వకాలు చేపడుతున్నారు. వీటికి అనుమతులే లేకపోవడం గమనార్హం.- రాప్తాడు మండలం గొందిరెడ్డిపల్లి వద్ద 2 హెక్టార్ల వరకు అనుమతి ఉన్నా... అంత కంటే ఎక్కువే గత ప్రభుత్వ హయాంలో తవ్వేశారు.- గుంతకల్లు మండలం పాతకొత్తచెరువు సమీపాన జాతీయ రహదారి పక్కన, పామిడి మండలంలో కొన్ని గుట్టలను తవ్వి మట్టి తరలిస్తున్నారు.- యాడికి మండలంలోని యాడికి-తిరుణాంపల్లి రోడ్డు పక్కనున్న 40ఎకరాల గుట్టలో మట్టిని రియల్ వ్యాపారులు తవ్వేశారు.- ఉరవకొండ సమీపంలో హంద్రీనీవా ప్రధాన కాలువకు సంబంధించిన మట్టి తరలిస్తున్నారు. అనుమతులు లేకపోయినా ఓ వైసీపీ నాయకుడి వెంచర్‌కు ట్రాక్టర్లతో సరఫరా చేస్తున్నారు. డీ హిరేహాళ్ మండలంలోని కరా?టక సరిహద్దులో మట్టి తవ్వకాలు చేపడుతున్నారు. బళ్లారి-బెంగళూరు రహదారి నిర్మాణంలో మట్టిని వాడుతున్నారు.

**అక్రమ తవ్వకాలు నిజమే...**జిల్లాలో కొన్నిచోట్ల అక్రమ తవ్వకాలు చేపడుతున్నట్లు మా ద ృష్టికొచ్చింది. పది నెలలుగా రూ.15లక్షల వరకు జరిమానా విధించాం. సిబ్బంది కొరతతో పూర్తిస్థాయిలో దాడులు చేయలేకపోతున్నాం. అనుమతి లేకుండా మట్టిని రవాణా చేస్తే చర్యలు తీసుకుంటాం.

# జోరు వానలోనూ బారులు

యూరియా కోసం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘా(పీఏసీఎస)ల వద్ద రైతులు పడిగాపులు కాస్తూనే ఉన్నారు. అరకొర స్టాక్ వస్తుండటంతో తెల్లవారకముందే అన్నదాతలు పీఏసీఎసలకు పరుగులు తీస్తున్నారు. ఇంత చేసినా దొరికేది ఒక్క బస్తానే. రోజంతా వానలో నిలబడ్డా కొందరికి అదీ దక్కడం లేదు. దీంతో అన్నదాతలు ఆవేదనతో వెనుదిరుగుతున్నారు. మహబూబాబాద్ జిల్లా గూడూరు పీఏసీఎసకు వస్తున్న యూరియా స్థానిక అవసరాలకు సరిపోవడం లేదు. సొసైటీకి మంగళవారం 1,200 యూరియా బస్తాలు రాగా, సుమారు 2 వేల మంది లైన్‌లో నిరీక్షించారు. కొంతమంది ఒక రోజు ముందే చేరుకుని సొసైటీ, దుకాణ సముదాయాల ఎదుట నిద్రపోయారు. వందలాది మంది ఉదయం 6 గంటల నుంచే సొసైటీ వద్దకు వచ్చారు. ఆధార్ కార్డులతో మహిళా రైతులు, వ ృద్ధులు, యువకులతో పాటు రైతుల పిల్లలు సైతం లైన్‌లో నిలబడ్డారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గంటల తరబడి లైన్‌లో నిరీక్షించారు. అధికారులు ఒక్కో రైతుకు ఒక్కో బస్తా చొప్పున 1,200 మందికి అందించారు. మిగతా రైతులకు టోకెన్లు ఇచ్చారు. గూడూరు అటవీ శాఖ కార్యాలయం, జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలల్లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి యూరియా కోసం వచ్చిన రైతులకు టోకెన్లు ఇచ్చారు. గద్వాల జిల్లా గట్టు మండలంలో రైతులు తెల్లవారుజామునే పీఏసీఎస్ కార్యాలయానికి చేరుకున్నారు. వెంట తెచ్చుకున్న పట్టాదారు పాసుబుక్కులు, తువ్వాళ్లను లైన్‌లో పెట్టారు. గంటల తరబడి లైన్‌లో నిలుచున్న రైతులు ఈ-పాస్ యంత్రం మొరాయించడంతో సహనం కోల్పోయి అధికారులతో వాగ్వాదానికి దిగారు. కార్యాలయం లోపలికి చొచ్చుకెళ్లే ప్రయత్నం చేశారు. పీఏసీఎస్ చైర్మన్ అక్కడికి చేరుకొని వారిని సముదాయించారు. రైతులు ఆందోళనకు దిగడంతో పోలీసులు సముదాయించారు. అధికారులు ఒక్కొక్కరికి రెండు బస్తాలు ఇవ్వడంతో రైతులు అసహనం వ్యక్తం చేశారు. కరీంనగర్ జిల్లాలోని తిమ్మాపూర్, చిగురుమామిడి, సైదాపూర్ మండలాల్లో రైతులు యూరియా కోసం తెల్లవారుజామునే సహకార సంఘాల వద్దకు చేరుకున్నారు. చిగురుమామిడి మండలం ఇందుర్తిలో ఉదయం ఐదు గంటల నుంచే యూరియా కోసం రైతులు క్యూలో ఉన్నారు. మధ్యాహ్నం వరకు వేచి ఉండగా ఒక్కో రైతుకు రెండు బస్తాలు ఇచ్చారు. సైదాపూర్ మండల కేంద్రంలోని వెన్కేపల్లి సొసైటీలో ఒక్కో రైతుకు ఒక బస్తా పంపిణీ చేశారు. ఆలస్యంగా వచ్చిన వారికి యూరియా అందకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు.

**మెదక్, సంగారెడ్డిలోనూ..** మెదక్, సంగారెడ్డి జిల్లాలో యూరియా కోసం అన్నదాతలకు ఇబ్బందులు తప్పడం లేదు. మంగళవారం వర్షాన్ని సైతం లెక్కచేయకుండా రైతులు దుకాణాల వద్ద బారులు తీరారు. పొలం పనులు మానుకుని గంటల తరబడి లైన్‌లో నిలబడ్డారు. నిజాంపేట, చేగుంట, నర్సాపూర్, చిన్నశంకరంపేట తదితర మండల కేంద్రాల్లోని ఎరువుల దుకాణాల వద్ద పెద్ద ఎత్తున రైతుల క్యూ కనిపించింది. లోడ్ రాగానే ఖాళీ అవుతుండటంతో క్యూలో నిల్చున్నా దొరకని పరిస్థితి ఉందని రైతులు అసహనం వ్యక్తం చేశారు.

# తిరుపతిలో స్పిరిచ్యువల్ స్ట్రీట్

**ఆధ్యాత్మిక అనుభూతి కలిగేలా ఒక వీధి ఏర్పాటు ఆలోచనలో కార్పొరేషన్**
**ఇస్కాన్, అలిపిరి, కపిలతీర్థం రోడ్లలో ఒకటి ఎంపికచేసే అవకాశం**

ప్రసిద్ధ ఆలయాలకు నాలుగు వైపులా ఉండే రోడ్లను మాడవీధులు అంటారు. వీటిని పవిత్రమైన ప్రదేశాలుగా భావిస్తారు. ఆలయాల క్షేత్రమైన తిరుపతి నగరం మొత్తం పవిత్రమైనదే! అందుకే తిరుపతి నగరంలో స్పిరిచ్యువల్ స్ట్రీట్‌ను ఏర్పాటు చేసే దిశగా నగర పాలకసంస్థ అధికారులు ఆలోచిస్తున్నారు. దాదాపు లక్ష మంది దాకా రోజూ తిరుపతి నగరంలోకి వస్తుంటారు. వీరు ఈ రోడ్డులోకి అడుగు పెట్టగానే ఒక ఆధ్యాత్మిక దివ్యానుభూతికి లోనయ్యేలా ఉండాలన్నది ఉద్దేశ్యం. పర్యాటకంగానూ ఇది లాభదాయకంగా ఉంటుందని భావిస్తున్నారు. కమిషనర్ మౌర్య ఈ ఆలోచనకు ఆచరణ రూపం ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. స్పిరిచ్యువల్ స్ట్రీట్‌ను నగరంలో ఎక్కడ ఏర్పాటు చేయాలన్న చర్చ నడిచినట్లు తెలిసింది. గాంధీరోడ్డు, గోవిందరాజుల ఆలయప్రాంతం, బస్టాండు, రైల్వేస్టేషన్ వంటి చోట్ల ఇటువంటి ఏర్పాటు సాధ్యం కాదని అనుకుంటున్నారు. తిరుమలకు వెళ్లే యాత్రికులకు కూడా ఉపయోగపడేలా ఉండాలన్నది ఆలోచన. ఇందుకోసం ఇస్కాన్‌రోడ్డు, కపిలతీర్థం, అలిపిరి ప్రాంతాలను పరిశీలిస్తున్నారు.




**డివైన్ వాక్** స్పిరిచ్యువల్ స్ట్రీట్‌లోకి ప్రవేశించగానే మనసుకు ప్రశాంతత చేకూరాలి. ఆధ్యాత్మిక అనుభూతి కలగాలి. ట్రాఫిక్ గందరగోళం, హారన్లు, అరుపులు ఉండవు. స్పిరిచ్యువల్ స్ట్రీట్‌లో వేదమంత్రాలు, భజనలు, కీర్తనలు, నాదస్వరం మంద్రస్వరంలో వినిపిస్తాయి. సంప్రదాయ దేవాలయ శైలిలోనే లైటింగ్ కూడా ఉంటుంది. దుకాణాలు కూడా ఇదే పద్ధతిలో ఉంటాయి. ఈ వీధిలో ఏవి పడితే అవి విక్రయించరు. తులసి మాలలు, ధూపదీపాలు, పుస్తకాలు, ఆధ్యాత్మిక కళాఖండాలు అమ్మే షాపులు ఉంటాయి. భక్తులకు ప్రసాదాలు, ఆయుర్వేద వస్తువులు, దేవతా మూర్తుల చిత్రపటాలు, హస్తకళా వస్తువులు పూజా సామగ్రి లభిస్తాయి. టీటీడీ సౌజన్యంతో వారంలో ఒకరోజు, లేదా ప్రతినిత్యం తిరుమల సంప్రదాయాలను ప్రతిబింబించే సాంస్క ృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అనుకుంటున్నారు. స్పిరిచ్యువల్ స్ట్రీట్‌లో వాహనాలను అనుమతించరు. కేవలం నడక మాత్రమే ఉంటుంది. నడవలేని స్థితిలో ఉండేవారి కోసం బ్యాటరీ వాహనాలుంటాయి. స్పిరిచ్యువల్ స్ట్రీట్ ఎంపికలో ఇదే పెద్ద సవాలుగా మారుతుంది. వాహనాలను అనుమతి లేదంటే ఆ ప్రాంతపు ప్రజలకు ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయాలి. ప్రజాప్రతినిధుల సహకారంతో దీనిని సాకారం చేసుకునే దిశగా ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలిసింది.

# క ృష్ణా నదికి భారీగా వరద

**ప్రకాశం బ్యారేజీ వద్ద మొదటి హెచ్చరిక జారీ**
**సముద్రంలోకి 4.66 లక్షల క్యూసెక్కులు**
**శ్రీశైలం, నాగార్జున సాగర్, పులిచింతలకు పెరిగిన వరద ఉధ ృతి**
**గోదావరిలో తగ్గుతూ, పెరుగుతూ ప్రవాహం**
**10 లక్షల క్యూసెక్కులకు పెరగొచ్చని అంచనా**
**బలహీనపడిన వాయుగుండం**

క ృషా?నదిలో వరద ఉధ ృతి పెరుగుతోంది.శ్రీశైలం డ్యాం నిండుకుండను తలపిస్తోంది. జూరాల, సుంకేసుల, హంద్రీ నుంచి 3,85,224 క్యూసెక్కుల వరద శ్రీశైలానికి వచ్చి చేరుతోంది. శ్రీశైలం డ్యాం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, మంగళ వారం రాత్రి 882 అడుగులకు చేరింది. 198.81 టీఎంసీల నీరు నిల్వ ఉంది. దీంతో 10 క్రస్ట్‌గేట్లను 14 అడుగుల మేర ఎత్తి 3,45,240 క్యూసెక్కులు..కుడి, ఎడమగట్టు జలవిద్యుత్ ఉత్పాదన ద్వారా 65,509 క్యూసెక్కుల నీటిని దిగువనున్న నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు.అదేవిధంగా పోతిరెడ్డిపాడుకు 30 వేల క్యూసెక్కులు, హెచ్ఎన్ఎసఎసకు 2,818 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌లోకి 4,10,186 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. సాగర్ నీటిమట్టం 584.60 అడుగులకు చేరింది.సాగర్‌లో 296.28 టీఎంసీల నీరు నిల్వ ఉంది.దీంతో నాగార్జున సాగర్ 26 క్రస్ట్‌గేట్లను ఎత్తి 10 అడుగులు మేర ఎత్తి 3,61,322 క్యూసెక్కులు.. కుడి కాలువ ద్వారా 7528, ఎడమ కాలువ ద్వారా 4949, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 33,007, ఎస్ఎల్‌బీసీ ద్వారా 2400, ఎల్ఎల్‌సీ ద్వారా 300 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో 4,09,506 క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు.నాగార్జునసాగర్ నుంచి పులిచింతల ప్రాజెక్టుకు 3,97,807 క్యూసెక్కుల నీరు వస్తుండగా, 4,13,395 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు.ప్రకాశం బ్యారేజీకి 4,73,065 క్యూసెక్కుల వరద వస్తోంది.4 లక్షల క్యూసెక్కులు దాటడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.బ్యారేజీ 69 గేట్లను పూర్తిస్థాయిలోకి ఎత్తి 4,66,905 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజీకి వరద ఉధ ృతి భారీగా పెరుగుతుండడంతో దిగువ నదీ తీర ప్రాంత వాసులు, లంక భూముల రైతులు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

**నేడు గోదావరికి 10 లక్షల క్యూసెక్కులు?** ఎగువ ప్రాంతాల్లో గోదావరి నీటిమట్టం పెరుగుతుండగా ధవళేశ్వరం వద్ద తగ్గుతూ ప్రవహిస్తోంది. ధవళేశ్వరంలోని కాటన్ బ్యారేజీ నుంచి 8,23,083 క్యూసెక్కులు సముద్రంలోకి ప్రవహిస్తోంది.నీటిమట్టం 10.40 అడుగులకు చేరుకుంది. బుధవారం 10 లక్షల క్యూసెక్కుల వరకు పెరగొచ్చని అంచనా వేస్తున్నారు. ఎగువన శబరి ఉధ ృతితో ఛత్తీస్‌గడ్ - ఒడిసా నడుమ సుక్మా సమీపంలో శబరి నదిపై నిర్మించిన వంతెన నీట మునిగింది. అలాగే, మన రాష్ట్రం మీదుగా ఒడిసా వెళ్లే 30 నెంబరు జాతీయ రహదారి నిమ్మలగూడెం వద్ద నీట మునిగింది.భద్రాచలం వద్ద మంగళవారం సాయంత్రానికి నీటిమట్టం 36.00 అడుగులకు చేరింది. పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వేలోకి అదనంగా వస్తున్న 8,00,702 క్యూసెక్కులను అధికారులు దిగువకు విడుదల చేశారు. కొల్లేరు వరద ఉధ ృతి స్వల్పంగా పెరిగింది. దీంతో లంక గ్రామాల ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారు.

**బలహీనపడిన వాయుగుండం**

వాయుగుండం మంగళవారం ఉదయం ఒడిశాలోని గోపాల్‌పూర్ సమీపాన తీరం దాటింది. ఆ తర్వాత పశ్చిమ వాయవ్యంగా పయనించి ఒడిశా మీదుగా ఛత్తీస్‌గడ్‌లో ప్రవేశించే సమయానికి తీవ్ర అల్పపీడనంగా బలహీనపడింది. ఇది బుధవారం ఉదయానికి మరింత బలహీనపడి అల్పపీడనంగా మారుతుందని వాతావరణ శాఖ తెలిపింది.రానున్న 24 గంటల్లో ఉత్తరకోస్తాలో అనేకచోట్ల, దక్షిణ కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల వర్షాలు కురుస్తాయని పేర్కొంది.మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని హెచ్చరించింది. గురువారం నుంచి వర్షాలు క్రమేపీ తగ్గుతాయని తెలిపింది.బుధవారం శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి జిల్లాల్లో మోస్తరు వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.వరద ప్రాంతాల్లో సహాయక చర్యల కోసం విజయవాడ క ృషా?ఘాట్, అవనిగడ్డ, చింతూరు, అమలాపురంలలో ఎస్డీఆర్ఎఫ్ బ ృందాలు అందుబాటులో ఉన్నట్లు పేర్కొంది.

## పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వం సీఎం

రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 1,41,977 మంది మార్గదర్శులు స్వఛ్ఛందంగా ముందుకొచ్చి 13,40,697 బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్నారని ప్రభుత్వం వెల్లడించింది.

**ప్రజారోగ్య పరిరక్షణకు 'సంజీవని'** ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య పరిరక్షణకు సంబంధించి ముఖ్యమంత్రి ఒక కీలక ప్రకటన చేశారు. ప్రపంచ ప్రఖ్యాత 'బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్' సహకారంతో రాష్ట్రంలో 'సంజీవని' పేరుతో ఒక బ ృహత్తర ఆరోగ్య పథకాన్ని తీసుకురానున్నట్లు వెల్లడించారు. "ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటమే ప్రభుత్వ ప్రాధాన్యత. ఇప్పటికే కుప్పంలో గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి డీజీ నెర్వ్ సెంటర్ ఏర్పాటు చేశాం. త్వరలోనే ఈ కార్యక్రమాన్ని చిత్తూరు జిల్లాకు, ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తాం" అని చంద్రబాబు హామీ ఇచ్చారు.

**సంక్షేమం, అభివ ృద్ధికి పెద్దపీట** ఈ నెలలో ఇప్పటికే అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించామని, పెన్షన్లు, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం వంటి పథకాలను అమలు చేశామని సీఎం గుర్తుచేశారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్ల వంటి పథకాలు అమలు చేస్తున్నామన్నారు. అభివ ృద్ధి, సంక్షేమం రెండు కళ్లని, విజన్ 2047 లక్ష్యంగా రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తామని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో పీ4 ఫౌండేషన్ వైస్ చైర్మన్ కుటుంబరావు, ఎన్నార్టీ చైర్మన్ వేమూరి రవికుమార్, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సౌదీ అరేబియాలో ఉన్న ఎన్నారైలు కూడా జూమ్ ద్వారా పాల్గొని పలు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు ముందుకు వచ్చారు.

## అమరావతి జోలికొస్తే పాతాళానికి తొక్కుతాం: జగన్ కు కొలికపూడి వార్నింగ్

ఉద్యమించి జగన్‌ను పాతాళంలోకి తొక్కేస్తారని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.

ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు అమరావతి మునిగిపోయిందంటూ జగన్ తన మీడియా ద్వారా అసత్యాలను ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. "400 ఏళ్ల చరిత్ర ఉన్న హైదరాబాద్ నగరమే చిన్నపాటి వర్షానికి అతలాకుతలం అవుతోంది. అలాంటిది, కొత్తగా నిర్మిస్తున్న అమరావతి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది. తాడేపల్లిలో ఇల్లు కట్టుకున్న జగన్ ఇల్లు మునిగిందా?" అని కొలికపూడి సూటిగా ప్రశ్నించారు. అమరావతి అంశంపై చర్చకు తాను సిద్ధమని, జగన్ లేదా వైసీపీ నుంచి ఎవరైనా రావొచ్చని ఆయన సవాల్ విసిరారు. గతంలో చంద్రబాబు ముందుచూపుతో నిర్మించిన కొండవీటి వాగు ద్వారానే వరద నీరు నదిలోకి వెళుతోందన్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అంతేకాకుండా, 2019లో వైసీపీ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న బొత్స సత్యనారాయణే రాయపూడిలో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నిర్మించిన విషయాన్ని జగన్ మరిచిపోయారా అని నిలదీశారు. ప్రక ృతి విపత్తులు ఎక్కడైనా సంభవిస్తాయని, ముంబై, జమ్మూ కశ్మీర్ వరదలే ఇందుకు నిదర్శనమని అన్నారు. మరోవైపు, కొలికపూడి శ్రీనివాసరావు తిరువూరు బస్టాండ్ నుంచి విజయవాడ వెళుతున్న ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'స్త్రీ శక్తి' ఉచిత బస్సు ప్రయాణ పథకంపై మహిళా ప్రయాణికులను అడిగి తెలుసుకున్నారు. ఈ పథకం వల్ల తిరువూరు నుంచి విజయవాడకు రానుపోను రూ. 240 ఆదా అవుతున్నాయని మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యంగా వైద్యం, చదువుల కోసం తరచూ విజయవాడకు వెళ్లే తమకు ఈ పథకం ఎంతో లబ్ధి చేకూరుస్తోందని వారు ఎమ్మెల్యేకు వివరించారు.

## తప్పుడు పోస్టుల దండుపాళ్యం బ్యాచ్‌పై కఠిన చర్యలు

మార్పు రాలేదు.కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేయడంతో వైసీపీ తట్టుకోలేకపోతోంది.అమరావతి రాజధానిగా కొనసాగాలని లక్షలాది మంది మహిళలు బయటకు వచ్చి పోరాడారు.కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివ ృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక సోషల్ మీడియాలో విషం చిమ్ముతూ వాస్తవాలను అవాస్తవాలుగా చిత్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించడమే గాక అభద్రతా భావానికి గురిచేస్తున్నారు.ముఖ్యంగా అమరావతిపై వైసీపీ అనుకూల మీడియా, సోషల్ మీడియాలో మూకుమ్మడిగా దాడి చేస్తున్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారు.అమరావతి మునిగిపోయిందంటూ వైసీపీ, వైసీపీ నేతలతోపాటు, సాక్షి మీడియా, వైసీపీ సోషల్ మీడియా దుష్ప్రచారం చేస్తోంది.అమరావతి ఎక్కడ మునిగింది? అమరావతి మునిగిపోతే నేను ఇక్కడ ఎలా ప్రెస్ మీట్ పెడతాను? మీరందరూ ఇక్కడికి ఎలా వస్తారు? కొన్ని ప్రాంతాల్లో పునాదులు తీసిన చోట నీళ్లు రావా? దాన్ని బూచిగా చూపించి అసత్య ప్రచారాలు చేస్తారా?' అని అనిత ఆగ్రహం వ్యక్తంచేశారు.ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై రాజద్రోహం కింద కేసులు పెట్టాలన్నారు. తప్పుడు పోస్టుల ద్వారా ప్రజల్లో ఆందోళన స ృష్టించే దండుపాళ్యం బ్యాచ్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ వేసి ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తామన్నారు. తప్పుడు ప్రచారాలు చేసేవారిపై చర్యలు తీసుకునేందుకు వీలుగా, వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేక చట్టాన్ని కూడా తీసుకురానున్నామని చెప్పారు. 'ప్రకాశం బ్యారేజీలో ఒక్క గేటుకు చిన్న రిపేర్ వస్తే రాద్ధాంతం చేశారు. జగన్ సొంత పత్రికలో రోజుకో నకిలీ వార్తలు రాస్తున్నారు. మహిళలపై అసభ్య వ్యాఖ్యలు చేసే వారిపైనా కఠిన చర్యలు తీసుకుంటాం' అని స్పష్టం చేశారు.

## ఎనర్జీ ఆడిట్‌లో తొలి ఆలయం గుట్ట

యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి నాలుగు ఐఎసఓ సర్టిఫికేషన్ పురస్కారాలు లభించాయి. దేశంలోనే ఎనర్జీఆడిట్ నిర్వహించిన మొట్ట మొదటి ఆలయంగా గుట్ట రికార్డు సొంతం చేసుకుంది. స్వామివారి అన్న, ప్రసాదాల్లో అత్యున్నత ప్రమాణాలు, భక్తులకు మెరుగైన సౌకర్యాలు, సంత ృప్తికరమైన దైవదర్శనం తదితర అంశాలకు ఈ నాలుగు అవార్డులు లభించాయి. గత రెండు నెలలుగా హెచ్‌వైఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ఆధ్వర్యంలో ఐఎసఓ ఇన్‌స్పెక్షన్ సర్టిఫికేషన్, ఆడిట్‌ను గుట్టలో విజయవంతంగా నిర్వహించారు. కాగా ఈ ఐఎసఓ సర్టిఫికెట్లను సచివాలయంలో మంగళవారంఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క, సీఎస్ రామక ృషా? రావు సమక్షంలో దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్, దేవాదాయశాఖ కమిషనర్, యాదగిరిగుట్ట కార్యనిర్వహణాధికారి వెంకట్ రావులకు అందచేశారు. కాగా, యాదగిరిగుట్ట ఆలయ ఖజానాకు 28 రోజుల్లో రూ.2.35 కోట్ల హుండీ ఆదాయం సమకూరింది. భక్తులు హుండీల్లో సమర్పించిన కానుకలను మంగళవారం కొండకింద వ్రత మండపంలో లెక్కించారు.

## ఇకనైనా ఏడుపులు ఆపండి

అమరావతిపై వైసీపీ నేతలు వారి ఏడుపులను ఇకనైనా ఆపాలని మంత్రి నారాయణ మండిపడ్డారు. రాజధాని అమరావతి మునిగిపోయిందంటూ పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తోన్న వారిపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిలో కొండవీటి వాగు నీటి ప్రవాహానికి ఆటంకం కలగడంతో వరద నీరు నిలిచిపోయిన ప్రాంతాలను మంత్రి మంగళవారం పరిశీలించారు. అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సీఎండీ లక్ష్మీ పార్థసారథితో కలిసి ఆయా ప్రాంతాల్లో నారాయణ పర్యటించారు. విజయవాడ పశ్చిమ బైపాసపై ఈ-11 రోడ్డు వద్ద కొండవీటి వాగుపై నేషనల్ హైవేస్ అధికారులు ఓ వంతెన నిర్మించారు. ఈ వంతెన నిర్మాణ సమయంలో అక్కడ మట్టిని అలాగే వదిలేయడంతో కొండవీటి వాగు ప్రవాహానికి ఆటంకం ఏర్పడింది. దీంతో వంతెన దిగువ నుంచి నీరు వెళ్లే మార్గం లేక నీరుకొండ పరిసర ప్రాంతాలలోని పొలాల్లో వరద నీరు నిలిచిపోయిందని మంత్రి వివరించారు. వాస్తవ పరిస్థితిని పరిశీలించేందుకు వెళ్లిన మంత్రి నారాయణ అక్కడికక్కడే అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. పొక్లెయిన్‌లు ఏర్పాటు చేసి మట్టి తొలగించడంతో పాటు జాతీయ రహదారిపై కూడా స్వల్పంగా గండి కొట్టి నీటి ప్రవాహానికి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. ఆ తర్వాత మీడియాతో మంత్రి నారాయణ మాట్లాడుతూ, వైసీపీ నేతలు అమరావతిపై ఏడుపు ఆపలేదంటే ఈసారి ఆ 11 సీట్లు కూడా ప్రజలు మీకివ్వరు. ఎక్కడైనా నిర్మాణాలు జరిగేటప్పుడు వర్షం వస్తే గుంతల్లోకి నీళ్లు రావా...? గుంతల్లోకి నీరు వస్తే ఐకానిక్ భవనాలు మునిగిపోయినట్లేనా? అమరావతిపై దుష్ప్రచారం చేస్తే ప్రజలు సహించరు. ఎవరెన్ని అనుకున్నా అమరావతి పనులు జరిగిపోతూనే ఉంటాయి. వచ్చే మార్చి నాటికి అధికారులు, ఉద్యోగుల క్వార్టర్లు కూడా సిద్ధం చేస్తున్నాం. రాజధాని మునిగిపోయిందని ప్రచారం చేస్తున్న వారు అమరావతికి వచ్చి పరిస్థితి చూడాలి' అని మంత్రి సూచించారు.

## శ్రీకాంత్‌కు పెరోల్‌పై దర్యాప్తు

నెల్లూరు సెంట్రల్ జైలులో యావజ్జీవ ఖైదీగా శిక్ష అనుభవిస్తున్న శ్రీకాంత్‌కు పెరోల్ ఇచ్చిన వారంలోనే రద్దు చేసి అతడ్ని జైలుకు పంపామని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. మంగళవారం అమరావతి సచివాలయంలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జైళ్ల శాఖపై సమీక్ష సందర్భంగా క్రిమినల్ రికార్డు ఉన్న శ్రీకాంత్‌కు పెరోల్ వచ్చిందన్న విషయాన్ని శాఖ సూపరింటెండెంట్ తన ద ృష్టికి తీసుకొచ్చారని చెప్పారు. అతనికి పెరోల్ ఇవ్వడానికి ఎవరు సహకరించారు, దీని వెనుక ఎవరున్నారనే దానిపై విచారణ జరుగుతోందని తెలిపారు. నివేదిక వచ్చిన తర్వాత ఇందులో ఎంత స్థాయి అధికారులు ఉన్నా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అనిత పేర్కొన్నారు. శ్రీకాంత్ ఎస్కార్ట్ సిబ్బందిపైనా చర్యలు ఉంటాయని చెప్పారు.

# కర్నూలు జిల్లా సి క్యాంప్ టిటిడి కళ్యాణకం టీటీడీ నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరపాలి





## చామకూర వీరప్ప,భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు జిల్లా సి క్యాంపు తిరుమల తిరుపతి కళ్యాణ మండపంలో మరమతుల కొరకు సుమారుగా మూడు కోట్ల కాంటాక్ట్ విలువగా తూతూ మంత్రంగా పనులు చేసిన కాంట్రాక్టర్ కఠినమైన చర్యలు తీసుకోవాలి మాజీ ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్ ఎన్.టి. రామారావు 1983లో సంవత్సరం కాలంలో సి క్యాంపు టీటీడీ కల్యాణకం నిర్మించడం జరిగినది. కానీ ప్రస్తుతం 2025లో ఇంత టెక్నాలజీ వచ్చిన చిన్నపాటి ప్రాచీ వర్క్ లకు మూడున్నర సంవత్సరం కాలయాపన చేసిన కాంట్రాక్టర్ తిరుమల తిరుపతి ఉద్యోగులు డిప్యూటీ ఇంజనీర్ అధికారులు పనులు మంచిగా జరిగావని క్వాలిటీ కంట్రోల్ సర్టిఫికేట్ ఇవ్వడం జరిగినది మరి హిందూ బంధువులు తిరుమల తిరుపతి వెంకయ్య వెంకటేశ్వర స్వామి ఆరోగ్య దేవానికి భక్తులు ఉండి ధార డబ్బులు చెల్లిస్తే తిరుమల తిరుపతి అధికారులు ఏసీ గదులలో నిద్రపోతూ తిరుమల తిరుపతి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కఠినంగా చర్యలు తీసుకోవాలి తిరుమల తిరుపతి చైర్మన్ డియర్ నాయుడు వారు తక్షణమే స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము కర్నూలు జిల్లా హిందూ సంఘాలు భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది ఈ కార్యక్రమంలో పాల్గొన్న చామకూర వీరప్ప,భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాజీ కర్నూలు జిల్లా బిజెపి నాయకులు రఘు, బిజెపి కార్యదర్శి రవితేజ, మండల నాయకులు రవి కుమార్ చంద్రశేఖర్ నాగేంద్ర విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు

# వీధి కుక్కల నుండి మమ్మల్ని కాపాడండి మహాప్రభో

### కర్నూలు మున్సిపల్ కమిషనర్ కు విజ్ఞప్తి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కల్లూరు మండలం ఇండస్ట్రీస్ ఎస్టేట్లోని పందిపాడు ఇందిరమ్మ కాలనీలో వీధి కుక్కల నుంచి మమ్మల్ని కాపాడమని కర్నూల్ మున్సిపల్ కమిషనర్కు విజ్ఞప్తి చేస్తున్నారు. కాలనీవాసులు ఇంటి నుంచి బయటకు రావాలంటే వీధి కుక్కలకు భయపడాల్సి వస్తుందని బయటకు వెళ్లే దారిలో మరియు బండి పైన వెళ్లేటప్పుడు మనుషులను చూసి కరవడానికి వస్తున్నాయని పిల్లలను కూడా ఎంతో భయభ్రాంతులను గురి చేస్తున్నాయని రాత్రి సమయంలో ఇంటి ముందర కొచ్చి వీధి కుక్కలన్నీ ఒకటే అరవడంతో సరిగా నిద్ర కూడా పట్టడం లేదని తెలుపుతున్నారు కాలనీవాసులు వాపోయారు కనుక మున్సిపల్ కమిషన్ గారు వీధి కుక్కల నుంచి మమ్మల్ని రక్షించానని తెలిపారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ,నాగరాజు, అన్వర్ భాష, మౌలాలి , కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# రహదారుల్లో ప్రమాదాలు జరుగకుండా నివారణ చర్యలు చేపట్టాలి



## నేషనల్ హైవే పరిధిలో జరుగుతున్న రోడ్ల నిర్వహణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి కర్నూలు నగరంలో రోడ్లు, కాలువలు తదితర పనులను ప్రణాళికా బద్ధంగా చేపట్టాలి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ..రహదారుల్లో ప్రమాదాలు జరుగకుండా నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు..మంగళవారం కలెక్టరేట్ మినీ కానారేన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు..

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్లమ్మ దేవాలయం దగ్గర జరుగుతున్న అప్రోచ్ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దపాడు నుండి హైదరాబాద్ ఎన్హెచ్ కు లింక్ చేస్తూ ఔటర్ రింగ్ రోడ్ ఏర్పాటు కు సంబంధించిన ప్రతిపాదనలను జనరల్ బాడీ సమావేశంలో ఆమోదం తీసుకుని ప్రభుత్వానికి పంపాలని కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.. అలాగే ఉల్చాల, గాయత్రి ఎస్టేట్ జంక్షన్ అభివ ృద్ధి పనులలో పురోగతి తీసుకురావాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు..కర్నూలు నగరం లో పాఠశాలలు, కళాశాలలకు వెళ్ళే మెయిన్ రోడ్ లలో గుంతలు పూడ్చే విధంగా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు... కిడ్స్ వరల్డ్ నుండి కలెక్టరేట్ రోడ్ విస్తరణ పనులకు సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.. ప్రభుత్వ సర్వజన వైద్యశాల, బళ్ళారి చౌరస్తా, బిర్లా కాంపౌండ్, కలెక్టరేట్ సర్కిల్ ప్రాంతాల్లో తోపుడు బండ్లు, ఆటోల వల్ల ట్రాఫిక్ ఎక్కువగా ఉంటోందని, రద్దీని నియంత్రించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అలాగే రోడ్లపై చెత్త ఎక్కడంటే ఎక్కడ వేయకుండా పెద్ద పెద్ద డస్ట్ బిన్ లు ఏర్పాటు చేసి, అందులో చెత్త వేసే విధంగా తగిన చర్యలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.. బళ్ళారి చౌరస్తా నుండి బి క్యాంప్ వరకు ఉన్న డివైడర్ లకు ఆకర్షణీయంగా పెయింటింగ్ లు వేయించాలని, అదే విధంగా నగరంలో పారిశుధ్య కార్యక్రమాలు పక్కా గా జరిగే విధంగా 3 షిఫ్ట్ ల ప్రకారం 3 టీమ్ లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు... నేషనల్ హైవే, కడప పరిధిలో 16 బ్లాక్ స్పాట్ లను గుర్తించడం జరిగిందని, ఈ పనులు నిదానంగా జరుగుతున్నాయని, త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ నేషనల్ హైవే, కడప పీడీ నీ ఆదేశించారు..ప్రమాదాల నివారణకు వీలుగా ఆర్ అండ్ బి ద్వారా జరిగే పనులకు డీఎంఎఫ్ నుండి నిధులు మంజూరు చేశామని, ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బి ఎస్ఈ ని ఆదేశించారు... కొన్ని కొన్ని చోట్ల స్పీడ్ బ్రేకర్లు అవసరానికి మించి చాలా ఎత్తుగా పెడుతున్నారని, జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి నిబంధనల ప్రకారం ఎంత పెట్టాలో, అదే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి ఎస్ఈ ని ఆదేశించారు.. అదే విధంగా పంచాయతీ రాజ్ పరిధిలో ఉన్న రోడ్లు పూర్తిగా పాడై ఉన్నట్లయితే, వాటిని ఉపాధి హామీ కింద చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ పంచాయతీ రాజ్ ఎస్ఈ ని ఆదేశించారు.. జూలై మాసంలో జరిగిన ప్రమాదాల గురించి సమీక్షించారు.. ప్రమాదాలు జరిగిన చోట జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి, కమిటీ సూచనల మేరకు ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ ఆలూరు నుండి కోడుమూరు రోడ్డు లో పెద్ద గుంతలు ఉన్నాయని, వాటిని పూడ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కొత్తగా ఇన్స్టాల్ చేసిన సీసీ కెమెరాలలో కొన్ని కెమెరాలకు నిర్వహణ లేదని, నిర్వహణ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. నగరంలో ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు వీలుగా తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు..రోడ్ సేఫ్టీ సమావేశంలో తీసుకుంటున్న చర్యల్లో భాగంగా మే, జూన్, జూలై నెలలో ప్రమాదాలు బాగానే తగ్గాయన్నారు.. ట్రాఫిక్ రూల్స్ కి సంబంధించి ప్రజలలో అవగాహన కల్పించే విధంగా ముఖ్యమైన కూడలిలో వీడియో రూపంలో ప్రదర్శించేందుకు వాహనాన్ని అందచేయాలని ఎస్పీ కలెక్టర్ ను కోరారు..సీ ఎస్ ఆర్ కింద వాహనం అందచేసే అవకాశాన్ని పరిశీలించాలని కలెక్టర్ నేషనల్ హై వే అధికారులకు సూచించారు.సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, కర్నూల్ మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, పంచాయతీరాజ్ ఎస్ఈ మద్దన్న, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, డిటిసి శాంత కుమారి, ఎన్ హెచ్ పిడి అశోక్ కుమార్, నేషనల్ హైవే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సునీత, ప్రభుత్వ సర్వజన వైద్యశాల అడ్మినిస్ట్రేషన్ అధికారి సింధు సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు..




# విద్యార్థులలో ఉపాధి నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యం



**నంద్యాల . ఆగస్ట్ 19 . (పల్లె వెలుగు ):**శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల బ్రిటిష్ కౌన్సిల్ యొక్క ఇంగ్లీష్ స్కోర్ టెస్టింగ్ యాప్ తో ఒప్పందం కుదుర్చుకుంది నంద్యాల లోని శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల ,బ్రిటిష్ కౌన్సిల్ తో ఇంగ్లీష్ స్కోర్ టెస్టింగ్ అప్ ఒక అవగాహన ఒప్పందం పై సంతకం చేయడం ద్వారా ఒక గొప్ప మైలురాయిని సాధించింది, దీని ప్రధాన కార్యాలయం యుకె లోని లండన్ లో ఉంది. ఈ భాగస్వామ్యం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన మూల్యాంకనాలు మరియు ధ ృవపత్రాల ద్వారా విద్యార్థుల ఆంగ్ల భాషా నైపుణ్యం మరియు ఉపాధి నైపుణ్యాలను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది.రెండేళ్ల అవగాహన ఒప్పందం ఎస్అర్ఈసి విద్యార్థులు అంతర్జాతీయ యజమానులు మరియు విద్యా సంస్థలచే గుర్తించబడిన మొబైల్ ఆధారిత ఇంగ్లీష్ స్కోర్ ప్లాట్‌ఫామ్ ద్వారా ప్రపంచ స్థాయి ఆంగ్ల భాషా పరీక్షను యాక్సెస్ చేయడానికి కొత్త అవకాశాలను తెరుస్తుంది. ఆశాజనకమైన ప్రారంభంలో, దాదాపు 700 మంది విద్యార్థులు ఈ కార్యక్రమం కింద సర్టిఫికేషన్ పరీక్ష కోసం ఇప్పటికే నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి. సుబ్రహ్మణ్యం తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, “ఈ సహకారం మా విద్యార్థులకు ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా కమ్యూనికేషన్ నైపుణ్యాలతో సాధికారత కల్పించడంలో ఒక ముఖ్యమైన అడుగు అని అన్నారు.ఈ కార్యక్రమానికి బేసిక్ సైన్సెస్ విభాగం హెచ్ఓడీ డాక్టర్ శేషయ్య మద్దతు ఇచ్చినందుకు మేనేజ్‌మెంట్ కృతజ్ఞతలు తెలిపింది.ఈ అవగాహన ఒప్పందాన్ని విజయవంతం చేయడంలో అంకితభావంతో క ృషి చేసినందుకు కోఆర్డినేటర్ మరియు ఇంట్రా-కాలేజ్ ట్రైనర్ శ్రీమతి లావణ్య పరుచూరిని యాజమాన్యం అభినందించింది. విద్యార్థులను ప్రోత్సహించడంలో మరియు సజావుగా అమలు చేయడంలో చురుకైన పాత్ర పోషించినందుకు ఫ్యాకల్టీ సభ్యులు ఎ.జి. వెంకటేశ్వరులు, కె. శ్రీలత మరియు శైలజల సహకారాన్ని కూడా ప్రశంసించారు మరియు ప్రశంసించారు. ఎస్అర్ఈసి మరియు బ్రిటిష్ కౌన్సిల్ ఇంగ్లీష్ స్కోర్ మధ్య ఈ వ్యూహాత్మక సహకారం కళాశాల యొక్క భాషా శిక్షణ మరియు కెరీర్ సంసిద్ధతలో అంతర్జాతీయ ప్రమాణాలకు కొత్త ద్వారాలు తెరుస్తుందని భావిస్తున్నారు.

# “స్వతంత్ర పోరాటంలో ఉర్దూ భాష పాత్ర” అంశంపై ఉర్దూ విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం పోటీలు.

### గెలుపొందిన వారికి త్వరలో మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి చేతుల మీదుగా బహుమతులు.హస్మొద్దీన్‌జి ఉర్దూ డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఉర్దూ రేంజ్ నంద్యాల.



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల పట్టణంలోని స్థానిక మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఉర్దూ మీడియం విద్యార్థులకు “ స్వతంత్ర పోరాటంలో ఉర్దూ భాష పాత్ర” అంశంపై వ్యాసరచన, వక్త ృత్వం పోటీలు నిర్వహించారు.. ఈ పోటీలను ఉర్దూ డీ. ఐ హస్మొద్దీన్ తనిఖీ చేశారు. ఆయన వెంట ఎ పి ఉర్దూ అకాడమీ ఉర్దూ డి. టి. పి ఆపరేటర్ మహమ్మద్ ఇస్మాయల్ పాల్గొన్నారు..ఈ సందర్భంగా డిప్యూటీ ఇన్ స్పెక్టర్ ఆఫ్ ఉర్దూ రేంజ్ హస్మొద్దీన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉర్దూ అకాడమీ డైరెక్టర్ ఆదేశాలను అనుసరించి జిల్లా విద్యా శాఖాధికారి సూచనల మేరకు నంద్యాల జిల్లా లోని 18 ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలో విద్య అభ్యస్తున్న పదవ తరగతి విద్యార్థులకు ఈ రోజు “ స్వతంత్ర పోరాటంలో ఉర్దూ భాష పాత్ర” అంశంపై వ్యాసరచన, వక్త ృత్వం పోటీలు నిర్వహించారు.. ఈ సందర్భంగా మున్సిపల్ హైస్కూల్, ముల్లాన్ పేట బాలికల ఉన్నత ఉర్దూ పాఠశాలల ను తనిఖీ చేయడం జరిగిందన్నారు.. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు వ్యాసరచన పోటీల్లో ముగ్గురి కి, వక్త ృత్వం పోటీల్లో ముగ్గురి కి త్వరలో మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్. ఎమ్. డి. షారుఖ్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు, బహుమతులు అందచేయటం జరుగుతోంది అన్నారు.

# పారిశుద్ధ్య సమస్యలను సమన్వయంతో పరిష్కారించండి

## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నగరంలో పారిశుద్ధ్య పనులను సంబంధింత అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. మంగళవారం ఆయన 37వ వార్డు శాంతినగర్ ప్రాంతాన్ని పరిశీలించారు. రహదారులపై వర్షపు నీరు నిలవకుండా ఆక్రమణలు తొలగించి కచ్చ కాలువ నిర్మించాలని ఆదేశించారు. శాశ్వత పరిష్కారానికి రూ.50 లక్షలతో సిసి డ్రైన్ నిర్మాణానికి సత్వరమే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా నందికొట్కూరు రహదారిన విస్తరణకు సంబంధించి మార్కింగ్, బాధితులకు ఎండార్స్మెంట్ ప్రక్రియలను కమిషనర్ పరిశీలించారు. త్వరితగతిన ప్రక్రియ పూర్తి చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ క్రిష?లత, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాల రవాణా,వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ...జిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాల రవాణా,వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.

మంగళవారం కలెక్టరేట్ కానారేన్స్ హాల్ లో నార్కోటిక్స్ కో ఆర్డినేషన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...సంబంధిత శాఖలు అన్నీ ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకుని పూర్తిస్థాయి నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.. యూనివర్సిటీలు , కాలేజీలలో మత్తు పదార్థాల వినియోగంపై వర్క్ షాపులు, ర్యాలీలు తదితర అవగాహన కార్యక్రమాలను పూర్తిస్థాయిలో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కర్నూలు మెడికల్ కళాశాలలో కూడా విద్యార్థులకు అవగాహన కల్పించి మత్తు పదార్థాల వినియోగం జరుగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. డివిజన్ల వారీగా ఈ అంశంపై తీసుకుంటున్న చర్యల గురించి సబ్ కలెక్టర్ ఆదోని, పత్తికొండ, కర్నూలు ఆర్డీవోలను అడిగి తెలుసుకున్నారు. సబ్ కలెక్టర్ ఆదోని మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ... ఆదోని ఆర్ట్స్ కాలేజీలో అవగాహన కార్యక్రమాలు జరిపామని, కమిటీలు ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, ఆదోని ఆర్డీవో భరత్ నాయక్ లు మాట్లాడుతూ కమిటీలు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నామని, ఈ క్రాపింగ్ సమయంలో అంతర పంటలను పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఎక్సైజ్, రవాణా శాఖలు కూడా ఈ అంశంపై ద ృష్టి సారించి, తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.. మత్తు పదార్థాలు సేవించేవారికి రిహాబిలిటేషన్ సెంటర్లో వైద్యం అందించి కౌన్సిలింగ్ నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని డిఎం అండ్ హెచ్ ఓ, సంబంధిత వైద్యాధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ... మత్తు పదార్థాల వినియోగం, సాగును పూర్తిగా నియంత్రించే విధంగా అన్ని శాఖల అధికారులు క ృషి చేయాలన్నారు..కేసీ కెనాల్, బస్టాండ్ , రైల్వే స్టేషన్ లలో, రాత్రి సమయాల్లో పార్కులు, ఖాళీ ప్రదేశాలు, ఫ్లై ఓవర్ల లాంటి వాటిలో నిఘా ఉంచడం జరుగుతోందన్నారు.. మత్తు పదార్థాలు సేవించే వారికి కౌన్సిలింగ్ నిర్వహించి, వారిని తిరిగి మత్తుపదార్థాల వైపు వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. రైల్వే, లోకల్ పోలీస్, ఈగల్ టీమ్స్, ఎక్సైజ్ సిబ్బంది టాస్క్ ఫోర్స్ గా ఏర్పడి తనిఖీలు నిర్వహించాలని ఎస్పీ సూచించారు.. ఈగల్ ఎస్పై సుజన్ కుమార్ కేసుల వివరాలను వివరించారు.అనంతరం మత్తు పదార్థాల నిర్మూలనకు సంబంధించిన వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికారులు ఆవిష్కరించారు.

సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ శాంతకుమారి, ఆర్టీసీ ఆర్ ఎం శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ బాబు, మెడికల్ కాలేజ్, వైద్య శాఖ అధికారులు, క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డిగ్రీ కాలేజ్, జూనియర్ కాలేజ్ ల ప్రిన్సిపల్ లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా ఫీజు రియంబర్స్మెంట్ బకాలు విడుదల చేయాలి.

## 6400 రూపాయలు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి. డి.ఎస్.ఎఫ్ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల రోడ్డు మీద గా ధర్నా కార్యక్రమం.

**ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 19** ఈ రోజు డిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రావలసిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ధర్నా కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి డి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ధనాపురం ఉదయ్, డి ఎస్ ఎఫ్ నరసింహులు, వినోద్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.ఎంతో మంది విద్యార్థులు కళాశాలల్లో చదువుతున్నారు కానీ ఒకవైపు కళాశాలలో ఫీజులు కట్టుకోలేక విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నటువంటి పరిస్థితి ఏర్పడింది. తల్లిదండ్రులు ఎంతో ఆశతో వలసలకు వెళ్లి తమ పిల్లలను కళాశాలలో వదిలి చదివిస్తున్నారు. ఫీజు రియంబర్స్మెంట్ వస్తుంది. అనే ఉద్దేశంతో కళాశాలలో విద్యార్థులు జాయిన్ అవ్వడం జరిగింది. కానీ విద్యార్థులు ఫీజులు కట్టుకోలేక మధ్యలోనే డ్రాప్ అవుట్ అవుతున్నటువంటి పరిస్థితి ఏర్పడింది. అలాగే పీజీ చదువుతున్నటువంటి ప్రతి ఒక్క విద్యార్థికి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఇవ్వాలి.కాబట్టి ఇప్పటికైనా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ విషయం పైన తక్షణమే స్పందించి విద్యార్థులకు 6,400 కోట్ల రూపాయలు ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని,డి ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘంగా డిమాండ్. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యార్థులను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు అలాగే కలెక్టర్ కార్యాలయాలను ముట్టడిస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి మరొక్కసారి తెలియజేస్తున్నాము అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ నాయకులు నరసింహులు రవి కిరణ్ చిన్న రామానాయుడు శశి అభిరామ్ తదితరులు పాల్గొనడం జరిగింది.




# నందమూరి పద్మజ మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు కుమారుడు జయకృష? సతీమణి, మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు సోదరి నందమూరి పద్మజ మృతి పట్ల కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు...వర్షాకాల పార్లమెంట్ సమావేశాలలో పాల్గొంటున్న ఆయన ఓ ప్రకటనలో సంతాపం తెలిపారు... పద్మజ మృతితో నందమూరి, దగ్గుబాటి కుటుంబాలల్లో విషాదం నెలకొందని, ఆ రెండు కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానన్న ఆయన, పద్మజ ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని అన్నారు...

# అటవీ జంతువుల వల్ల నష్టపోయిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి




**ఆత్మకూరు. ఆగస్ట్ 19 . (పల్లె వెలుగు ):** అటవీ జంతువుల వల్ల నష్టపోయిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని నంద్యాల జిల్లా ఆత్మకూరు డిఎఫ్ఓ కార్యాలయం ముందు జరిగిన ధర్నా నిర్వహించారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ.రాజశేఖర్ ,సిఐటియు జిల్లా అధ్యక్షుడు వి .యేసు రత్నం, కొత్తపల్లి మండల రైతు సంఘం అధ్యక్షుడు గంగన్న ఉపాధ్యక్షుడు సుబ్బరాయుడు ఆత్మకూరు మండల అధ్యక్షుడు పి మహబూబ్ బాషా సిఐటీయూ ఉపాధ్యక్షుడు ఏ రణధీర్ కార్యదర్శిరామ్ నాయక్ తదితర రైతులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు చేశాడు డబ్బు లేదంటూ మభ్యపెడుతున్నాడు

## 3.60 కోట్ల ధాన్యం డబ్బులు ఎక్కడ? కలెక్టర్, ఎస్పీకి ఫిర్యాదు చేసిన బాధితులు కర్ణాటకకు పారిపోయిన వై సి పి వ్యాపారి

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 19:** పొలంలో విత్తనం వేసిన నాటి నుండి అన్నదాతకు అవస్థలే. పొలంలో నారు వేసేందుకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలి. పెట్టుబడులకు ఇతరుల వద్ద చేయి చాచాలి. పంట వేసిన నాటినుండి అవసరమైన ఎరువుల కోసం అవస్థలు పడాలి. పంట చేతికొచ్చిన తర్వాత దాన్యం అమ్ముకునేందుకు గిట్టుబాటు ధరల కోసం ఎదురు చూడాలి. ఇలా పంటను పండించుకునేందుకు అన్నదాత అవస్థలు పడుతూనే ఉన్నాడు. ఆరుగాలం శ్రమించి రెక్కలు ముక్కలు చేసుకుంటున్న అన్నదాత కష్టం దళారులైన వ్యాపారుల చేతులలో పడి చిట్టి శల్యం అయిపోతూ ఉంది. ధాన్యం కొనుగోలు పేరుతో వ్యాపారస్తులు మోసాలు చేస్తూ ఐపీ ల పేరుతో రైతులను నిండా ముంచి వేస్తున్నారు. ఈ విషయాలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక రైతులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్ని కావు. నమ్ముకున్న వారు నమ్మకస్తులైన వారే తమను మోసం చేస్తూ ఉండటంతో రైతులు తట్టుకోలేకపోతున్నారు. ఇలా రైతులను నమ్మించే ఓ వ్యాపారి ధాన్యం కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వకుండా పక్క రాష్ట్రానికి పారిపోయిన సంఘటన వెలుగులోనికి వచ్చింది. ఈ విషయంపై బాధితులు నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణాకు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనకు సంబంధించి బాధిత రైతులు అందించిన సమాచారం మేరకు సంఘటన పూర్వాపరాలు ఈ విధంగా ఉన్నాయి. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం గ్రామానికి చెందిన వై సి పి నాయకుడైన శాకమూరి సుబ్బారెడ్డి చిన్న దేవలాపురం గ్రామంలో 20 సంవత్సరాలుగా నివాసం ఉంటూ ఉన్నాడు. కొన్నాళ్ళు అక్కడ సుబ్బారెడ్డి మందుల దుకాణాన్ని నిర్వహించాడు. దుకాణం సరిగా నడవకపోవడంతో దుకాణాన్ని ఎత్తేసి వ్యాపార రంగంలోకి అడుగు పెట్టాడు. చిన్నదేవలాపురం గ్రామంలోనే రైతుల పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ డబ్బు ఇస్తూ ఉండేవాడని బాధిత రైతులు పేర్కొంటున్నారు. ఒకటికి రెండుసార్లు వెంటవెంటనే ధాన్యం అమ్మిన తర్వాత నగదును చెల్లించేవాడని రైతులంటున్నారు. ఈ క్రమంలోనే ఏప్రిల్ నెలలో రబీ సీజన్ కు సంబంధించిన ధాన్యాన్ని సుమారు 3.60కోట్ల విలువచేసే ధాన్యాన్ని వ్యాపారి శాక మూరి సుబ్బారెడ్డికి రైతులు సమర్పించుకున్నారు. ధాన్యం అమ్మిన తర్వాత నగదును అదిగో ఇదిగో ఇస్తానంటూ రైతులను సుబ్బారెడ్డి మభ్యపెడుతూ వస్తున్నాడని రైతులు పేర్కొంటున్నారు. రెండు నెలల క్రితం శాకమూరి సుబ్బారెడ్డి కరా?టక రాష్ట్రంలోని సిరిగుప్ప కు చేరుకొని అక్కడే నివాసం ఉంటూ ఉన్నాడు. చిన్నదేవలాపురం గ్రామానికి చెందిన బాధిత రైతులు ధాన్యం సొమ్ము విషయంపై పలుమార్లు చరవాణిల ద్వారా ప్రశ్నిస్తున్నప్పటికీ వ్యాపారి ఇవ్వడం లేదు అంటూ బుకాయిస్తూ వచ్చాడు. సిరిగుప్పకు చెందిన ప్రముఖ వ్యాపారస్తుడు రైస్ మిల్లు యజమాని చిన్నదేవలాపురం వ్యాపారస్తుడు సుబ్బారెడ్డికి డబ్బు ఇవ్వకుండా వారి కుటుంబాన్ని రెండు నెలలుగా పోషిస్తూ ఉన్నాడని తెలుస్తోంది. బాధిత రైతులు ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ఎస్పీలకు ఫిర్యాదు చేశారు. చిన్నదేవళాపురం గ్రామానికి చెందిన రజాక్ అనే రైతుకు 20 లక్షలు, దేవుని శివలింగం అనే రైతుకు 6 లక్షలు, హుస్సేన్నాకు మూడు లక్షలు, ఖాజా హుస్సేన్ కు 11 లక్షలు,హుస్సేన్ వలికి ఆరు లక్షలు, చొప్పున ఇలా చిన్నదేవలాపురం గ్రామం తో పాటు నారాయణపురం గ్రామానికి చెందిన చాలామంది రైతులు వ్యాపారి సుబ్బారెడ్డికి ధాన్యం అమ్మి మోసపోయారు. జిల్లా కలెక్టర్ ఎస్పీలు తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు వేడుకుంటున్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించండి

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదోని ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం.




**ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 19** ఈరోజు స్థానిక రెవెన్యూ అధికారి కార్యాలయం ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు అనంతరం ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ ఆదోని డిగ్రీ కళాశాలకు సొంతభవనాలు నిర్మించాలని, విద్యార్థులకు అనుగుణంగా ఎస్ ఎమ్ హెచ్ హాస్టల్స్ ఏర్పాటు చేయాలనీ, హాస్టల్స్ విద్యార్థులకు నెలకు రూ.3 వేలకు మెస్ బిల్లులు పెంచాలని,పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు 6,400 రూపాయలు విడుదల చేయాలనీ,ప్రభుత్వ పాఠశాలలో నాడు నేడు పనులను వెంటనే ప్రారంభించి పూర్తిచేయాలి,నిరసన చేసిన అనంతరం ఎమ్మార్వో కు వినతిపత్రం ఇచ్చిన ఎస్ ఎఫ్ ఐ నాయకులు.

# చరిత్రకు సాక్ష్యం... ఫోటో..





## - ఐ అండ్ పీఆర్ డీడీ జయమ్మ
## - ప్రెస్ ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ డే వేడుకలు
## - ఏపీపీజేఏ నూతన కమిటీ ఎన్నిక

**కర్నూలు, ఆగస్టు 19. పల్లె వెలుగు** చరిత్రకు సాక్ష్యం ఫోటో అని సమాచార మరియు పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్(డీడీ) జయమ్మ అన్నారు. ప్రపంచ ఫోటో గ్రఫి దినోత్సవం సందరరేగా ప్రెస్ ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎస్టీయూ భవన్ నందు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఫోటో గ్రఫీ పితామహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి డీడీ పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆమె మాట్లాడారు. కెమెరా కనుకున్న తర్వాత చరిత్రలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయన్నారు. గతంలోని ప్రజల పరిస్థితులు, ఇబ్బందులు, రాజరిక పాలన అన్ని ఎలా ఉండేది.. నాడు తీసిన ఫోటోల ద్వారా నేటి సమాజానికి తెలుస్తుందన్నారు. సమాజంలో ప్రతి అంశం రేపటి తరానికి సాక్షి భూతంగా.. నిలుస్తుందన్నారు. అంతటి అందమైన దృశ్య కావ్యాలను బాధించే వ్యక్తులు ఫోటో జర్నలిస్టులు అన్నారు. వారు ఎంతో ధైర్య, సాహసాలకు ఒడ్డి సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను తమ కెమెరాలో బంధించి ప్రపంచానికి అందిస్తున్న యోధులు ఫోటో జర్నలిస్టులు అన్నారు. ప్రపంచ ఫోటో గ్రఫి దినోత్సవం సందరరేగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సీనియర్ ఫోటో జర్నలిస్టులను ఫోటో జర్నలిస్ట్ యూనియన్ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండప్ప, ఐజేయూ జాతీయ సమితి సభ్యులు కే నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఈ.ఎన్.రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, జిల్లా కోశాధికారి అంజి, జిల్లా సహాయ కార్యదర్శులు శివ రాజ్ కుమార్, అవినాష్, ఫోటో జర్నలిస్టులు రఫీ, అంజి, మోహన్ బాబు, శివయ్య శెట్టి, బీవీ రెడ్డి, చంద్ర వంశీ, శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

**ఏపీపీజేఏ నూతన జిల్లా కమిటి ఎన్నిక:** ఏపీయూడబ్ల్యూజే కు అనుబంధంగా ఆంధ్ర ప్రదేశ్ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు నాయకల్లు సుధాకర్, ఉపాధ్యక్షులు గా ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి గా మోహన్ బాబు, సహాయ కార్యదర్శి గా శివయ్య శెట్టి, కోశాధికారి ఎస్ఎన్డీ రఫీ, సభ్యులుగా బీవీ రెడ్డి, ఎండీ రఫీ, చంద్ర వంశీ, శేష గిరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.





# తారు రోడ్డుకు గుంతలు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 19 :** తారు రోడ్డుకు మళ్ళీ గుంతలు పడ్డాయి. కొద్ది నెలలకే రోడ్డు పరిస్థితి ఇలా అయితే వాహనదారుల సంగతి పక్కన పెడితే పాదచారుల పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు. బండి ఆత్మకూర్ నుండి కొరటమద్ది గ్రామం వరకు ఎర్రగుంట్ల మీదుగా తారు రోడ్డు వేసేందుకు గాను జాతీయ ఉపాధి హామీ పథకం కింద శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మూడు కోట్ల 20 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయించారు. ఈ తారు రోడ్డు వేసిన రెండు నెలలకే రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయి. ఈ విషయం పత్రికలలో ప్రచురించడంతో ఆర్ అండ్ బి శాఖ అధికారులు గుంతలు పడిన చోట్ల మరమ్మతులు చేయించారు. తిరిగి కొద్ది రోజులకే మళ్ళీ రోడ్డుపై గుంతలు పడ్డాయి. గ్రావిల్ రోడ్డు కింద పెద్ద బండరాళ్లు వేసి దానిపై తారు రోడ్డు వేశారని ఈ కారణంగానే రోడ్డుపై గుంతలు ఏర్పడుతూ ఉన్నాయని ఎర్రగుంట్ల గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తారు రోడ్డు వేసే సమయంలో నాణ్యత ప్రమాణాలను పరిశీలించేందుకు రావాల్సిన విజిలెన్స్ అధికారులు ఏమయ్యారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తమలపాకు మందాన రోడ్డు వేయడం వల్లే చిన్న చిన్న వానకు సైతం తార్ రోడ్డు పెంకులు లేచిపోతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేవలం నాణ్యత ప్రమాణాలను పాటించకపోవడంతో పాటు అధికారుల పర్యవేక్షణ లేని కారణంగానే రోడ్డుకు గుంతలు పడుతూ ఉన్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు

# ఆదోని పట్టణంలో గల రాయ నగర్ లో శ్రీమతి గుడిసె ఆది కృష్ణమ్మ పర్యటన

## స్థానిక మహిళల పిలుపు మేరకు పర్యటించిన గుడిసె ఆది కృష్ణమ్మ





**ఆదోని అర్బన్ పల్లె వెలుగుఆగస్టు 19** ఆదోని పట్టణంలో రాయ నగర్ మంగళవారం పర్యటించారు కాలములోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా మరుగుదొడ్లు సమస్య ప్రధానంగా ఉంది. రాయ నగర్ లో వెళ్తున్నటువంటి వంక కు ప్రహరీ గోడ కావాలని మరుగుదొడ్లు లేక చాలా మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఇమ్మిడియట్టుగా మాకు మరుగుదొడ్ల సమస్యకు పరిష్కారం చూపాలని చెప్పి గుడిసి కృష?ం మీదట వాపోయారు. అదేవిధంగా కొన్ని చోట్ల లైట్ స్తంభాలుఈ కూడా కావాలని మహిళలు గుడిసి కృష?మ్మ దృష్టికి తీసుకువచ్చారు. ఇకనుంచి సమస్యలను పరిష్కరిస్తామన్నారు

# రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయి.

**రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్**

**ప్రాజెక్టులన్నీ గ్రౌండింగ్ అయ్యేవిధంగా అధికారులు పనిచేయాలి**

**పారిశ్రామికపార్కుల్లో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి**

**ఏపీఐఐసీ కార్యాలయంలో జెడ్.యం, జీ.యంలతో రివ్యూ మీటింగ్ నిర్వహించిన మంత్రి టి.జి భరత్**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఎంతో ఆసక్తి చూపుతున్నారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయంలో జెడ్.యంలు, జీ.యంలతో మంత్రి రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ కమిషనర్, ఏపీఐఐసీ ఎండీ అభిషిక్త్ కిషోర్ పాల్గొన్నారు. ఈ సందరరేగా గత ఎస్.ఐ.పి.బి సమావేశాల్లో ఆమోదించిన పెట్టుబడులకు చెందిన ప్రాజెక్టులపై చర్చించారు. జిల్లాల వారీగా ప్రాజెక్టుల ప్రస్తుత స్థితిపై చర్చించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. పరిశ్రమలు పెట్టేందుకు అనుమతులు ఇచ్చే విషయంలో ఎలాంటి ఆలస్యం ఉండకూడదన్నారు. ప్రతి కంపెనీ ప్రతినిధులతో నిరంతరం మాట్లాడి గ్రౌండ్ అయ్యేవిధంగా పనిచేయాలన్నారు. ఇందుకు తమ తరపున పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఇండస్ట్రియల్ పార్కుల్లో సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రతి జిల్లాలో తప్పనిసరిగా డి.ఐ.పి.సి సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు ఏమైనా ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఇప్పటికే ల్యాండ్ కేటాయించి ఇంకా మొదలుపెట్టని ప్రాజెక్టులపై ఒకటికి రెండు సార్లు మాట్లాడాలన్నారు. అప్పటికీ ప్రాజెక్టు విషయంలో కదలిక లేకపోతే ల్యాండ్ క్యాన్సిల్ చేయాలని చెప్పారు. పరిశ్రమల కోసం తీసుకున్న భూముల్లో ఇతర కార్యకలాపాలు జరగకుండా చూడాలన్నారు. ఏపీఐఐసీ భూములకు సంబంధించి పూర్తి వివరాలు అందజేయాలని ఆదేశించారు. కోర్టు కేసులపై కూడా మంత్రి ఆరా తీశారు. న్యాయ వివాదాలు తలెత్తితే తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు.

## ఆర్జీఎంలో ఎలక్ట్రికల్ వెహికల్స్ ల్యాబ్ ప్రారంభం.

### ల్యాబ్ ను ప్రారంభిస్తున్న డాక్టర్ ఎం శాంతి రాముడు



పాణ్యం, ఆగస్టు, 19, పల్లె వెలుగు: మండలంలోని ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఈ ఈ ఈ విభాగం ఆధ్వర్యంలో ఫ్యూచర్ మొబిలిటీ ఎలక్ట్రికల్ వెహికల్స్ ల్యాబ్ ను కళాశాల చైర్మన్ డాక్టర్ ఎం శాంతి రాముడు ప్రారంభించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఎలక్ట్రికల్ వెహికల్స్ టెక్నాలజీ అత్యంత కీలకమని పేర్కొన్నారు.ఈ రంగంలో నైపుణ్యం సాధించడం ద్వారా విద్యార్థులు ప్రపంచ స్థాయి అవకాశాలు పొందవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్,ప్రిన్సిపాల్ డాక్టర్ జయ చంద్రప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో విలువైన అవకాశాలు




పాణ్యం, ఆగస్టు 19, పల్లె వెలుగు : ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో విద్యార్థులు మరిన్ని మెరుగైన అవకాశాలు పొందవచ్చు అని బెంగుళూరు యు ఐ పాత్ కేంద్ర ఆసియన్ పసిఫిక్ జపాన్ రీజియన్ అకాడమిక్ అలయన్స్ హెడ్ అభిజిత్ శ్రీనివాస్ అన్నారు.మంగళవారం ఆర్జీఎం కళాశాలలో సిఎస్ఇ డేటా సైన్స్ విభాగం ఆధ్వర్యంలో యు ఐ పాత్ స్టూడెంట్స్ డెవలపర్ కమ్యూనిటీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంబాసిడర్ గా కళాశాల విద్యార్థి షేక్ ఆఫ్రిద్ వ్యవహరించారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్ రంగంలో ప్రాక్టికల్ అనుభవాలు పొందడంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎండి శివరాం, హైదరాబాద్ కేంద్రం సీనియర్ మేనేజరు కళ్యాణ్ రాఘవన్, ఇరిగింటి,ప్రిన్సిపాల్ జయచంద్ర ప్రసాద్, డైరెక్టర్ అశోక్ కుమార్ హెచ్ ఓ డి భాస్కరరావు, విక్రమ్ చంద్ర,విద్యార్థులు పాల్గొన్నారు.

## గుండుపాపల సహకారసంఘం చైర్మన్ గ గోపవరం కాశీ విశ్వనాథ్ రెడ్డిప్రమాణస్వీకారం



దొర్నిపాడు ఆగస్టు 19పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండలంలోని గుండు పాపలసహకారపరపతి సంఘం అధ్యక్షులుగ గోపవరం కాశీ విశ్వనాథరెడ్డి,డైరెక్టర్లుగ విశ్వనాథరెడ్డి, జి ,రాజశేఖర్, ఆర్ సుబ్బారెడ్డి,లచేత కోవెలకుంట్ల సబ్ డివిజనల్ సహకార సంఘం అధికారి ఎం.వి, ప్రభాకర్ రావు అధ్యక్షతన మంగళవారం గుండుపాపలసహకార సంఘం భవనం నందు ప్రమాణ స్వీకారం చేశారు, ఈ సందరరేగా వారు మాట్లాడుతూ సహకార సంఘం అధ్యక్షులు,డైరెక్టర్లుగ,మమ్మలను నియమించినందుకు ఆర్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియకుమాసంఘం తరఫునప్రత్యేకంగక ృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు, గ్రామ ప్రజలు, రైతులు,సహకార సంఘండైరెక్టర్ల సహకారంతో సంఘం అభివ ృద్ధికి క ృషి చేస్తామన్నారు, అనంతరం కోవెలకుంట్లసబ్ డివిజన్ సహకార సంఘం అధికారిఎం.వి,ప్రభాకర్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించేంతవరకురాష్ట్ర ప్రభుత్వము త్రిసభ్య కమిటీలను ఏర్పాటు చేసిందని అన్నారు , అందులో భాగంగా సహకార సంఘానికి చైర్మన్ డైరెక్టర్లను నియమించినట్లు ఆయన తెలిపారు,సహకారం సంఘం నుండి రైతులకు అవసరమైన ఎరువులు రుణాలను మొదలైన ప్రభుత్వ పథకాలను తెలియజేస్తూ వారికి సహకారం అందించేందుకు ప్రభుత్వం వీరిని ఏర్పాటు చేసింది అన్నారు,ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి వెంకటేశ్వర్లు ,ఉపసర్పంచ్ రమణ, నీటి సంఘం డిసి ప్రెసిడెంట్లు ఏరువ ప్రసాదరెడ్డి భాస్కర్ రెడ్డి ,మల్లేశ్వర్ రెడ్డి,టిడిపి నాయకులు లోకేష్, వాసు రాధాక ృష?, కార్యకర్తలు రైతులు సిబ్బంది పాల్గొన్నారు

## చిన్నారిని కాపాడిన కానిస్టేబుల్ చంద్రశేఖర్ కు సన్మానం.




మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో ఓ చిన్నారి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ చంద్రశేఖర్ కు మహానంది పోలీస్ స్టేషన్లో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఆదివారం కరా?టక రాష్ట్రానికి చెందిన రాజు అనే వ్యక్తి కుటుంబ సభ్యులు కారులో దైవదర్శనార్థం మహానందికి వచ్చారు. చిన్నారిని లోపలే ఉంచి ఆదమరుపులో దైవ దర్శనార్థమై వెళ్లాగా, చిన్నారికి ఊపిరి ఆడక ఏడుస్తూ ఉండడాన్ని అటుగా వెళుతున్న కానిస్టేబుల్ చంద్రశేఖర్ గమనించారు. వెంటనే విషయాన్ని మహానంది ఎస్ఐకి తెలిపి కారు అద్దాలు పగలగొట్టి చిన్నారిని ప్రాణాలతో రక్షించారు. చిన్నారి ప్రాణాలు కాపాడిన చంద్రశేఖర్ ను జిల్లా పోలీసు అధికారులతో పాటు రాష్ట్ర హోంమంత్రి అనిత ట్విట్టర్ ద్వారా అభినందనలు తెలిపిన విషయం తెలిసిందే. ఈ సందరరేగా మహానంది ఎస్ఐ ఎన్ రామ్మోహన్ రెడ్డి, ఏఎస్ఐ మౌలాలి, తోటి పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ చంద్రశేఖర్ ను ఘనంగా సన్మానించి అభినందించారు. సమాచారాన్ని తెలుసుకున్న వెంటనే సమాచారం అందజేయడంతో ఓ నిండు ప్రాణాన్ని కాపాడగలిగామని ఎస్సై తెలిపారు. ఇలానే ప్రతి ఒక్కరు అంకితభావంతో విధులు నిర్వహించాలని సిబ్బందికి తెలిపారు.

## ప్రకృతిమాత కన్నెర్ర



నంద్యాల . ఆగస్ట్ 19 . (పల్లె వెలుగు ):నంద్యాలకు చెందిన ప్రముఖ చిత్రకారుడు చింతలపల్లె కోటేష్ డ్రాయింగ్ చార్ట్ మీద వాటర్ కలర్ పెయింటింగ్ తో ప్రకృతిమాత చిత్రాన్ని వేశారు. ప్రక ృతిమాత కన్నెర్ర చేస్తే ఎలా ఉంటుందో చూపించారు.తుపాన్ ప్రభావం వలన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రలోను అతి భారీ వర్షాలు కూరుస్తున్నాయి. ఈ వర్షాల వలన ప్రజలు అల్లాడి పోతున్నారు. రైతుల కంటికి కునుకు లేకుండా చేస్తుంది. వాగులు, వంకలు, నదులు, చెరువులు నిండి పోయాయి. పంట పొలాల్లో వర్షపు నీరు నిల్వ ఉండటంతో పంటలు నాశనమవుతున్నాయి. రైతుల బాధ వర?నాతీతం.సామాన్య ప్రజలు అల్లాడుతున్నారు. కొన్ని చోట్ల, రైలు, బస్సుల రాక పోకలు లేవు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలి.నేను వేసిన ఈ చిత్రం లో ప్రక ృతిమాత కన్నెర్ర చేస్తే ఎలా ఉంటుంది. జలప్రళయంతో ప్రజలు పడుతున్న కష్టాలు, రైతుల వేదన. వర్షపు నీటితో పంటలు దెబ్బ తిన్న ద ృశ్యాలు, ప్రజలు, రైతులు ప్రక ృతిమాత ముందు మోకరిల్లి త్రికరణ శు ద్ధితో అమ్మా ప్రక ృతిమాత శాంతించు తల్లి అని వేడుకున్నట్లు వేశారు.



## ఉపాధి హామీ కూలీలకు ఆధార్ ఈకేవైసీ అప్డేట్ విధానము అమలు.



రుద్రవరం. పల్లె వెలుగు : రుద్రవరం మండల పరిధిలోని గ్రామాలలో ఉపాధి హామీ కూలీలకు ముఖ హాజర్ సంబంధించి ఆధార్ ఈకేవైసీ విధానము అమలులోకి వచ్చింది అని ఉపాధి హామీ ఈసీ సుబ్బన్న తెలిపారు. ఈ సందరరేగా స్థానిక మండల కేంద్రంలోని ఉపాధి హామీ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నకు సంబంధించి(2025-26) సంవత్సరానికి గాను మండలంలోని అన్ని గ్రామాల ఉపాధి హామీ కూలీలు సుమారు 10,532 మందికి సంబంధించిన ముఖ ఆధారిత హాజరు మరియు ఆధార్ అప్డేట్ విధానము పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివ ృద్ధి శాఖ నిర?యం మేరకు ఆగస్టు నెల 15 తేదీ నుండి ఈ విధానము అమలులోకి వచ్చిందన్నారు.ఈ ముఖ ఆధార్ అప్డేట్ ముఖ్య ఉద్దేశం ఏమంటే ఉపాధి హామీ కూలీలకు సంబంధించిన ఆధార్ కార్డు లో పొందపరచిన ఫోటో గడిచిన ఐదు సంవత్సరాలకు పైబడి ఉన్న ప్రతి ఒక్క ఆధార్ కార్డు అభ్యర్థులు వెంటనే ఆధార్ సెంటర్లకు వెళ్లి ముఖ ఆధారిత ఆధార్ అప్డేట్ చేయించుకోవాలని లేని పక్షమున పనికి వెళ్లిన చోట ఫోటో అప్లోడ్ కాదు ఉపాధి కూలీలకు వేతనాలు కూడా రావని పేర్కొన్నారు. ఈ కొత్త విధాన పద్ధతిలో కూలీలు పనికి వచ్చినప్పుడు ఒక ఫోటో నాలుగు గంటలకు రెండవ ఫోటో ఫీల్డ్ అసిస్టెంట్ ఫోటోలు తీసి వాటిని సరిపోల్చిన తదుపరి వేతనాలను మంజూరు చేస్తారని ఆయన తెలిపారు. కనుక మండలంలో ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలు ఈ విషయం గమనించి వెంటనే ఆధార్ కార్డు అప్డేట్ చేయించుకోవాలని ఆయన తెలిపారు.

## పనఃపరిశీలన పేరుతో మండలంలో 156పెన్షన్లు తొలగింపు...

**- 5సంవత్సరాలుగా అర్హత కలిగిన వికలాంగుల పెన్షన్లు నేడు తొలగింపు...**

**- అర్హత ఉన్న పెన్షన్లను నేడు కూటమి ప్రభుత్వం రద్దు చేయడంపై లబ్ధిదారుల తీవ్ర ఆందోళన...**

**- పుట్టుకతో వైఖల్యం ఉన్న లబ్ధిదారుల పెన్షన్లు కూడా రద్దు చేసారంటూ ఆవేదన వ్యక్తం...**



( పల్లె వెలుగు న్యూస్ ) ప్రతినిధి షబ్బీర్ షా / పెద్దకడుబూరు మండలం ఆగస్టు 19 :- చాలా సంవత్సరాలనుండి పెన్షన్లు పొందే దివ్యాంగుల సదరం సర్టిఫికేట్లను పునఃపరిశీలన పేరుతో అనర్హత పేరుతో మండలం మొత్తం 156 పెన్షన్ల లను రద్దు చేశారు. గతంలో వికలాంగుల పెన్షన్ పొందే లబ్ధిదారులకు సర్టిఫికెట్ లలో 100, 90, 80, 70,60 శాతం వికలాంగత్వం ఉన్నప్పటికీ ఇప్పుడు అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం విచారణ పేరుతో 40 శాతం కంటే తక్కువ ఉందని పునఃపరిశీలనలో నిర్ధారణ చేసి చాలా మంది నిజమైన లబ్ధిదారుల పెన్షన్లు తొలగించడం అన్యాయమని మండలంలోని లబ్ధిదారులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. అర్హత కలిగిన లబ్ధిదారుల పెన్షన్లలను హాటత్తుగా నిలిపివేయడం వెనుక రాజకీయ కోణం ఏమైనా ఉందా అని పలువురు చర్చించుకుంటున్నారు. మండలంలో కంబాలదిన్నెలో 7మంది, హెచ్ మురవనిలో 16, కంబాదహాళ్లో 7, జాలవడి 14, పెద్దకడబూరులో 24, మేకడోనాలో 2, కల్లుకుంటలో 6, దొడ్డిమేకలలో 14, చిన్న తుంబలంలో 12, గవిగట్టులో 7, హనుమపురంలో 4, నౌలేకల్ లో 14, బసలదొడ్డిలో 4, తారాపురంలో 25 మందిని అనర్హులుగా గుర్తించి మొత్తం మండలంలో 156 మంది లబ్ధిదారుల పింఛన్లను ప్రభుత్వం రద్దు చేయడం జరిగింది. రద్దు కాబడిన వికలాంగుల పింఛన్ల లబ్ధిదారులలో చెవిటి, మూగ, కుంటి, మరగుజ్జు కలిగిన వికలాంగులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. అర్హులగా గుర్తించి మా పింఛన్లను మాకు తిరిగి అందజేయాలని లబ్ధిదారులైన వికలాంగులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ కోరారు. ప్రతినెల పింఛన్ రావడంతో వారి జీవనం గడుస్తుండేదని, కూలి పనులు చేసుకోవడానికి వారికి ఉన్న వైఖల్యం సహకరించడం లేదని లబ్ధిదారులు వారి ఆవేదన వ్యక్తం చేశారు.

**- ఎంపీడీఓ ప్రభావతి దేవి వివరణ**



ఆరోగ్య పింఛన్లు మరియు వికలాంగుల పింఛన్లను రీ వెరిఫికేషన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో, వికలాంగుల పింఛన్లను ప్రత్యేక వైద్య బ ృందాల ద్వారా వారికీ కేటాయించిన ప్రభుత్వ ఆసుపత్రి నందు పునఃపరిశీలన చేయడం జరిగిందన్నారు. పున పరిశీలనలో సవరించిన సదరం సర్టిఫికెట్ ఆధారంగా వికలాంగత్వం కింద పరిగణించబడని లబ్ధిదారులను వికలాంగుల పింఛన్ కు అనర్హులుగా గుర్తించడం జరిగిందన్నారు. అనర్హులుగా గుర్తించబడి నోటీసు అందుకున్న లబ్ధిదారులు మరొక్కసారి వారి సర్టిఫికెట్ నకలును అర్జీ రూపంలో సచివాలయంలో గాని, ఎంపీడీవో కార్యాలయంలో గాని అందజేస్తే వారిని రీ అపీలింగ్ లో నమోదు చేస్తామన్నారు. అర్హత కలిగిన వారు మరల పింఛన్ పొందే అవకాశం ఉందన్నారు.

## రోగ నిర్ధారణలో కృత్రిమ మేధస్సు ప్రాధాన్యం




పాణ్యం, ఆగస్టు 19, పల్లె వెలుగు: రోగ నిర్ధారణలో క ృత్రిమ మీద ప్రాధాన్యాన్ని సంతరించుకుందని ఆంధ్రప్రదేశ్ హ్యాకర్స్ అండ్ సైబర్ కాప్స్ ట్రైనింగ్ అడ్మినిస్ట్రేటర్ సాయి సతీష్ అన్నారు. మంగళవారం ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాలలో ఈసిఈ విభాగం ఆధ్వర్యంలో మూడు రోజులపాటు వైద్యరంగంలో క ృత్రిమ మేధస్సు వినియోగం అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ క ృత్రిమ మేధ వైద్యరంగంలో కలిగించే విప్లవాత్మక మార్పులు భవిష్యత్తు అవకాశాలపై విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు రోగ నిర్ధారణలో క ృత్రిమ మేధస్సు వినియోగం ద్వారా వేగం, కచ్చితత్వం పెరుగుతుందన్నారు. మెడికల్ ఇమేజింగ్ రోబోటిక్ సర్జరీలు, స్టార్టప్ లు, పరిశోధన ప్రాజెక్టులు, అంతర్జాతీయ స్థాయి ఉద్యోగ అవకాశాలు విస్త ృతంగా లభ్యమవుతాయి అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్అశోక్ కుమార్,ప్రిన్సిపాల్ డాక్టర్ జయచంద్ర ప్రసాద్, డీన్ రామిరెడ్డి,మధుసూదన్ రెడ్డి,రతన్ కుమార్, హెచ్ ఓ డి సోఫియా ప్రియదర్శిని పాల్గొన్నారు.

## పనిచేయని స్వచ్ఛభారత్ కార్మికులు



బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 19 : బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న కడమల కాలువ గ్రామపంచాయతీకి సంబంధించిన స్వఛభారత్ కార్మికులు సక్రమంగా పనిచేయడం లేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత మూడు నెలల కాలం నుండి గ్రామములో ఇలాంటి పరిస్థితుల్లో నెలకొని ఉన్నాయని అన్నారు. ఇంటింటా తిరిగి ఇంటి దగ్గర ఉన్న చెత్త చెదరాన్ని తీసుకొని పోవడం లేదని గ్రామంలో ఉన్న ప్రజలు చెత్తాచెదారాన్ని ఎక్కడపడితే అక్కడ వేయడం జరుగుతుందని ఆ చెత్త చేదారం వాసన వచ్చి ప్రజలకు రోగాలు వ్యాప్తి చెందుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో స్పెషల్ స్కూల్ దగ్గర విద్యార్థిని విద్యార్థులు భోజనం చేస్తుంటారు అని, అక్కడ చెత్తాచెదారం వేయడం వల్ల విద్యార్థిని విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, రోడ్లమీద కూడా వర్షం కారణంగా మోకాళ్ళ లోతు నీళ్లు నిలిచిపోతున్నాయని, మిగతా గ్రామాలలో జీతాలు లేకపోయినా వారు ప్రతి రోజు ఇలా దగ్గరికి వెళ్లి చెత్త సేకరణ చేయడం జరుగుతుందని డ్రైనేజీ కాలువలు క్లీన్ చేస్తున్నారని కానీ కడమల కాలువ గ్రామంలో మాత్రం స్వఛభారత్ వాలం వాలంటీర్లు పనిచేయడం లేదని అంటున్నారు. అదేమని ప్రశ్నిస్తే మాకు జీతాలు లేవు అని సాకులు చెప్పుకుంటూ ఆఫీసులో మాత్రమే కూర్చుని ఉంటారు కానీ వాళ్ళు పనిచేయడం లేదని అన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి గ్రామంలో పరిస్థితి పనులు చేయించవలసిందిగా ప్రజలు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తూ ఉన్నారు

## అన్నదాత సుఖీభవ పథకం గ్రీవెన్స్ కు చివరి తేదీ



సి బెలగల్ పల్లె వెలుగు ఆగస్టు 19 సి బెళగల్ మండలంలోని మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ సి.బెళగల్ రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తుంది అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం కింద అర్హులైన రైతులు తమ బ్యాంకు ఖాతాకు డబ్బు జమ కాని వారు ఉన్నాయెడల వారు తమ గ్రామంలోని రైతు సేవా కేంద్ర ఇన్చార్జిలను సంప్రదించి గ్రీవెన్స్ రూపంలో ఇచ్చిన అనంతరం వారు ప్రభుత్వమునకు పంపించడం జరుగుతుంది. దీనికి రేపు చివరి తేదీగా తెలియజేశారు. అనంతరం క్షేత్ర స్థాయిలో పత్తి పంటలను పరిశీలించడం జరిగినది.బరువు నేలల్లో విత్తిన ప్రత్తి అధిక వర్షాలకు లోనైతే వెంటనే నీటిని కాలువల ద్వారా బయటకు తీసి వీలైనంత త్వరగా ఎడ సేద్యం చేసి భూమి ఆరేటట్లు చేసుకోవాలి.ఎకరానికి 30 కిలోల యూరియా ం 15 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎరువులను అదనంగా వాడుకోవాలి. వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్ మాట్లాడుతూ నది తీర ప్రాంతాల్లో గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు పంటలు ఏమైనా దెబ్బతిన్న ఎడల వారు తమ గ్రామంలోని రైతు సేవా కేంద్ర ఇన్చార్జిలను సంప్రదించాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది హిమబిందు మరియు విహెచ్ఏ అంజలి యంపిఈఓ వెంకటేశ్వర్లు,రైతు సోదరులు పాల్గొన్నారు.

# పొలం తగాదాలలో రైతుపై దాడి





**హద్దులు చూపించే బాధ్యత గ్రామ సర్వేర్లు బాధ్యత**
**పొలం తగాదాలలో రైతులకు గొడవలు జరిగితే**
**రక్షణగా నిలిచేపోలీస్ ప్రొటెక్షన్ కావాలి**
**ఎంతోమంది రైతులు పొలం తగాదాలు పోలీసులకు సమాచారం ఇచ్చినా**
**చూసి చూడకుండగా వ్యవహరిస్తున్నారు పోలీస్ వారు**
**రైతులకు హద్దులు చూపియమంటే సాకులు చెపుతూ తప్పించుకుంటున్న గ్రామ సర్వేలు,**
**మండల బిజెపి నాయకులు దేశాయ్ గురురాజ్**

ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 19 కర్నూలు జిల్లా నందవరం మండలంలో గురుజాల గ్రామంలో పొలం రోడ్డు వివాదంలో రైతుపై దాడి. పరామర్శించిన బిజెపి నాయకులు గురురాజు దేశాయ్ మరియు బిజెపి జిల్ల కార్యదర్శి దయాసాగర్ కర్నూలు జిల్లా, నందవరం మండలం, గురుజాల గ్రామంలో పొలం రోడ్డు వివాదం ఒక రైతుపై దాడికి దారితీసింది. గ్రామానికి చెందిన హనుమంతు అనే రైతుపై అదే గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు దాడి చేశారు.

కురువ హనుమంతు విశ్వ హిందు పరిషత్ లో కార్యకర్తగా సేవలు అందిసున్నారు.కొన్ని సంవత్సరాలుగా హనుమంతు తన పొలం పక్కన ఎద్దుల బండ్లు వెళ్ళడానికి వీలుగా ఒక రోడ్డు ఏర్పాటు చేసుకున్నారు. అయితే, అదే గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు ఆ రోడ్డును తొలగించాలని హనుమంతును వేధించారు. ఈ విషయంలో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. హనుమంతు వారి మాట వినకపోవడంతో, పొలం పనులు చేస్తున్న ఆయనపై విచక్షణారహితంగా దాడి చేశారు.ఈ దాడిలో హనుమంతు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే ఆయనను చికిత్స నిమిత్తం ఎమ్మిగనూరులోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న నందవరం మండల బీజేపీ నాయకుడు గురురాజా దేశాయ్ ఆసుపత్రికి వెళ్లి హనుమంతును పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, హనుమంతుపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే బాధితుడికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కురువ హనుమంతుకు బిజెపి పార్టీ తరపున అండగా ఉండి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని గురురాజా దేశాయ్ స్పష్టం చేశారు.దయాసాగర్ మాట్లడుచూ ఇలా దాడి చెయ్యడం హేయమైన చర్య అని అన్నారు.ఈ కార్యక్రంలో సినియర్ నాయకులు బి ఎల్ నారాయణ , ఎమ్మిగనూరు టౌన్ బిజెపి అద్యక్షులు జట్టప్ప , మాజీ సర్పంచు రామన్న గౌడు , బిజెపి నాయకులు భాస్కర్ శిల్పి , మహిళా బిజెపి నాయకురాలు పద్మావతి బిజెపి మైనారిటి నాయకుడు బైలుప్పల సుభాన్ , తలమారి నాగరాజు, చాకలి హనుమన్న, చాకలి వీరేశ, చాకలి ఉరుకుంద, మినల్లా, గని, మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాదాల నియంతరణకు ప్రతి ఒక్కరూ పోలీసుల కోసం సహకరించాలి.

**ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి.**
**హెల్మెట్ ధరించకపోతే జరిమానా తప్పదు.**



పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నియంత్రణలో భాగంగా రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలన్న జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలమేరకు జిల్లావ్యాప్తంగా ఆయా పోలీస్ అధికారులు వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న హైవేలలో, రద్దీ ప్రాంతాలలో, ముఖ్యమైన కూడళ్లలో అవగాహన కల్పించడానికి అనువైన అన్ని ప్రదేశాలలో రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. మోటార్ సైకిల్ పై ప్రయాణించే వారు అతివేగంగా ప్రయాణించడం వల్ల మరియు హెల్మెట్ ధరించకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరగడంతో పాటు ప్రాణం ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు . ద్విచక్ర వాహనంపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించేవారు హెల్మెట్ ధరించకపోతే జరిమానా తప్పదని పోలీసు అధికారులు హెచ్చరించారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రజలు రోడ్ సేఫ్టీ నిబంధనలు పాటించి పోలీసు వారికి సహకరించాలి.

**ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం పై స్పెషల్ డ్రైవ్.**
**ఆళ్లగడ్డ పట్టణ ప్రజలకు పోలీస్ శాఖ వారు హెచ్చరికలు.**
**వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ను ధరించాలి.**
**ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ .**



పల్లె వెలుగు నంద్యాల. ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ గుప్తా ఐపీఎస్ ఆదేశాలమేరకు మరియు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ సూచనలతో వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ను ధరించాలని ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ ఆధ్వర్యంలో మంగళవారం ఆళ్లగడ్డ పట్టణం లోనీ నాలుగు రోడ్ల కూడలిలో స్పెషల్ డ్రైవ్ లో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు.

ఈ సందరరేగా డీఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలలో ఒకరు ఇద్దరు ప్రాణాలు కోల్పోవడం కాదని వారి వెనుక వారి కుటుంబం ఉంటుందని ఆలోచించి వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ను ధరించాలని ఆయన అన్నారు. అలాగే హెల్మెట్ ధరించని వాళ్లకు వాహనదారుల చేతనే హెల్మెట్ కొనిపించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, హెల్మెట్ ధరించాలని , సూచించారు. ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆళ్లగడ్డ పట్టణ సీఐ యుగంధర్, ఆళ్లగడ్డ పట్టణ ఎస్సై జయప్ప , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# శక్తి యాప్ ఉపయోగించే విధానం,ప్రయోజనాలపై మరియు ప్రస్తుతం సమాజంలో జరిగే నేరాలపై అవగాహన.

**మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గౌతమి .**

పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలమేరకు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గౌతమి కోయిలకుంట్ల ఎస్ ఐ పీ మల్లికార్జున రెడ్డి కోయిలకుంట టౌన్ లో మహిళలకు అవగాహన కార్యక్రమం నందు ప్రస్తుత చట్టాలపై, శక్తి యాప్, మాదక ద్రవ్యాల వల్ల యువత చెడు నడత గురించి, రోడ్డు సేఫ్టీ మహిళల పట్ల జరిగే నేరాలు మొదలగు వాటిపై అవగాహన అల్పించడం జరిగింది.ఈ సంధరరేగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత చట్టలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగిఉండాలని, ఎలాంటి క్లిష' సంధారాలు వచ్చిన ఎదుర్కొనేల సిద్ధం కావాలని మహిళలకు ఉపయోగపడే చట్టలగురించి వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు.శక్తి యాప్ వాటి ప్రయోజనాలు ,శక్తి టీమ్ జిల్లాలో ఏ విధంగా పనిచేసేవిధానం గురించి వివరించారు.ఏదైనా అపాయం వచ్చినప్పుడు మహిళలు తమను తాము రక్షించుకునేదుకు ఉపయోగపడే టోల్ ఫ్రీ నెంబర్ ల గురించి తెలియజేశారు.ఎవరైనా సైబర్ నేరాలు, చైల్డ్ మ్యారేజెస్ కు గురైతే పోలీసులకు సమాచారం అందించాలని అత్యవసర సమయంలో ఉపయోగించవలసిన నంబర్ల వివరాలు తెలియజేశారు.

**ఏ ఆపదలోనైనా 112 కాల్ చేయండి.**

ఏదైనా సైబర్ నేరాలు జరిగినప్పుడు 1930,ఉమెన్ హెల్ప్ లైన్ మరియు చైల్డ్ మ్యారేజెస్ మొదలగు వాటికి 181 దయల్ చేయండి అని తెలిపారు.చిన్నపిల్లల రక్షణ మరియు భద్రత కొరకు 1098, డ్రగ్స్ టోల్ ఫ్రీ నంబర్ 1972 మొదలగు వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమనకు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గౌతమి తో పాటు కోయిలకుంట్ల ఎస్ ఐ పి. మల్లికార్జున రెడ్డి సబ్ డివిజనల్ శక్తి టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.




# ఆలయ భూముల పరిరక్షణలో నిర్లక్ష్యం తగదు..




**భక్తులతో మర్యాదపూర్వకంగా మెలగాలి..**
**దర్శనం,వసతి ఏర్పాట్ల పై దృష్టి పెట్టాలి..**
**ఆలయాలను పరిరక్షించుకోవాలి.**
**ఆర్జేసీ చంద్రశేఖర్ ఆజాద్..**

మహానంది, పల్లె వెలుగు ఆలయాల భూముల పరిరక్షణలో ఈవోల నిర్లక్ష్యం తగదని రాష్ట్ర దేవాదాయ శాఖ రీజనల్ జాయింట్ కమీషనర్ చంద్రశేఖర్ ఆజాద్ స్పష్టం చేశారు. మంగళవారం మహానంది క్షేత్ర పరిధిలోని తిరుమల తిరుపతి కళ్యాణ మండపంలో అనంతపురం, కర్నూలు, నంద్యాల జిల్లాల 6సీ, 6బీ దేవాలయాలకు చెందిన 65 మంది ఈవోలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో అన్యాక్రాంతమైన ఆలయ భూముల వివరాలపై ఆరాతీశారు. ఆయన మాట్లాడుతూ.. దేవుని మాన్యం భూముల సరైన రీతిలో ప్రాపర్టీ రిజిష్టర్లో నమోదలయ్యాయా..ఇందుకు కలిగిన అభ్యంతరాలు, వాటిని సరిచేసుకోవడానికి ఆర్డీవోలకు అప్పీలు చేసుకోవడం వంటి పలురకాల విషయాలపై తెలుసుకున్నారు. ఇందులో సరైన స్పందన కనిపించని గ్రేడ్-1,2,3 దేవస్థానాల ఈవోలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.వారికి మెమోలు, షోకాజ్ నోటీసులు ఇవ్వాలని కర్నూలు డిప్యూటీ కమిషనర్ గురు ప్రసాద్ కుఆదేశాలిచ్చారు. అందరు ఈవోలు తక్షణం స్పందిస్తూ ఆలయ మాన్యాలను దస్త్రాల్లో నమోదులకు సంబంధించిన చర్యలు చేపట్టాలన్నారు. వీటి పురోగతిని సెప్టెంబర్ 19వ తేదీన బేతంచర్ల మండలం మద్దిలేటిస్వామి దేవస్థానంలో జరిగే సమీక్షా సమావేశంలో చర్చిస్తామన్నారు. ప్రతి ఈవో ఆలయాల పవిత్రతలకు, భక్తుల అసౌకర్యాలు కలుగకుండా సిబ్బంది మర్యాదపూర్వకంగా నడుచుకుంటూ మంచి కీర్తిని తీసుకువచ్చేలా క ృషిచేయాలని సూచించారు. ముందుగా క్షేత్రంలోని క్యూలైన్లు, దర్శన టికెట్ల కౌంటర్లు పడితరం పరిశీలించారు. క్యూలైన్ల వద్ద భక్తులకు దర్శనానికి సంబంధించిన సైన్ బోర్డులు లేవని, ఆలయంలో పర్యవేక్షణ లోపించిందని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులతో మర్యాదపూర్వకంగా మెలగాలని, ఎలాంటి అవాంతరాలు లేకుండా చూసుకోవాలని ఈఓ శ్రీనివాసరెడ్డికి తెలిపారు.

భక్తులు వెళ్లే క్యూ లైన్లను, ప్రసాద తయారీ కేంద్రం, ప్రసాదాల కౌంటర్, తదితర వాటిని పరిశీలించారు. లడ్డు, పులిహోరా బాగున్నాయని ఇలాగే కొనసాగించాలని తెలిపారు. అనంతరం శ్రీకామేశ్వరీ దేవి సహిత మహానందీశ్వర స్వామివార్లను దర్శించుకున్నారు.ఈ సమావేశంలో నంద్యాల, కర్నూలు జిల్లాల డీఈవోలు మోహన్, సుధాకరరెడ్డి, కర్నూలు డీసీ గురుప్రసాద్, మద్దిలేటిస్వామి దేవస్థానం డీసీ రామాంజనేయులు, కసాపురం డీసీ విజయకుమార్, యాగంటి ఇన్చార్జీ ఈవో, జువెలరీ వెరిఫికేషన్ అధికారి పాండురంగారెడ్డి, మహానంది దేవస్థానం ఈవో శ్రీనివాసరెడ్డి, ఏఈవో మధు, పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి, సుబ్బారెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండలి కమిటీ సభ్యులతో సమావేశం

**వినాయక చవితి నిమజ్జనం రూట్ మ్యాప్ పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి**



ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 19 ఎమ్మిగనూరులో గణేశ్ ఉత్సవ కమటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సమావేశం నిర్వహించారు. వినాయక చవితి ఉత్సవాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలి. ఎమ్మిగనూరులో వినాయక విగ్రహాలు నిమజ్జనం చేసే ఘాట్ ను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సందర్శించారు. ఘాట్ వద్ద లైటింగ్స్, క్రేన్లు తదితర ఏర్పాట్లను పరిశీలించారు.వినాయక చవితి ఉత్సవాల్లో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. నిమజ్జనం సందరరేగా ఇలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులను సూచించారు. వేడుకల సందరరేగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుమతులపై చర్చించారు. ఎలాంటి ఘర్షణలకు తావివ్వకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ఆదేశించారు. శాంతియూతంగా వినాయక చవితి వేడుకలు జరుపుకోవాలని గణశ్ ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు. గణేశ్ చతుర్థి వేడుకల్లో జిల్లాలోనే ఎమ్మిగనూరు మొదటిస్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు అలాగే కార్యక్రమంలో పోలీసులు, అగ్నిమాపకదళ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## యువకుడి అదృశ్యం - ఆచూకీ కై అన్వేషణ.



శిరివెళ్ళ : పల్లె వెలుగు- మండల కేంద్రంలోని శిరివెళ్ళ మేజర్ గ్రామపంచాయతీ కి చెందినటువంటి షబ్బీర్ అను యువకుడు గత రెండు రోజుల నుండి కనిపించడం లేదని బంధువులు పేర్కొన్నారు. రెండు రోజుల క్రితం ఇంటి నుండి వెళ్లిపోయి తిరిగి రాలేదని ఆచూకీ కోసం బంధువులు శ్రేయోభిలాషులు సమీప గ్రామాలలో అన్వేషించినప్పటికీ జాడ తెలియలేదని పేర్కొన్నారు. షబ్బీర్ ఆచూకీ తెలిసినవారు వెంటనే 94409 53238, 63025 42858 ఫోన్ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వడం జరుగుతుందని షబ్బీర్ బంధువులు పేర్కొన్నారు.

## ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి :జిల్లా కలెక్టర్

భూపాలపల్లి ఆగస్టు 19 పల్లె వెలుగు ప్రతినిధి: వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో ప్రజలు నీరు పారుతున్న రహదారులపై ప్రయాణాలు చేయకుండా పటిష్ట నియంత్రణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం మహా ముత్తారం మండలంలోని ముత్తారం - యామనపల్లి కేశవాపూర్ - పెగడపల్లి గ్రామాల మధ్య ప్రవహిస్తున్న పెద్దవాగు ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. పొంగుతున్న వాగులపై ప్రజలు ప్రయాణాలు చేయకుండా ట్రాక్టర్లు తో భారీ కేండింగ్ ఏర్పాటుతో పాటు రెవెన్యూ, పోలీస్, పంచాయతి శాఖల అధికారులు పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పట్టే వరకు యంత్రాంగం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వాగుల్లో చేపలు పెట్టేందుకు ప్రజలు వెళ్ళొద్దని సూచించారు.రహదారిపై నీళ్లు పారుతున్నందున ప్రజల రావాణా ఏ విధముగా చేస్తున్నారని పంచాయతి రాజ్, ఆర్ అండ్ బి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అజాం నగర్ మీదుగా వెళ్తున్నారని ప్రయాణం చేసేందుకు ఎలాంటి ఇబ్బందులు లేవని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ ఎం శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి ఈ ఈ రమేష్, పీఆర్ డిఈ రవీందర్, ఎంఈఓ రవీందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ ఏ ఓ అనూష తదితరులు పాల్గొన్నారు.



# ఎరువుల కొరత రాకుండా పటిష్ట పర్యవేక్షణ చేయాలి : జిల్లా కలెక్టర్

**భూపాలపల్లి ఆగస్ట్ 19 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లాలో ఎరువుల కొరత రాకుండా పటిష్ట పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. మంగళవారం మహా ముత్తారం మండల పర్యటనలో భాగంగా కలెక్టర్ ఎరువుల లభ్యత, స్టాకు వివరాలను వ్యవసాయ శాఖ ఏఓ అనూషను అడిగి తెలుసుకున్నారు. రైతులకు అవసరమైన ఎరువులు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని, ఎరువుల పంపిణీలో పారదర్శకత పాటించాలని కలెక్టర్ సూచించారు.

ఎరువుల సరఫరాపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. యూరియా పక్కదారి పట్టించే వారిపై ఉక్కుపాదం మోపాలని సూచించారు. టాస్క్ ఫోర్స్ టీములు నిరంతరం పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. యూరియా అవసరం బాగా పెరిగిపోయిందని రైతులు పంట సాగును దృష్టిలో ఉంచుకుని యూరియా ఇవ్వాలని తెలిపారు. వ్యవసాయేతర అవసరాలకు యూరియా వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా యూరియా పంపిణీ జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. మండలాలలోని సహకార సంఘాలు, ప్రైవేట్ డీలర్ల వద్ద ఉన్న యూరియా నిల్వలను నిరంతరం తనిఖీ చేస్తూ, అవసరం ఉన్న ప్రాంతాలకు కొరత రాకుండా సర్దుబాటు చేయాలని సూచించారు. యూరియా స్టాక్ లేదు అనే అభద్రతా భావం రైతుల్లో నెలకొనకుండా, వారి అవసరాలకు సరిపడా యూరియాను అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎరువుల స్టాక్ కు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేస్తూ, వాస్తవ పరిస్థితులను తెలియచేయాలని సూచించారు. అక్రమ రవాణాకు పాల్పడినా, కృత్రిమ కొరత సృష్టించినా కఠిన చర్యలు తీసుకోవాలని, పోలీసు శాఖ క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. యూరియాను అవసరానికి మించి వినియోగించకుండా, ఒకేసారి ఏకమొత్తంలో యూరియా కొనుగోలు చేయకుండా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. సహకార పరపతి సంగం ఎరువుల దుకాణం ద్వారా రైతులకు ఎరువులు సరఫరా జరుగుతున్నదని, ఎలాంటి కొరత లేదని సమృద్ధిగా అందుబాటులో ఉన్నట్లు ఏఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏఓ అనూష, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ ఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.



## కాండ్లోపల్లి మరియు ఉప్పలూరు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**ముద్దనూరు ఆగస్టు 19 పల్లె వెలుగు** ముద్దనూరు మండలంలోని కాండ్లోపల్లి మరియు ఉప్పలూరు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని సర్పంచ్ పల్లా గంగయ్య అధ్యక్షతన నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి తెలిపారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ రైతులు ఇష్టానుసారంగా ఎరువులు వాడరాదు అన్నారు. అలాగే రైతులు విత్తనాలు ఎరువులు,పురుగు మందులు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా నగదు బిల్లు తీసుకొని రైతులు భద్రపరచు కోవాలి అన్నారు. అర్హత కలిగి అన్నదాత సుఖీ భవ పథకం రాని రైతులు రేపటి వరకు చివరి అవకాశం ఉంది ,అటువంటి రైతులు సమీప రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి సంబంధిత పత్రాలు ఇవ్వాలి అని తెలిపారు. ఈ కేవైసి కానీ రైతులు ఈకేవైసి చేయించుకోవాలి అన్నారు. తదుపరి గ్రామంలో సాగు చేసిన పత్తి పంటను పరిశీలించి రసం పీల్చే పురుగుల ఉధృతిని పరిశీలించి తదుపరి రసం పీల్చే పురుగుల నివారణ గురించి అవగాహన కల్పించారు. పసుపు రంగు జిగురు అట్టలను అమర్చుకోవాలి అని తెలిపారు. గ్రామంలో రైతులతో మాట్లాడుతూ పియం కిసాన్ పథకం రాని వారు ఎవరైనా ఉంటే తమ ఆధార్ కార్డు తీసుకుని వస్తే వెరిఫై చేసి చెబుతామని తెలిపారు. తదుపరి గ్రామంలో సాగు చేసిన చిక్కుడు పంటను పరిశీలించి క్రిమిసంహారక మందులు పిచికారి చేసే విధానాన్ని పరిశీలించి రైతులకు తగు సూచనలు సలహాలు తెలిపారు. గట్ల వెంబడి కలుపు మొక్కలు లేకుండా చూసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది కన్నా,గంగయ్య, ఆయా గ్రామాల రైతులు ,పాల్గోన్నారు.

## శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో సామూహిక చాలీసా పారాయణం..



**భూపాలపల్లి ఆగస్టు 19 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండలం ధర్మారావుపేట ఉత్తరముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలొ శ్రావణమాసం శుక్లపక్షం ఏకాదశి మంగళవారం శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో స్వామి వారికీ చందనోత్సవం తమలపాకుల తోరణాలు జిల్లేడు దండలతో పాటు సామూహిక చాలీసా పారాయణం చేయడం జరిగిందని సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు. వచ్చిన భక్తులకు సకల్పం చెప్పి తీర్థ ప్రసాదాలు ఆలయ అర్చకులు బెనికి రాజేందర్ అందించారు.. ఈ సంవత్సరం పాడిపంటలు సమృద్ధిగా ఉండి ఆయురారోగ్యాలతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని అందరిపై ఆ స్వామి కరుణకటాక్షలు మెండుగా ఉండాలని ఉత్తరముఖ ఆంజనేయ స్వామిని కోరామన్నారు. ఈ కార్యక్రమంలొ కమిటీ సభ్యులు వాలా నర్సింగరావు,బెతి రవీందర్,దూలం శంకర్,ఆకుల దామోదర్,బాపని సాంబయ్య,పనికెలా శివకృష?,సింగం రాజవిరు గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్వతంత్ర సమరయోధులు వెల్దండ గ్రామ తొలి సర్పంచ్ బిక్కమండ్ల ముత్యాలు వర్ధంతి వేడుకలు



**వెల్దండ ఆగస్టు 19 పల్లెవెలుగు దినపత్రిక** వెల్దండ మండల పరిధిలోని ఆర్యవైశ్య సంఘం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధులు వెల్దండ గ్రామ తొలి సర్పంచ్ బిక్కమండ్ల ముత్యాలు 52వ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని గ్రామపంచాయతీ, జెడ్పిహెచ్ఎస్ పాఠశాల, ముత్యాలు విగ్రహం వద్ద తోపాటు కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఉన్న ముత్యాలు సమాధి వద్ద శ్రద్ధాంజలి ఘటించి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడారు కార్యక్రమంలో గ్రామ ప్రజలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఆర్యవైశ్య సంఘా నేతలు , పంచాయతీ కార్యదర్శి గిరి తోపాటు తదితరులు ఉన్నారు

## రైస్ మిల్ నారాయణరెడ్డిని పరామర్శించిన మండల బిజెపి నాయకులు దేశాయ్ గురురాజ్



**నందవరం పల్లె వెలుగు ఆగస్టు 19** నందవరం టీడీపీ మండల నాయకులు నారాయణ రెడ్డిని పరామర్శించిన బిజెపి నాయుకులు దేశాయ్ గురురాజ్ మరియు బిజెపి జిల్లా కార్యదర్శి దయాసాగర్ నందవరం మండలం హాలహర్వి గ్రామ మాజీ ఎంపీపీ నరసింహ రెడ్డి కుమారుడు టీడీపీ మండల నాయకులు నారాయణ రెడ్డి ఇటీవల గుండె సంబంధిత చికిత్సను చేసుకున్నారు. విషయం తెలుసుకున్న దేశాయ్ గురురాజ్ ఎమ్మిగనూరు పట్టణంలోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు ప్రసాదించి మిమ్ములను చల్లగా చూడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు పట్టాన బిజెపి నాయకులు బాస్కర్ శిల్పి , మాజీ సర్పంచు %రాజ% కాలువ చైర్మన్ రామన్న గౌడు , బిజెపి మైనారిటీ నాయకులు బైలుప్పుల సుభాన్ , తలమారి నాగరాజు, చాకలి హనుమన్న, చాకలి వీరేష్, మినల్గా, గని తదితరులు పాల్గోన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన డాక్టర్ వాణి




**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి ఆగస్టు 19** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మొగుళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మేదరమట్ల గ్రామంలో మొగుళ్ళపల్లి వైద్యాధికారిణి డాక్టర్ నాగరాణి ఆధ్వర్యంలో డాక్టర్ వాణి ( %మీనూ% )ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు అనంతరం డాక్టర్ మాట్లాడుతూ వర్షాలు అధికంగా ఉండడం వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని , లేనిచోఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉన్నందున, వర్షంలో ఎక్కువగా తిరగకూడదని ,అదేవిధంగా దోమలు కుట్టకుండా చూసుకోవాలని ,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, లేనిచో సీజన్ వ్యాధులు మలేరియా డెంగ్యూ ,చికెన్ గున్యా, డయేరియా లాంటి వ్యాధులు ప్రజలు అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండి ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉన్నట్లయితే మా వైద్య సిబ్బందికి తెలియజేయాలని ప్రజలకు సూచనలు ఇచ్చారు. ఈ యొక్క మేదరమట్లవైద్య శిబిరంలో 66 మంది కి వైద్య పరీక్షలు చేసి రెండు జ్వర పీడితులను గుర్తించి రక్త నమూనాను తీసి ల్యాబ్ పంపినారు. అలాగే గ్రామంలో దోమలు పెరుగకుండా తిమోఫాస్ దోమల మందను పిచ్చికారి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం షబీద, పంచాయతీ సెక్రెటరీ, ఆశా కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బంది ,ప్రజలు తదితరులు పాల్గొన్న .

## తెలంగాణ బోనాల పండగకి 600 సంవత్సరాల చరిత్ర

### మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి



**కడ్తాల్ ఆగస్టు 19 పల్లె వెలుగు దినపత్రిక** కడ్తాల్ గ్రామపంచాయతీ పరిధిలో నాలుగు రోజులపాటు జరిగే బోనాల ఉత్సవాలు అత్యంత అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి(%చీ% రెడ్డి) తెలిపారు. మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల సందరరేగా ఉదయం ఆలయంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలతో కలిసి అమ్మవారి అభిషేక కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో వర్షాలు విరివిగా కురవాలని, పాడి పంటలతో గ్రామం కలకలలాడాలని, గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఆర్థికాభివృద్ధి చెందాలని,గ్రామ ప్రజలు పూర్తి ఆరోగ్యంతో ఉండాలని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ దైవభక్తితో బోనాల కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలంగాణ సంస్కృతికి ప్రత్యేకమైన గుర్తింపు ఉందని మన సంస్కృతికి విశిష్ట ప్రతీక బోనాలని తెలియజేశారు. తెలంగాణ బోనాల పండగకి 600 సంవత్సరాల చరిత్ర ఉందని తెలిపారు. దేవాలయం దగ్గర మౌలిక సదుపాయాల ఏర్పాటుకు 5,000/- రూల ఆలయ కమిటీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గురిగళ్ళ లక్ష్మయ్య, మంకీ శ్రీను, శ్రీరాములు,కంద నర్సింహ, జంగయ్య,రెపని యాదయ్య,బోసు వెంకటేష్,మంకీ మహేష్,ముస్లి మహేష్, చంద్రయ్య,సిద్దిగారి వెంకటేష్,సిద్దిగారి సురేష్,ప్రశాంత్,రాము, నాగార్జున,కరుణాకర్,శ్రీశైలం,పుల్లయ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ ,సరిత



**నందవరం పల్లె వెలుగు ఆగస్టు 19**నందవరం మండల పరిధిలోని ముగతి గ్రామం నందు మండల వ్యవసాయ అధికారి ఎస్ సరిత అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమంల నందవరం మండలంలో వివిధ గ్రామాల్లో అధిక వర్షాల కారణంగా ప్రతి పంట నీటి ముంపుకు గురైనప్పుడు పిందెలు కాయలు రాలిపోవడం మరియు ఆకులు ఎర్రబారటం జరుగుతుంది నీటి ముంపుకు గురైనప్పుడు మురుగు నీటిని తీసివేయాలి ఎండగా ఉన్న సమయంలో పొటాషియం నైట్రేట్ అయిదు గ్రాములు ఒక లీటర్ నీటికి లేదా 10 గ్రాముల యూరియా లీటర్ నీటికి కలుపుకొని వారం రోజుల వ్యవధిలో మార్చి మార్చి పిచికారి చేయాలి ఇటువంటి వాతావరణ పరిస్థితుల్లో వేరుకుళ్ళు కాయ కుళ్ళు తెగుళ్లు ఎక్కువగా ఆశించి పంటకు పంటకు నష్టం కలగజేస్తాయి దీని నివారణకు పొలంలో మురుగు నీటిని తీసివేయాలి మూడు గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ 1 లీటర్ నీటిలో కలుపుకొని తెగులు సోకిన పాదులు చుట్టూ వేరు తడిచేలా పోయాలి కాయ కుళ్ళు తెగులు నివారణకు 100 ఏం ఎల్ స్ట్రెప్టో సైక్లిన్ మరియు మూడు గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ కలిపి 2 నుండి మూడు సార్లు పిచికారి చేసుకోవాలి కంది పైరులో నీరు నిలిచినప్పుడు నీటిని బయటికి పంపి 19.19.19 ఒక గ్రా లీటర్ నీటికి మరియు పొటాషియం నైట్రేట్ 10 గ్రాములు లీటర్ నీటికి కలిపి వారం వ్యవధి లో పిచికారి చేసుకోవాలి అని రైతులకు తెలియజేశారు

## ఏ సీ బీ వలలో తాసిల్దార్, సర్వేయర్



**ఆమనగల్ ఆగస్ట్ 19 పల్లె వెలుగు దినపత్రిక** రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండల తహసీల్దార్ లలిత సర్వేర్ కోట రవి ఏసిబి వలలో చెక్కుకున్నారు రైతు భూమి రిజిస్ట్రేషన్ పూర్తి చేసేందుకు బాధితుడు అమ్మమ్మ పేరుపై ఉన్న భూమిని తన పేరుపై రిజిస్ట్రేషన్ చేయడానికి కొన్ని కరెక్షన్స్ కొరకు తాసిల్దార్ లలిత సర్వే హెూటల్ రవి త్రియాదారుల నుంచి రూ 50 వేలు లంచం డిమాండ్ చేసినట్లు హైదరాబాద్ ఏసిపి శ్రీధర్ పేర్కొన్నారు ఫిర్యాదు దారు నుండి గత నెల 29న తహసిల్దార్ లలిత రూ 50 వేలు తీసుకున్నట్లు మరో 50000 డిమాండ్ చేయడం అదేవిధంగా సర్వేయర్ కోట రవి రూ50. వేలు డిమాండ్ చేయడంతో ఫిర్యాదుదారుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు మంగళవారం ఉదయమే ఏసీబీ అధికారులు కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్రెడ్డి అమంగల్ తాసిల్దార్ కార్యాలయానికి చేరుకొని విచారణ చేపట్టారు విచారణలో తహసిల్దార్ సర్వే లంచం తీసుకున్నట్లు రోజూ కావడంతో అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు అధికారులు తెలిపారు

**ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగితే కాల్ చేయండి** ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగిన సందరాల్లో ప్రజలు నిర్మొహమాటంగా 1064 కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని ఎసిపి శ్రీధర్ తెలిపారు ఫిర్యాదుదారుని పేరు వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఆయన తెలిపారు ఏసిబీ అధికారుల దాడులతో రైతులు తమ సమస్యలను సైతం పరిష్కరించాలని ఏసీబీ అధికారులకు విన్నవించుకున్నారు మంగళవారం రాత్రి ఆమనగల్లోనే ఉంటామని ఫిర్యాదుదారులు నిర్మోహమాటంగా ఫిర్యాదు చేయాలని పిలుపునిచ్చారు



## ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ ఘనంగా నిర్వహించిన మండల అధ్యక్షులు నాసాని విద్యాసాగర్



**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి ఆగస్టు 19** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్లపల్లి మండల కేంద్రంలో మండల ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణంలో ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె చిత్ర పటానికి మండల అధ్యక్షులు విద్యాసాగర్ పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బాలవీణ వీరస్వామి కోశాధికారి మాచర్ల వెంకట్ గౌరవాధ్యక్షులు పెండెం రాజేందర్ నాగపురి శ్రీనివాస్ మహేందర్ అశోక్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

## వివాహిత అదృశ్యంపై కేసు నమోదు.



**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం అబ్బీపురం గ్రామానికి చెందిన సుధారాణి వివాహిత మహిళ అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు మహానంది ఎస్ఐ ఎన్ .రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన తెలిపిన వివరాల మేరకు.. సుధారాణి మామ తపిల గుల్లన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 18వ తేదీన అంగడి సరుకులకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన అచ్చంపేట ఎమ్మెల్యే



**అచ్చంపేట ఆగస్టు 19 (పల్లె వెలుగు దినపత్రిక)** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులకు కోసం సీఎం రేవంత్ రెడ్డిని పీసీసీ ఉపాధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష? మంగళవారం సీఎం నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని మన్నెవారిపల్లి హైలెవెల్ వంతెన నిర్మాణం సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. అచ్చంపేట పట్టణంలో బాలుర జూనియర్ కాలేజ్కి కొత్త భవనం కోసం వినతి పత్రం అందజేశారు. సీఎం సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## శిరివెళ్లలో -వర్షం పాతం తక్కువ - నీటి ప్రవాహం ఎక్కువ



**శిరివెళ్ళ:** పల్లె వెలుగు-మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు కురిషాయి. శిరివెళ్ళ మండలంలో తక్కువ వర్షపాతం నమోదు అయినప్పటికీ ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు, పంట కాలువలు ఉప కాలువలు లోతట్టు ప్రాంతాలు మరియు కేసీ కెనాల్ తెలుగు గంగ చివరి ఆయకట్టు భూములు జలమయం అయ్యాయి. ఖరీఫ్ ప్రారంభంలో ఆపరాల సాగులో భాగంగా రైతన్నలు సాగు చేసిన మినుము పంట వర్షానికి తడిసి ముద్దయి రైతన్నకు నష్టాలు మిగిల్చింది. ముందస్తుగా సాగు చేసిన మినుము పంటను కొందరు రైతులు దిగుబడులను సొంతం చేసుకోగా మరికొందరు నష్టాలను చవిచూడాల్సి వచ్చింది. 18 న 20.2, మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా 19 న 8.2 మిల్లీమీటర్ల తక్కువ వర్షపాతం శిరివెళ్ల మండలంలో నమోదు అయినట్లు ఏ ఎస్ ఓ లక్ష్మి పేర్కొన్నారు. పంట కాలువలలో సాగునీరు ఒకవైపు వర్షాలు మరోవైపు కురవడంతో రైతన్నలు మాగాని వరి సాగులో ముమ్మరంగా నిమగ్నమై ఉన్నారు.

# తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షం.. మునిగిన లోతట్టు ప్రాంతాలు..

## రాష్ట్రవ్యాప్తంగా వాన.. మునిగిన లోతట్టు ప్రాంతాలు
## పొంగుతున్న వాగులు..
## పలుచోట్ల తెగిన రోడ్లు
## వందలాది గ్రామాలకు నిలిచిన రాకపోకలు
## భారీగా పంట నష్టం..
## అంచనాలో అధికారులు

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, వరదలతో రాష్ట్రం అతలాకుతలం అవుతోంది. వాగులు, వంకలు పొంగిపొర్లుతుండడంతో పలుచోట్ల రోడ్లకు గండ్లు పడ్డాయి. అనేక ప్రాంతాల్లో కల్వర్టులు, లోలెవల్వంతెనలు మునిగిపోవడంతో వందలాది గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వివిధ పట్టణాలు, మండల కేంద్రాల్లో లోతట్టు ప్రాంతాలు నీట మునిగి, ఇండ్లలోకి వరదనీరు చేరింది. దీంతో నిత్యావసర వస్తువులు తడిసిపోయి జనం రోడ్డున పడ్డారు. పలు జిల్లాల్లో విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించారు. భారీ వర్షాలు, వరద కారణంగా వేలాది ఎకరాల్లో పంటలు నీటమునగడంతో వ్యవసాయాధికారులు పంట నష్టాన్ని అంచనా వేసే పనిలో తలమునకలయ్యారు. మెదక్ జిల్లాలో ఆదివారం రాత్రి నుంచి సోమవారం తెల్లవారుజాము వరకు కుండపోత వాన కురిసింది. తూప్రాన్ మండలం ఇస్లాంపూర్‌లో అధికంగా 17.8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. కౌడిపల్లిలో 17.2, పెద్దశంకరంపేటలో 16.4, వెల్దుర్తిలో 15.8 సెంటీమీటర్ల వాన పడింది. శివ్వంపేట, వెల్దుర్తి రూట్‌లో, గంగయ్యపల్లి, బిజిలిపూర్ నుంచి దొంతికి, బొడ్మట్‌పల్లి, మెదక్ మధ్య, వెల్దుర్తి, పాంబండ గ్రామాల మధ్య, టేక్మాల్, ధన్నూర మధ్య, టేక్మాల్, జోగిపేట పట్టణాలకు, నీలకంటిపల్లి, అల్లాదుర్గంకు రాకపోకలు బంద్ అయ్యాయి. అల్లాదుర్గం, టెక్మాల్, పాపన్నపేట మండలాల్లో 300 ఎకరాల్లో పంటలు నీట మునిగాయి.నిర్మల్జిల్లాలో కడెం వాగు, దొత్తి వాగు, పలకేరు వాగులు పొంగి పొర్లుతుండడంతో దాదాపు 20 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. రోడ్లు తెగడం, కల్వర్టులు, వంతెనలతో పాటు కెనాల్స్ దెబ్బతినడంతో సుమారు రూ. 10 కోట్ల నష్టం వాటిల్లినట్టు ఆఫీసర్లు అంచనా వేశారు. ఎస్సారెస్పీ నుంచి నీటిని వదలడంతో తీర గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు.ఆదిలాబాద్ జిల్లాలో భారీ వర్షాలతో వాగులు ఉప్పొంగాయి. ఆదిలాబాద్ పట్టణంలోని లోతట్టు కాలనీలు నీట మునిగాయి.




ఇండ్లలోకి వరద నీరు చేరడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. వర్షాలతో వేలాది ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. కామారెడ్డి జిల్లాలో వాగులు పొంగి ప్రవహించాయి. పిట్లం మండలంలో కాకి వాగు పొంగడంతో పిట్లం, సంగారెడ్డి జిల్లా గ్రామాలకు రాకపోకలకు నిలిచిపోయాయి. మహ్మద్‌నగర్ మండలం తునికిపల్లిలో ఇండ్లలోకి నీళ్లు చేరాయి. గాలిపూర్ బ్రహ్మణ చెరువుకు బుంగ పడి పొలాల్లోకి నీళ్లు చేరాయి. మంజీర నదిలో ప్రవాహం పెరగడంతో బిచ్కుంద మండలం శెట్లూర్ వద్ద నలుగురు గొర్రెల కాపరులు , 650 గొర్రెలు వరదల్లో చిక్కుకున్నాయి. ఎస్డీఆర్ఎఫ్ టీమ్ స్థానిక పోలీసు, ఫైర్, రెవెన్యూ సిబ్బంది బోట్ల సాయంతో ఒడ్డుకు చేర్చారు.ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి మండలం హుడ్కిలి గ్రామం దగ్గర లోలెవెల్ వంతెన పైనుంచి వరద పారుతుండడంతో సిర్పూర్ నుంచి మహారాష్ట్రకు రాకపోకలు నిలిచిపోయాయి. సిర్పూర్, కౌటాల మండలాల్లో వందలాది ఎకరాల్లోని పత్తి, కంది నీట మునిగింది. వాంకిడి మండల కేంద్రంలో ఇండ్లు, షాపుల్లోకి వరద చేరింది. సంగారెడ్డి జిల్లాలో సోమవారం పలుచోట్ల భారీ వర్షం కురిసింది. కంగ్టి నుంచి కామారెడ్డి జిల్లాకు వెళ్లే మార్గంలో చాప్టా(కే)వాగుపై నిర్మించిన బ్రిడ్జి నీట మునగడంతో పిట్లం, కర్నాటకకు రాకపోకలు నిలిచిపోయాయి. మూర్కుంజాల్ రాసోల్, జంమ్గి(కే), జంమ్గి(బీ) గ్రామాల మధ్య వాగు పొంగడంతో జంమ్గి(బీ) ప్రజలు ఇబ్బంది పడ్డారు.గద్వాల జిల్లాలో ఆదివారం సాయంత్రం నుంచి వాన దంచి కొట్టడంతో మానవపాడు, అమరవాయి గ్రామాల మధ్య పెద్దవాగు పొంగిపొర్లి రాకపోకలు నిలిచిపోయాయి. ఐజ, మంత్రాలయం మధ్య పోలోని వాగు పొంగడంతో బ్రిడ్జి నిర్మాణం కోసం వేసిన తాత్కాలిక రోడ్డు కొట్టుకుపోయింది. మంచిర్యాలలోని సూర్యనగర్, బృందావన కాలనీ, తిరుమలనగర్, హైటెక్ సిటీ కాలనీ, రెడ్డి కాలనీ ప్రాంతాల్లో రోడ్లు జలమయమై ఇండ్లలోకి నీళ్లు చేరాయి. జన్నారం, లక్సెట్టిపేట, వేమనపల్లి, కోటపల్లిస తాండూర్, కాజీపేట, జైపూర్ మండలాల్లో వాగులు పొంగడంతో రాకపోకలు నిలిచిపోయాయి. జిల్లా వ్యాప్తంగా 7 వేల ఎకరాల్లో పంటనష్టం జరిగినట్టు ఆఫీసర్లు అంచనా వేశారు. సిద్దిపేట జిల్లా గౌరారంలో 23.6 సెంటీమీటర్ల వర్షం కురిసింది. దుల్మి, బైరాన్‌పల్లి మార్గంలో మోయ తుమ్మెద వాగు రోడ్డు పైనుంచి పారడంతో రాకపోకలు నిలిపివేశారు. ములుగు మండలం తునికి బొల్లారంలో అయ్యప్ప చెరువు నిండటంతో ముంపుకు గురైన ఆరు కుటుంబాలకు చెందిన 23 మందిని పునరావాస కేంద్రానికి తరలించారు. వనపర్తి జిల్లాలో ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షాలతో 530 ఎకరాల్లో వరి నీట మునిగింది. ఖిల్లాగణపురం, ఏదుల మండల కేంద్రాలలో రెండు ఇళ్లు కూలిపోగా.. మరో 19 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. పాన్‌గల్ మండలం రేమద్దుల నల్లకుంట చెరువు వాగు ఉధృతంగా పారడంతో రేమద్దుల - -కొల్లాపూరు మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ములుగు జిల్లాలో ఆదివారం అర్ధరాత్రి నుంచి వాన పడుతూనే ఉంది. మంగపేట, కమలాపురంలో పలు కాలనీలు నీట మునిగాయి. కల్వర్టులు, బ్రిడ్జిల పైనుంచి వరద పారుతుండడంతో వందకు పైగా గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. తాడ్వాయి మండలం కాల్వపల్లిలో వరదలో కొట్టుకుపోయి సోలం గౌరమ్మ అనే మహిళ మృతి చెందింది.

## జాతిపిత విగ్రహం ధ్వంసం చేసిన దుండగులను వెంటనే పట్టుకోవాలి- బీజేపీ పట్టణ అధ్యక్షులు శ్రీ గన్నోజు బాబిదేవ్...



కల్వకుర్తి ఆగస్ట్ 19 పల్లె వెలుగు దినపత్రిక కల్వకుర్తి పట్టణంలోని పాత మున్సిపాలిటీ ఆఫీసులో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేయడం చాలా దురదృష్టకరం కల్వకుర్తి బిజెపి పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్ స్థానిక బీజేపీ నాయకులతో కలిసి విగ్రహ ధ్వంసం అయినటువంటి స్థలాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుర్మార్గులను వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని భవిష్యత్తులో మన ప్రాంతంలో ఎవరు కూడా ఇలాంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడకుండా చర్యలు చేపట్టాలని ప్రభుత్వం కూడా వెంటనే స్పందించి అక్టోబర్ జయంతి వరకు మహాత్మ గాంధీ విగ్రహాన్ని పునఃప్రతిష్టించాలని భవిష్యత్తు తరాలకు గాంధీ మహాత్ముని గొప్పతనం తెలిసేలా కల్వకుర్తి పట్టణంలో కొన్ని మంచి మంచి కార్యక్రమాలు చేపట్టాలని కోరుతున్నాం అని అన్నారు.అనంతరం కల్వకుర్తి ఆర్య వైశ్యసంఘం ఆధ్వర్యంలో అన్ని పార్టీలతో కలిసి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కల్వకుర్తి ఆర్డీవో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బోడ నరసింహ, సీనియర్ నాయకులు, సూర్య కృష్ణ? గౌడ్, నరెడ్ల శేఖర్ రెడ్డి, పాలకూర రవి గౌడ్, సురేందర్ గౌడ్పట్టణ ఉపాధ్యక్షులు అభి గౌడ్, కొల్లూరు శ్రీధర్, పట్టణ ప్రధాన కార్యదర్శి నాప శివ పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్



భూపాలపల్లి ఆగస్టు 19 పల్లె వెలుగు ప్రతినిధి: జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ మహా ముత్తారం మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాలను మరియు పేగడపల్లి గ్రామ సమీపంలోని పెద్దవాగును, మహా ముత్తారం మండలంలోని అలుగువాగును మంగళవారం పరిశీలించి కాటారం సిఐ నాగార్జున రావుకు మహా ముత్తారం ఎస్సై మహేందర్ మరియు సిబ్బందికి తగిన సూచనలను చేయడం జరిగినది.ఆదేవిధంగా మండలంలోని వరద ప్రభావిత ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వారికి జిల్లా యంత్రాంగం పోలీసులు, ఎటువంటి సహాయం అయినా వెంటనే అందించడానికి సిద్ధంగా ఉన్నారని, ఏదైనా అపత్కర పరిస్థితి ఏర్పడినట్లయితే డయల్ 100 లేదా పోలీసులకు తెలియపరచాలని, జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజలను రక్షించడానికి రెస్క్యూ టీం అందుబాటులో ఉందని ఆపద సమయంలో ప్రజలు సద్వినియోగపరచుకోవాలని ఈ సందర్భంగా ఎస్పీ పేర్కొన్నారు.

## కీసర108అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ

### జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిర్వహించిన మెడ్చల్ జిల్లా వైద్యాధికారి,మరియు వారి వైద్య బృందం
### సంతృప్తి వ్యక్తం చేసిన జిల్లా వైద్య బృందం





ఆగస్టు 19 పల్లె వెలుగు దినపత్రిక మేడ్చల్ జిల్లా కీసర ప్రభుత్వ హాస్పిటల్ ఆవరణలో ఉంటున్న కీసర 108 వాహనాన్ని మేడ్చల్ జిల్లా డిప్యూటీ డి.ఏం%ఉ% ఏచ్.ఓ డాక్టర్ సత్యవతి గారు తెలంగాణ ప్రభుత్వ రాష్ట్ర కమిషనర్ ఆఫ్ ఫ్యామిలి వెలేఁర్ వారి ఆదేశానుసారంగా మేడ్చల్ జిల్లాలో ఉన్న అన్ని 108 వాహనాల తనిఖీ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు కీసర 108 వాహనాన్ని అకస్మిక తనిఖీ చేసారు, వహన పనితీరు సక్రమంగా ఉందా లేదా అని ఆమె ఆరా తీశారు, అలాగే 108 వాహనంలో వైద్య పరికరాలు అన్ని ఉన్నాయా లేవా అని పరిశీలించారు, అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించే వైద్య పరికరాలు ఏ.ఈ.డి (కార్డియాక్ అరెస్ట్ అయి, ఆగిన గుండెకు షాక్ ఇచ్చి మరల కొట్టుకునేటట్లు చేసే పరికరం) మరియు సక్షన్ ఆపరేటర్ (శ్వాస నాళంలో శ్వాసకు అడ్డుగా ఉన్న ద్రవాలను తొలగించే పరికరం) మల్టిపుల్ పార మానిటర్ (రోగి యొక్క నాడీ వేగం, శ్వాస వేగం మరియు బీ.పి నీ కొలిచే పరికరాలు,)మరియు అంబు బ్యాగ్స్ (శ్వాస తీసుకోవటంలో బాగా ఇబ్బంది ఉన్నప్పుడు మరియు శ్వాస ఆగి పోయినప్పుడు కృత్రిమంగా శ్వాస అందించే పరికరాలు) మొదలైన వైద్య పరికరాలు సక్రమంగా పని చేస్తున్నాయి లేదా అని, వారు అన్ని రకాల వైద్య పరికరాలను పరిశీలించి వాటి పనితీరును తెలుసుకున్నారు కీసర 108 అంబులెన్స్ వాహనంలో అన్ని వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయి, మరియు వాటి పనితీరు కూడా సమర్ధవంతంగా ఉంది అని వారు తెలిపారు కీసర ప్రభుత్వ హాస్పిటల్ ఆవరణలో ఈ రోజు మూడు 108 వాహనాలు కీసర, బండ్లగుడా, ఈసి.ఐ.ఎల్ వాహనాలను,తనిఖీ చేసినట్లు వారు తెలిపారు 108 వాహన తనిఖీలు చేసి, సంతృప్తి పొందినట్టు వారు తెలిపారు అన్ని 108 అంబులెన్స్ వాహనాల్లో అన్ని వైద్య పరికరాలు మరియు అత్యవసర మందులు అందుబాటులో ఉన్నాయి అని వారు సంతృప్తి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ సత్యవతి గారు, కీసర ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్, మనుజ రెడ్డి గారు, మేడ్చల్ జిల్లా 108 ప్రోగ్రాం మేనేజర్, భూమా నాగేందర్ గారు, మరియు మేడ్చల్ జిల్లా 108 కోఆర్డినేటర్, తిరుపతి గారు, కీసర 108 సిబ్బంది ఈ.ఏం.టి. చిత్రం రవి, పైలట్. రాంబాబు, మరియు ఈ.సి.ఇ.ఎల్ 108 అంబులెన్స్ సిబ్బంది నాగరాజు, పైలట్ కామరాజు, బడ్లగుడా 108 సిబ్బంది, రాకేష్ పైలట్ వరప్రసాద్ గారు పాల్గొన్నారు

## నాగర్ కర్నూల్‌లో ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవం



నాగర్ కర్నూల్ ఆగస్టు 19 (పల్లె వెలుగు దినపత్రిక) ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగర్ కర్నూల్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కార్యక్రమం నిర్వహించబడింది. ఈ వేడుకకు సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొప్పుల రమేష్, జిల్లా అధ్యక్షులు రాజు, పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి యత్తుప శివ, కోశాధికారి సలాం, గంధం ప్రసాద్, సుధాకర్ రెడ్డి, రఘు, అజయ్, వీరేందర్, బూసిపాగ శ్రీనివాసులు, రంజిత్, నాగరాజు తదితరులు హాజరై వేడుకను శోభాయమానంగా మార్చారు. ఈ సందర్భంగా ఫోటోగ్రఫీ రంగంలో చేస్తున్న సేవలు, సాంకేతిక మార్పులపై మాట్లాడుతూ సభ్యులు పరిశ్రమలో ఎదురవుతున్న సవాళ్లు, అవకాశాలపై విశ్లేషణ చేశారు. ఫోటోగ్రఫీ ఒక కళతో పాటు సమాజాన్ని ప్రతిబింబించే శక్తిగా మారిందని వారు పేర్కొన్నారు.

## పాము కాటు వ్యక్తిని పరామర్శ

### కల్వాల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కేశని యదయ్యను ఉస్మానియాలో పరామర్శ
### మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి



కల్వాల్ ఆగస్టు 19 (పల్లె వెలుగు దినపత్రిక) కల్వాల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కేశని యాదయ్య సోమవారం సాయంత్రం వ్యవసాయ పొలంలో పాము కాటుకు గురయ్యాడు. పాము కాటుకు భయపడకుండా ధైర్యంతో పామును చంపి, వెంట పామును తీసుకొచ్చి గ్రామంలో దక్తర్లకు చూపించాడు.ప్రాథమిక చికిత్స అనంతరం స్థానిక దాక్టర్లు నిన్న రాత్రి మెరుగైన వైద్యం కోసం హైదరాబాదు ఉస్మానియా ఆసుపత్రికి పంపారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రిలో కేశని యాదయ్యను కల్వాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహ్మ రెడ్డి(%ఐ% రెడ్డి) పరామర్శించారు.యదయ్యతో మాట్లాడి పాము కాటు సంఘటన విషయం తెలుసుకున్నారు.పాముకాటు జరిగినప్పుడు భయపడకుండా ఉన్న యాదయ్య ధైర్యం గొప్పదని అన్నారు. అందుబాటులో ఉన్న దాక్టర్లను యాదయ్య ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ప్రాణాపాయం ఏమీ లేదని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని దాక్టర్లు తెలిపినట్లు తెలియజేశారు. మెరుగైన వైద్యం అందించాలని దాక్టర్లను కోరినట్లు తెలిపారు. పాముకాటుకు గురైన వ్యక్తి భయపడకుండా ధైర్యంగా ఉండడం చాలా ముఖ్యమని అన్నారు.రైతులు వ్యవసాయ పొలాలలో పనులు చేసేటప్పుడు జాగ్రత్తలు వహించాలని సూచించారు.కల్వాల్ మండల కేంద్రంలో పాముకాటు విరుగుడు మందు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు,ఈ మేరకు ప్రభుత్వం వెంటనే స్పందించి సరైన ఏర్పాట్లు చేయాలని కోరారు.

## చెకప్ కోసం తీసుకెళితే తప్పించుకుని పారిపోయిన ఖైదీ..గాంధీ ఆసుపత్రిలో ఘటన




పల్లె వెలుగు న్యూస్ దోపిడీ కేసులో అరెస్టు చేసిన నిందితుడిని వైద్య పరీక్షల కోసం పోలీసులు ఆసుపత్రికి తీసుకెళ్లగా...టాయిలెట్ కి వెళ్లి వస్తానని చెప్పి పరారయ్యాడు.సికింద్రాబాద్ లోని గాంధీ ఆసుపత్రిలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..రెండు రోజుల క్రితం సోహైల్ అనే వ్యక్తిని ఓ దోపిడీ కేసులో అరెస్టు చేశారు.చర్లపల్లి జైలుకు తరలించే క్రమంలో నిబంధనల మేరకు వైద్య పరీక్షలు నిర్వహించేందుకు గాంధీ ఆసుపత్రికి తీసుకొచ్చారు. ఈ క్రమంలో టాయిలెట్ కని చెప్పి వెళ్లిన సోహైల్...వెంటిలేటర్ నుంచి దూకి పారిపోయాడు.దీంతో మరో కేసు నమోదు చేసిన పోలీసులు..సోహైల్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.కాగా,దోపిడీతో పాటు పలు ఇతర కేసుల్లోనూ సోహైల్ నిందితుడని అధికారులు తెలిపారు.

## తిరుపతి వెళ్తున్న విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్



హైదరాబాద్ నుంచి తిరుపతి వెళ్లే అలయన్స్ ఫ్లైట్లో సాంకేతిక లోపం ఏర్పడింది. విమానం టేకాఫ్ తర్వాత సాంకేతిక లోపాన్ని గుర్తించిన విమాన సిబ్బంది. గాల్లోకి వెళ్లిన విమానం తిరిగి మళ్లీ ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. విమానం టేకాఫ్ సమయంలో 67 మంది ప్రయాణికులు ఉన్నారు. వారంతా శంషాబాద్ ఎయిర్పోర్ట్లోనే ఉన్నారు.

## మేం బడికి పోతాం.. బ్రిడ్జి వెయ్యండి సార్లు



నాగర్ కర్నూల్ ఆగస్టు 19 (పల్లె వెలుగు దినపత్రిక) నాగర్ కర్నూల్ జిల్లాలో భారీ వర్షాలకు చర్ల తిరుమలాపూర్ నుంచి ఉయ్యాలవాడ మధ్య ఉన్న నల్లవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది.దీంతో ఆ గ్రామాల ప్రజలు,విద్యార్థులు ప్రాణాలు అరిచేతిలో పెట్టుకొని వాగు దాటాల్సివస్తుంది.తిరుమలాపూర్లో హైస్కూల్ లేకపోవడంతో విద్యార్థులు పట్టణంలోని పాఠశాలకు వెళ్లడానికి ఈ వాగు దాటాలి.పేరెంట్స్ పిల్లలను పాఠశాలకు పంపాలంటే బిక్కుబిక్కుమంటూ భయాందోళనలకు గురవుతున్నారు.అధికారులు వెంటనే బ్రిడ్జి నిర్మించాలని వారు కోరుతున్నారు

# భూభారతిలో భూ సమస్యల పరిష్కారంలో సర్వేయర్లదే కీలక పాత్ర





## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

**మంచిర్యాల బ్యూరో ఆగస్టు 19, పల్లె వెలుగు** రాష్ట్రంలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం-2025 రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలపై అందిన దరఖాస్తులను పరిష్కరించడంలో సర్వేయర్లదే కీలక పాత్ర అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2వ బ్యాచ్ లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమానికి భూ కొలతల శాఖ అధికారి శ్రీనివాస్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చట్టాన్ని ప్రవేశపెట్టి రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించిన జరిగిందని, ఈ దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని, ఈ ప్రక్రియలో సర్వేయర్ల పాత్ర కీలకమైనదని తెలిపారు. 1971లో ఆనాటి ఉమ్మడి రాష్ట్రంలో భూ రికార్డుల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో ఇనాం, సీలింగ్ చట్టం ప్రవేశపెట్టి ఒకే సర్వే నెంబర్ లో పెద్ద మొత్తంలో భూ విస్తీర?ం కలిగిన భూస్వాముల నుండి 10 ఎకరాలు సీలింగ్ చట్టం క్రింద తీసుకోవడం జరిగిందని తెలిపారు. టేనేంట్ యాక్ట్ క్రింద భూస్వాముల నుండి లీజుకు తీసుకుని సాగు చేస్తున్న కౌలుదారుకు హక్కు కల్పించి సీలింగ్ నుండి పట్టా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఒకే సర్వే నెంబర్లు పట్టా, సీలింగ్, కాంప్లికేషన్ రకాల భూములను గుర్తించి రికార్డుల ప్రకారం చర్యలు తీసుకునేవారని, 1973 -74 నుండి రెవెన్యూ వ్యవస్థ ప్రారంభమైన తర్వాత 100 ఎకరాలలో 10 ఎకరాలు సీలింగ్ పట్టా చేయడం జరిగిందని తెలిపారు. సర్వేయర్లు దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో క్షుణ?ంగా పరిశీలించాలని, సీలింగ్ భూమిని గుర్తించాలని, ప్రభుత్వ భూములను కాపాడాలని తెలిపారు. ప్రస్తుతం వచ్చే దరఖాస్తులను రిజిస్ట్రేషన్, మార్పులు, భూధార్ గుర్తింపు, ఇతర ఆధారాలను పరిశీలించి సీలింగ్, పట్టా, 38-ఈ, ప్రభుత్వ భూములను గుర్తించాలని, ప్రభుత్వ ఆస్తులను కాపాడడంలో సర్వేయర్ల పాత్ర కీలకమైనదని తెలిపారు. పట్టాదారులు తమ భూమి అభివ ృద్ధి సమయంలో రోడ్లకు కొంత భూమిని కేటాయించాలని, ఈ విషయంపై పట్టాదారులకు వివరించాలని, దరఖాస్తు సమయంలో వివరాలను పూర్తిగా పరిశీలించాలని తెలిపారు. మొదటి విడతలో ఎంపికైన 162 మంది లైసెన్స్ డ్ సర్వేయర్లకు శిక్షణ అందించి, 2వ విడతలో 169 మందికి శిక్షణ అందించడం జరుగుతుందని, సర్వేయర్లు శిక్షణలో చట్టంలోని పూర్తి వివరాలు తెలుసుకోవాలని, తమ విధులను పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వర్తించాలని, అసలైన పట్టాదారులు, ప్రభుత్వ భూములను కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారు



**తలకొండపల్లి ఆగస్టు 19 (పల్లె వెలుగు దినపత్రిక)** తలకొండపల్లి మండలంలో సోమవారం

చనిపోయిన ఏదుల వెంకటయ్య మ ృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ ఆర్థిక సహాయం 5,000/- మరియు తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి గారు 3000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు, మరియు శతాబ్ది టౌన్షిప్ ఎండి కాంగ్రెస్ నాయకులు కాసు శ్రీనివాస్ రెడ్డి 4000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఇటీవల చనిపోయిన లిపల్లపు చిన్న అంజయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారు 5,000/- ఆర్థిక సహాయం చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి గారు 3000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. కాంగ్రెస్ నాయకులు శతాబ్ది టౌన్షిప్ ఎండి కాసు శ్రీనివాస్ రెడ్డి గారు 4000 ఆర్థిక సాయం చేశారు. . కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు డోకురు ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ మేక శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు రేణు రెడ్డి, విన్నాల దేవిడ్, వెంకటాపూర్ సర్పంచ్ రమేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇంద్రకంటి శివకుమార్ గౌడ్, శెట్టి రాజశేఖర్, మట్ట అంజయ్య, కాకి క ృష?, జక్కుల మల్లయ్య, శ్రీధర్ రెడ్డి, దేశముని రాములు, బొడ్డే కిషన్, శ్యామల రాహుల్, కోళ్ల సురేష్, రాజేందర్ శ్రీధర్, రామచంద్రి, పరమేష్, మరియు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

# సోమశిల - శ్రీశైలం లాంచీ ప్రయాణం వర్షాల నేపథ్యంలో వాయిదా మంత్రి జూపల్లి గారి ఆదేశాల మేరకు నిర్ణయం



**కొల్లాపూర్ ఆగస్టు 19 (పల్లె వెలుగు దినపత్రిక)** రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో శ్రీశైలం డ్యాం 10 గేట్లు ఓపెన్ చేయడం జరిగింది.తిరుగు ప్రయాణంలో వరద ప్రవాహం ఎక్కువ ఉండటంతో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదు అనే ఉద్దేశంతో రేపు ప్రారంభం చేయబోయే సోమశిల - శ్రీశైలం లాంచీ ప్రయాణాన్ని వాయిదా వేయడం జరుగుతుంది. మరల వాతావరణ పరిస్థితులు అనుకూలిస్తే శనివారం నాడు ( 23-08-2025) తిరిగి సోమశిల -శ్రీశైలం లాంచీ ప్రయాణాన్ని పర్యాటకులకు అందుబాటులోకి తీసుకువస్తాం.కల్వరాల నరసింహ నాగర్ కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారి

# ప్రజలకు అందుబాటులో అధికార యంత్రాంగం





## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

**మంచిర్యాల బ్యూరో ఆగస్టు 19, పల్లె వెలుగు** వారం రోజుల నుండి జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని మందమర్రి మండలం అందుగులపేట గ్రామంలోని వాగు, కల్వర్టు ప్రాంతాలను మండల తహసిల్దార్ సతీష్ తో కలిసి పరిశీలించారు. ఈ సందరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరద పరిస్థితులలో ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు సమీక ృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ 08736-250501 నంబర్ ఏర్పాటు చేసి 24 గంటలు అందుబాటులో ఉంటూ తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అందుగులపేట గ్రామంలో వర్షాల కారణంగా దెబ్బతిన్న కల్వర్టు పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రాంతాలలో మురుగు కాలువలు, రహదారులను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, వాగులలో వరద ఉధ ృతిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మురుగునీటి కారణంగా దోమల వ ృద్ధిని అరికట్టేందుకు నీటి నిలువలను ఎప్పటికప్పుడు తొలగించాలని, బ్లీచింగ్, ఆయిల్ బాల్స్ పిచికారి చేసి దోమల వ ృద్ధిని నిరోధించాలని, సీజనల్ వ్యాధులు అరికట్టేందుకు తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. తాగునీటి కారణంగా వ్యాప్తి చెందే వ్యాధులను నియంత్రించేందుకు క్లోరినేషన్ చేయాలని, కాచి చల్లార్చి వడపోసిన నీటిని తాగే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక ద ృష్టి సారించాలని తెలిపారు. భారీ వర్షాల కారణంగా వాగులు, నది, చెరువులలో వర్షపు నీరు అధికంగా ఉన్నందున చేపల వేటకు వెళ్లకూడదని, వరద పరిస్థితులలో పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు టామ్ టామ్ ద్వారా అవగాహన కల్పించాలని తెలిపారు. మీడియా ప్రతినిధులు ప్రజలలో నెలకొన్న ఆందోళన తొలగించే విధంగా వాస్తవ కథనాలను తెలియజేయాలని తెలిపారు. జిల్లాలో మరో 24 గంటలు వర్ష సూచన ఉందని, జిల్లాలో దెబ్బతిన్న నివాస గ ృహాల వివరాలతో నివేదిక రూపొందించి ప్రభుత్వానికి అందించడం జరిగిందని, పొలాలలో ఉన్న వరద నీరు తగ్గిన తర్వాత పంట నష్టాన్ని అంచనా వేసి నివేదిక అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వాగులు, నది వద్దకు ఎవరు వెళ్లకుండా బందోబస్తు చర్యలు చేపడుతున్నామని, లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరుగుతుందని తెలిపారు. అత్యవసర సేవలు అందించేందుకు 90 మంది సభ్యులతో కూడిన 3 ఎస్. డి. ఆర్. ఎఫ్. బ ృందాలు, రక్షణ పరికరాలతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి ముఠా అరెస్టు






**గద్వాల ఆగస్టు 19 పల్లె వెలుగుప్రతినిధి:** గంజాయి రవాణ చేస్తూ విక్రయాలకు పాల్పడుతున్న ఓ ముఠాను జిల్లా పోలీసులు మంగళవారం అరెస్టు చేసినట్లు వెల్లడించారు. వారి నుంచి 1.65 కిలోల గంజాయి, 3 సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అరెస్ట్ వివరాలను గద్వాల డీఎస్పీ వై.మొగులయ్య మంగళవారం మీడియా సమావేశంలో వెల్లడించారు.

**మహారాష్ట్ర నుంచి గద్వాల జిల్లాకు...** మహారాష్ట్రలోని సోలాపూర్, నుంచి రైలు ద్వారా తీసుకువచ్చి గద్వాల జిల్లాలో విక్రయిస్తున్నారు. గద్వాల, అయిజ పట్టణం తదితర ప్రాంతాలు, వ్యసనపరులైన యువకులు సరఫరా చేస్తున్నారు.ఆరు గ్రాముల పొట్లాలుగా మార్చి ఒక్కో పొట్లం రూ.500 చొప్పున విక్రయిస్తున్నారు.

**పట్టుబడ్డ ముఠా వివరాలు** పోలీసులకు పట్టుబడిన వారిలో షేరేలీ వీధికి చెందిన భాషా మియ్యా, అయిజకు చెందిన పూర? అంబదాస్,చాకలి పరుశరాముడు గా గుర్తించారు. మహారాష్ట్రలో గంజాయిని కొనుగోలుచేసి గద్వాల జిల్లాలో వ్యసనపరులకు విక్రయాలకు పాల్పడుతున్నారు.

**గంజాయి,3 సెల్ ఫోన్లు స్వాధీనం...** గంజాయి విక్రయ ముఠా సమాచారం అందుకున్న గద్వాల టౌన్ ఎస్ఐ కల్యాణ్ కుమార్ పోలీస్ సిబ్బంది రంగంలో దిగారు. మంగళవారం ఉదయం గద్వాల రైల్వే స్టేషన్ బ్రిడ్జీ కిందా ముఠా సభ్యులను అరెస్ట్ చేసి 1.65 కిలోల గంజాయి,3 సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. గంజాయి,మాదక ద్రవ్యాలను ఎక్కడైనా విక్రయించినా, వినియోగించినా స్థానిక పోలీసులకు తెలియజేయాలని డీఎస్పీ సూచించారు.కాగ నిందితులను పట్టుకోవడంలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన గద్వాల టౌన్ ఎస్ కళ్యాణ్ కుమార్, కానిస్టేబుల్ చంద్రయ్య, వీరేష్,కిరణ్ లను గద్వాల డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో గద్వాల సీఐ టంగుటూరి శ్రీను గద్వాల టౌన్ ఎస్ఐ కల్యాణ్ కుమార్,పట్టణ రెండవ ఎస్ఐ సతీష్ కుమార్ రెడ్డి, పట్టణ మూడవ ఎస్ఐలు జహంగీర్,తదితరులు పాల్గొన్నారు.

# యూరియాను వ్యవసాయ సాగుకు మాత్రమే వినియోగించాలి.





## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

**మంచిర్యాల బ్యూరో ఆగస్టు 19, పల్లె వెలుగు:** జిల్లాలో వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా సమ ృద్ధిగా ఉందని, యూరియాను పంట సాగుకు మాత్రమే వినియోగించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని కోటపల్లి మండలం పార్ పల్లి గ్రామ వద్ద ఏర్పాటుచేసిన అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ ను రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ జా, జైపూర్ ఎ.సి.పి. వెంకటేశ్వర్లు అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సమ ృద్ధిగా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖల సమన్వయంతో ఏర్పాటుచేసిన టాస్క్ ఫోర్స్ టీం ద్వారా యూరియా అక్రమ రవాణా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో 2 వేల 500 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, గత సంవత్సరం ఆగస్టు 19 నాటితో పోలిస్తే 500 మెట్రిక్ టన్నుల యూరియా ఎక్కువగా విక్రయించడం జరిగిందని తెలిపారు. యూరియా లేదనే అవాస్తవాన్ని ఎవరు నమ్మకూడదని, సాగుకు అవసరమైన 3 బస్తాలలో 2 బస్తాలను ఇప్పటికే రైతులకు అందించడం జరిగిందని, మిగిలిన 1 వస్తా యూరియాను సకాలంలో అందిస్తామని తెలిపారు. రైతులకు రాయితీతో 265 రూపాయలకు ఒక బస్తా చొప్పున యూరియా అందించడం జరుగుతుందని, పంట సాగుకు తప్ప ఇతర అవసరాలకు వినియోగించకూడదని తెలిపారు. అధిక మొత్తంలో యూరియా కొనుగోలు చేసే వారి వివరాలను పరిశీలించడం జరుగుతుందని, అక్రమ రవాణా జరగకుండా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. 14వ తేదీన సరైన ఆధారాలు లేకుండా అక్రమంగా యూరియా రవాణా చేస్తున్న వాహనాన్ని పట్టుకొని సంబంధిత వ్యక్తులపై 6ఎ కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. యూరియా విక్రయ దుకాణదారులు తమ దుకాణంలో యూరియా నిల్వలు, ధరల పట్టికను ప్రదర్శించాలని, వ్యవసాయ శాఖ అధికారులు యూరియా సంబంధిత వివరాలతో ప్రతిరోజు నివేదిక అందించాలని తెలిపారు. డ్రోన్ ల ద్వారా పిచికారి చేసే మినీ యూరియా జిల్లాలోని చెన్నూర్ లో అందుబాటులో ఉందని, అవసరం కలిగిన రైతులు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కేశంపేటలో చర్ల మైసమ్మ బోనాల సంబరాలు

**షాద్ నగర్ (ఆగస్టు 19): పల్లె వెలుగు దినపత్రిక:** కేశంపేట్ గ్రామంలో ఘనంగా చర్ల మైసమ్మ బోనాల పండుగ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, తల్లి మైసమ్మ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ బోనాల శుభాకాంక్షలు తెలిపారు.వేడుకల సందర్భంగా డప్పుల మోగింపు, పోతురాజుల సందడి మధ్య ఎమ్మెల్యే భక్తుల అభిలాష మేరకు ఉత్సాహంగా అడుగులు వేస్తూ న ృత్యం చేసి అందరిని అలరించారు. ప్రజలతో కలసి చిందులేస్తూ ఆరాటంగా పాల్గొన్న ఆయన, "అమ్మవారి కటాక్షంతో నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ బోనాల కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ విశాల శ్రావణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గూడవిరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వరప్ప, మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబార్ అలీ ఖాన్, కొత్తూరు మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, సీనియర్ నాయకుడు తిరుపతిరెడ్డి, ఇబ్రహీం, శ్రీకాంత్ రెడ్డి, క ృషా?రెడ్డి, అందే మోహన్ ముదిరాజ్,వై. గిరియాదవ్, అనసూయమ్మ ,నర్సింలు, పర్వతాలు, రూప్ల నాయక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# విపక్ష పార్టీల ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి



**నేషనల్ న్యూస్, ఆగస్టు 19( నంది పత్రిక )** ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తమ అభ్యర్థిగా సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిని విపక్ష పార్టీలు ప్రకటించాయి. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఈమేరకు ప్రకటన చేశారు. విపక్ష పార్టీలన్నీ సుదర్శన్ రెడ్డి అభ్యర్థిత్వానికి మద్ధతు తెలిపినట్లు ఆయన వెల్లడించారు. జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి దేశంలోని ప్రఖ్యాత న్యాయ నిపుణుల్లో ఒకరిగా ప్రసిద్ధి గాంచారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి 1984లో తెలంగాణాలోని రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారంలో జన్మించారు. హైదరాబాదులో న్యాయ విద్యను అభ్యసించి ఉస్మానియా న్యాయ కళాశాల నుండి లా డిగ్రీ పొందారు. విద్యార్థి దశ నుండే న్యాయ వ్యవస్థపై అభిమానం, రాజ్యాంగ విలువలపై అవగాహన, సామాజిక న్యాయంపై నిబద్ధత బలంగా ఉన్నవ్యక్తి కావడం విశేషం. ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా, గువాహటి చీఫ్ జస్టిస్ గా, సుప్రీంకోర్టు జడ్జిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి పనిచేశారు. గోవా తొలి లోకాయుక్తగా 2013లో పదవీ బాధ్యతలు స్వీకరించిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఏడు నెలలకే వ్యక్తిగత కారణాలతో ఆ పదవికి రాజీనామా చేశారు. వివిధ హెూదాల్లో జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఇచ్చిన తీర్పుల్లో రాజ్యాంగం పట్ల గౌరవం, ప్రజల హక్కుల పరిరక్షణ, పారదర్శక పాలనపై నిబద్ధత స్పష్టంగా కనిపిస్తుందని న్యాయవాద వర్గాలు ఈ సందఠరేగా కొనియాడాయి. కొన్నేళ్ల పాటు నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ గా కూడా జస్టిస్ సుదర్శన్ రెడ్డి పనిచేశారు, సామాన్య ప్రజలకు న్యాయం అందించాలన్నలక్ష్యంతో ఆయన అనేక కార్యక్రమాలు నిర్వహించారు.



ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ప్రకటించడం తెలుగు ప్రజల, ముఖ్యంగా తెలంగాణ ప్రజల గౌరవాన్ని పెంచిందని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈమేరకు ఆయన జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. ఓటు చోరీకి పాల్పడి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన ఎన్డీఏ కూటమి ఒకవైపు, మహాత్ముడి సూార్తితో రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు పోరాడుతున్న ఇండియా కూటమి మరోవైపుగా రేవంత్ రెడ్డి అభివరి?ంచారు. రాజకీయాలకతీతంగా వ్యవసాయ కుటుంబంలో జన్మించిన తెలంగాణ బిడ్డ సుదర్శన్ రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించడం గర్వకారణమన్నారు. ఆయనను గెలిపించాల్సిన బాధ్యత ప్రతీ తెలుగువాడిపై ఉందని, పీవీ నర్సింహారావు తరువాత ఒక తెలుగువాడిని ఆ స్థాయిలో ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించడం గర్వకారణమని సీఎం అన్నారు.రాజకీయాలకతీతంగా మనం ఏకం కావాల్సిన సందఠమేన్నారు. తెలుగువాడికి దక్కిన గౌరవం ఉపరాష్ట్రపతి అభ్యర్థి ప్రకటనగా పేర్కొన్నారు. ఉభయ రాష్ట్రాల్లోని అన్ని పార్టీలకు తాను విజ్ఞప్తి చేస్తున్నానని, జస్టిస్ సుదర్శన్ రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. చంద్రబాబు నాయుడు, కేసీఆర్, పవన్ కళ్యాణ్, కమ్యూనిస్ట్ సోదరులు, ఉభయ రాష్ట్రాల బీజేపీ ఎంపీలు సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నట్లు సీఎం రేవంత్ పేర్కొన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డిని గెలిపించాల్సిన అవసరం ఇప్పుడు ఉందన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కాదని, ఆయన ఇండియా కూటమి ప్రతిపాదించిన న్యాయనిపుణులని చెప్పారు. ఆయనకు ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేదని, ఆయన ఇండిపెండెంట్ ఎక్స్పర్ట్ కమిటీ చైర్మన్ అని, 1991 లో ప్రధాని రేసులో ఉన్న పీవీ నరసింహారావు నంద్యాల ఎంపీగా పోటీ చేసినపుడు ఆనాడు ఎన్టీఆర్ ఆయనపై పోటీ పెట్టకుండా మద్దతు పలికడం ద్వారా రాజకీయ విజ్ఞతను ప్రదర్శించారని గుర్తు చేశారు. ఈనాడు ఒక తెలుగువాడు ఉపరాష్ట్రపతి అయ్యే అవకాశం వచ్చిన నేపథ్యంలో రాజకీయ పార్టీలు విజ్ఞత ప్రదర్శించాలని, మనమంతా ఏకమై ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు.

# రిషి సునాక్‌కు హత్య బెదిరింపులు.. యువకుడికి జైలు శిక్ష

**21 ఏళ్ల యువకుడికి 14 వారాల జైలు శిక్ష విధించిన కోర్టు**

**జాతి వివక్షతో కూడిన ఈ-మెయిళ్లు పంపిన వైనం**

**మద్యం మత్తులో పంపినట్లు నిందితుడి వాదన**

**రెండేళ్ల పాటు సునాక్‌ను సంప్రదించకుండా నిషేధాజ్ఞలు**

బ్రిటన్ మాజీ ప్రధానమంత్రి రిషి సునాక్‌కు జాతి వివక్షతో కూడిన హత్య బెదిరింపులు పంపిన కేసులో 21 ఏళ్ల యువకుడికి కోర్టు శిక్ష విధించింది. లియామ్ షా అనే ఆ యువకుడికి 14 వారాల జైలు శిక్షతో పాటు, రెండేళ్ల పాటు రిషి సునాక్‌ను సంప్రదించకుండా నిషేధాజ్ఞలు జారీ చేసింది. గత సంవత్సరం జూన్‌లో రిషి సునాక్ బ్రిటన్ ప్రధానిగా ఉన్నప్పుడు ఈ ఘటన జరిగింది. లియామ్ షా.. సునాక్ అధికారిక పార్లమెంటరీ ఈ-మెయిల్ చిరునామాకు రెండుసార్లు బెదిరింపు సందేశాలు పంపినట్లు క్రౌన్ ప్రాసిక్యూషన్ సర్వీస్ (సీపీఎస్) వెల్లడించింది. ఈ ఈ-మెయిళ్లను సునాక్ వ్యక్తిగత సహాయకుడు గమనించి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు, మొబైల్ ఫోన్ ఆధారంగా ఈ-మెయిల్‌ను ట్రేస్ చేశారు. నిందితుడు బిర్కెన్‌హెడ్‌లోని ఓ హాస్టల్‌లో ఉంటున్నట్లు గుర్తించి, 2024 సెప్టెంబర్ 3న అతడిని అరెస్ట్ చేశారు. విచారణలో, 'ఆ ఈ-మెయిల్ పంపిన విషయం నాకు గుర్తులేదు. బహుశా నేను మద్యం మత్తులో ఉండి ఉంటాను' అని షా చెప్పినట్లు అధికారులు తెలిపారు. అయితే, ఆ తర్వాత పోలీస్ స్టేషన్‌లో విచారణ సమయంలో అతను మౌనంగానే ఉన్నాడు. వర్‌పూల్ మేజిస్ట్రేట్ కోర్టులో గత నెలలో జరిగిన విచారణలో లియామ్ షా తన నేరాన్ని అంగీకరించాడు. దీంతో గత బుధవారం కోర్టు తీర్పు వెలువరించింది. 14 వారాల జైలు శిక్ష విధించినప్పటికీ, దానిని 12 నెలల పాటు సస్పెండ్ చేసింది. ఈ కాలంలో అతను కొన్ని కఠిన నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. 20 రోజుల పునరావాస కార్యక్రమంతో పాటు, ఆరు నెలల డ్రగ్ రిహాబిలిటేషన్ కోర్సును పూర్తి చేయాలని ఆదేశించింది. "ప్రజాప్రతినిధులను నేరుగా సంప్రదించే అవకాశం ప్రజాస్వామ్యానికి మూలస్తంభం. దానిని దుర్వినియోగం చేయడం ప్రజాస్వామ్య ప్రక్రియకు హానికరం" అని జిల్లా జడ్జి తిమోతీ బోస్వెల్ తీర్పు సందఠరేగా వ్యాఖ్యానించారు. జాతి వివక్ష దూషణలకు ఈ రోజుల్లో ఎక్కడా స్థానం లేదని సీపీఎస్ సీనియర్ క్రౌన్ ప్రాసిక్యూటర్ మాథ్యూ డిక్సన్ అన్నారు. "భావ ప్రకటనా స్వేఛను మేం గౌరవిస్తాం. కానీ ఈ కేసులో చేసిన వ్యాఖ్యలు సహనం యొక్క హద్దులు దాటి నేరపూరిత స్థాయికి చేరాయి" అని ఆయన స్పష్టం చేశారు.

# విజయవాడదుర్గమ్మ దసరా ఉత్సవాల షెడ్యూల్ విడు దల.

**విజయవాడ చీఫ్ బ్యూరో ఆగస్టు 19**

సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 దసరా ఉత్సవాలు.

11 రోజుల పాటు 11 అలంకారాలలో దర్శనమివ్వనున్న దుర్గమ్మ. దుర్గమ్మ దసరా ఉత్సవాల షెడ్యూల్ ను విడుదల చేసిన ఈవో శినా నాయక్, వైదిక కమిటీ సభ్యులు. దుర్గగుడి స్థానాచార్య శివప్రసాద్ శర్మ సెప్టెంబర్ 22 న బాలత్రిపుర సుందరి దేవి అలంకారంలో దర్శనమివ్వనున్న దుర్గమ్మ.23 న గాయత్రీ దేవి గా, 24 న అన్నపూరా?దేవి గా, 25 న కాత్యాయని దేవి గా 26 న మహాలక్ష్మి గా, 27న లలితా త్రిపుర సుందరి దేవి గా,28న మహాచండి దేవి గా, 29 న సరస్వతి దేవి గా, 30 న దుర్గాదేవి గా, 1న మహిషాసుర మర్దిని దేవిగా, 2 న రాజరాజేశ్వరి దేవి గా భక్తులకు దర్శనమివ్వనున్న దుర్గమ్మ.అక్టోబర్ 2 వ తేదీ 9:30 కు పూరా?హుతి తో ముగియనున్న దసరా ఉత్సవాలు.అదేరోజు సాయంత్రం 5 గంటలకు క ృష? నది లో హంస వాహన తెప్పోత్సవం..దుర్గగుడి ఈఓ శినా నాయక్‌సెప్టెంబర్ 22 నుండి ఇంద్రకీలాద్రి పై దేవి నవరాత్రులు.. ఈ సారి 11 రోజులు దసరా జరుగుతుంది.. సెప్టెంబర్ 29 వ తేదీ మూలనక్షత్రం రోజున మధ్యాహ్నం 3:30 నుండి 4:30 మధ్య సీఎం అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు..

# ఉత్తమ సేవలు అందించిన జిల్లా ఉపాధ్యాయురాలికి అవార్డు ప్రధానం.

**జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య.**




**మంచిర్యాల బ్యూరో ఆగస్టు 19, పల్లె వెలుగు** 2022, 2023 సంవత్సరాలలో ఉర్దూ ఉపాధ్యాయులుగా విశేష సేవలు అందించిన వారికి తెలంగాణ ఉర్దూ అకాడమీ ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయుల అవార్డులను అందించడం జరిగిందని, ఈ క్రమంలో జిల్లాలోని జన్నారం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న రజియా భాను అవార్డు పొందారని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 173 మంది ఉపాధ్యాయులు ఈ గౌరవాన్ని పొందారని, నిబద్ధతతో పని చేసి సేవలు అందించిన వారికి ప్రత్యేక గుర్తింపు ఇవ్వడం జరిగిందని తెలిపారు. హైదరాబాద్ లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎ. లక్ష్మణ్ కుమార్, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహిర్ బిన్ హందాన్ ల చేతుల మీదుగా ప్రశంసా పత్రం తో పాటు 25 వేల రూపాయల నగదు బహుమతి అందించారని తెలిపారు. రజియా భాను పాఠశాలలో నాణ్యమైన ఉర్దూ బోధనతో పాటు విద్యార్థుల భాష నైపుణ్యాలు, సాంస్కృతిక విలువలు పెంపొందించడంలో కీలక పాత్ర పోషించారని, పిల్లల సంరక్షణ కొరకు చైల్డ్ కేర్ కార్యక్రమాలు నిర్వహించి, తాత్కాలిక భవనాల స్థానంలో శాశ్వత భవనాల ఏర్పాటు, మౌలిక వసతుల కల్పనకు కృషి చేశారని తెలిపారు.

# షాద్ నగర్ లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా సంకల్ప్ ఆధ్వర్యంలో విద్యార్థినికి సైకిల్ బహుకరణ







**షాద్ నగర్ (ఆగస్టు 19): పల్లె వెలుగు దినపత్రిక :** షాద్ నగర్ లయన్స్ క్లబ్ అఫ్ సేవా సంకల్ప్ ప్రెసిడెంట్ లయన్ రవి కుమార్ ఆధ్వర్యంలో నేడు స్థానిక బుగ్గరెడ్డి ఫంక్షన్ హాల్ షాద్ నగర్ నందు రిజియన్ చేర్మెన్ ఏ.మనోహర్ రెడ్డి సహకారం తో డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ , షాద్ నగర్ గ్రంథాలయం చైర్మన్ లయన్ కొప్పుల మదన్ మోహన్ రెడ్డి సమక్షంలో విద్యార్థిని జాహ్నవి కి సైకిల్ పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ లయన్ రాజేందర్ రెడ్డి,లయన్ అశోక్, లయన్ సతీష్, లయన్ వెంకట్, గ్రంథాలయం వైస్ చైర్మన్ నక్క బాల్ రాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**రీజియన్ చైర్మన్ ఏ.మనోహర్ రెడ్డి గారికి ఘన సన్మానం** లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా సంకల్ప్ షాద్ నగర్ రీజియన్ చైర్మన్ ఏ.మనోహర్ రెడ్డి సేవలు ఇలాగే మరెందరికో ఉపయోగపడాలని,ఈ సందఠరేగా గ్రంథాలయ కమిటీ వైస్ చైర్మన్ నక్క బాల్ రాజ్ యాదవ్ శాలువాతో ఘనంగా సన్మానించారు.

# లిటిల్ రోబోస్ స్కూల్ పై చర్యలు తీసుకొని సీజ్ చేసి గుర్తింపు రద్దు చేయాలి.

**వి.జే.ఎస్, బీసీ.వి.ఎస్ విద్యార్థి సంఘాల డిమాండ్.**







**మంచిర్యాల బ్యూరో ఆగస్టు 19, పల్లె వెలుగు** మంచిర్యాల జిల్లా నస్పూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ సల్మాన్ పాష మాట్లాడుతూ...లిటిల్ రోబోస్ స్కూల్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జీవో ఎంఎస్ నెంబర్ 1 ప్రకారం కనీస సౌకర్యాలు లేకుండా ఫైర్, గ్రౌండు, గ్రిల్స్, ప్లే గ్రౌండ్ లేకుండా మెయిన్ రోడ్డుకు ఒక ఇంట్లో స్కూల్ ను నిర్వహిస్తున్నారు. అదే స్కూల్ లో టై, బెల్ట్, బుక్స్ స్టేషనరీ అమ్ముతూ విద్యను వ్యాపారం చేస్తూ అర్హత లేని ఉపాధ్యాయులతో విద్యాబోధన చేస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని వారు ఆరోపించారు. విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడం శోచనీయమని అన్నారు. ప్రభుత్వ నిబంధనలను త్రుంగలో తొక్కిన ఆ యొక్క స్కూల్ పై తక్షణమే అధికారులు స్పందించి ఆ యొక్క స్కూల్ పై చర్యలు తీసుకొని సీజ్ చేసి గుర్తింపు రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.లేని పక్షంలో రాబోయే రోజులలో ఆ యొక్క పాఠశాలను సీజ్ చేసే వరకు ఆందోళన కార్యక్రమాలు ఉద ృతం చేస్తామని, వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధు, శ్రవణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

# సంగీతంలో చిన్నబోయిన నారద తుంబూరులు.

**-హనుమ పరిపూర్ణ సంగీతం.**

**మంత్రాలయం ఆగష్టు19 పల్లె వెలుగు (ప్రతినిధి)** దేవలోకంలో సంగీత విద్వాంసులుగా తుంబుర నారదులు సుప్రసిద్ధులు. తుంబురుడివద్ద కళావతి అనేవీణ ఉండేది. నారదుడి వీణమహతి. ఇద్దరూ ముల్లోక సంచారం చేసేవారు. ఇంద్రాది దేవతలను తమ గానంతో, వీణానాదంతో అలరించేవారు. మహావిష?వును స్తుతిస్తూ కీర్తనలను గానం చేసేవారు. తమ గానానికి దేవతలు పొగుడుతూ ఉండటంతో ఇద్దరికీగర్వం పెరిగింది. ఎవరు గొప్ప అనేవిషయంలో ఇద్దరికీ స్పర్థలు కూడా మొదలు అయ్యాయి. ఎవరు గొప్పో సాక్షాత్తు మహా విష?వు వద్దే తేల్చుకోవాలనేపట్టుదలతో తుంబుర నారదులిద్దరూ నేరుగా వైకుంఠానికి వెళ్లారు. పోటాపోటీగా గానం చేశారు. నారదుడు తనకు ఎంతటి భక్తుడైనా, విష?వు మాత్రం తుంబురుడి గానానికి పరవశుడై, అతడిపై పొగడ్తల వర్షం కురిపించారు. నారదుడు చిన్నబోయాడు. సంగీతంలో విద్వత్తు సాధించడానికి ఏం చేయాలంటూ విష?వునే సలహా అడిగాడు.గానబంధు అనే గుడ్లగూబ వద్ద సంగీతం నేర్చుకోమని సూచించాడు విష?వు. 'గానబంధు' వద్ద సంగీతం నేర్చుకున్న నారదుడు సంగీత సమరానికి సిద్ధం కావాలంటూ తుంబురుడిని సవాలు చేసేందుకు అతడి నివాసానికి వెళ్లాడు. అక్కడ గాయపడ్డ స్త్రీలు విలపిస్తూ కనిపించారు. ఎవరు మీరని ప్రశ్నించాడు నారదుడు. 'నీ గానంతో గాయపడ్డ రాగాలం మేమంతా' అని బదులిచ్చారు వారు. ఇక్కడికెందుకొచ్చారు? అని ప్రశ్నించాడు నారదుడు. తుంబురుడు గానం చేస్తే స్వస్థత పొందుదామని వచ్చామని బదులిచ్చారు. ఆసమాధానంతో చిన్నబోయిన నారదుడు ఈసారి సంగీతం నేర్చుకోవడానికి శ్రీక ృష?డి పెద్ద భార్యరుక్మిణీని శరణువేడాడు. ఆమెశిక్షణలో సంగీతంలో అపారవిద్వత్తునుసాధించాడుఎవరు గొప్ప విద్వాంసులో సాక్షాత్తు మహావిష?వు వద్దే తేల్చుకుందామంటూ తుంబురుడిని సవాలు చేశాడు నారదుడు. ఇద్దరూ వైకుంఠానికి బయలుదేరారు. ఇద్దరి గానాన్నీ విష?మూర్తి సంత ృప్తిగా ఆలకించాడు. అయితే, ఎవరు గొప్పో తాను తేల్చలేనన్నాడు. ఈ విషయంలో తీర్పుచెప్పగల దిట్ట హనుమంతుడు ఒక్కడేనని చెప్పాడు. దీంతో దేవతల సమక్షంలో పోటీ ఏర్పాటుకు సిద్ధమైన తుంబుర నారదులిద్దరూ హనుమంతుని వద్దకువెళ్లారు హనుమంతుడు న్యాయనిరే?తగా రాగా, దేవతల సమక్షంలో పోటీ ఏర్పాటైంది. మొదట తుంబురుడు వీణ వాయిస్తూ గానం చేశాడు. తుంబురుడి సంగీతానికి దేవతలందరూ మంత్రముగ్ధులయ్యారు. లోకమంతా చేష్టలుడిగి సంగీతంలో లీనమైంది.



తుంబురుడు తన గానాన్ని ఆపిన తర్వాత నారదుడు ప్రారంభించాడు. మహతి వీణను మీటుతూ గానాన్ని సాగించాడు. నారదుడి గమకాల గారడీలకు ప్రక ృతిలో చలనం మొదలైంది. తుంబురుడి గానానికి గడ్డ కట్టిన సముద్రాలన్నీ తిరిగి ఊహించని కెరటాల హెూరుతో సహజత్వాన్ని సంతరించు కున్నాయి. నింగిలో నిలిచి పోయిన విహంగాలన్నీ స్వేఛగా ఎగరసాగాయి. ప్రక ృతిలో జీవకళ ఉట్టి పడసాగింది. దేవతలందరూ తన్మయత్వంతో తలలు ఊపసాగారు. నారదుడు తనగానాన్ని ముగించడంతో వారందరూ తేరుకున్నారు. హనుమంతుడి తీర్పు ఎలా ఉంటుందోనని ఆత్రంగా చూడసాగారు. 'ఇద్దరూ సమ ఉజ్జీలుగానేఉన్నారు. ఇంకో పరీక్ష పెడతాను. మీ వీణలు ఇలా ఇవ్వండి' అడిగాడు హనుమంతుడు. ఇద్దరూ తమ వీణలను అతడి చేతికి అందించారు. హనుమంతుడు రెండు వీణలనూ తీసుకుని, రెండింటిలోని చెరో మెట్టును ఊడదీసివారికి ఇచ్చాడు. 'ఇప్పుడు వీణ వాయిస్తూ గానం చేయండి' అన్నాడు. దీంతో తుంబుర నారదులు ఇద్దరూ అసహనానికి గురయ్యారు. వీణలో అన్ని మెట్లూ ఉంటేనే కదావాయించ గలం. చెరో మెట్టు తీసేసి ఇప్పుడు వాయించడం అంటేఎలా?' అని అడిగారు. హనుమంతుడు చిరునవ్వు నవ్వాడు. ఎదురుగా కనిపించిన ఒక వెదురు బొంగును తీసుకుని, దాన్ని చీల్చాడు. దానికి తీగలు తగిలించాడు. ఎలాంటి మెట్లులేని వీణను తయారు చేశాడు. ఇక దానిని వాయిస్తూ గానం చేయడం మొదలు పెట్టాడు. మంద్రంగా మొదలైన స్వరఝరి క్రమంగా ఉధ ృతి అందుకుంది. ఆగానానికి వైకుంఠం నుంచి మహావిష?వే పరుగున అక్కడికి వచ్చినా, అతడి రాకను గుర్తించ లేనంతగా అక్కడి దేవతలు అందరూ తన్మయులు అయ్యారు. హనుమంతుడు తన గానాన్ని ముగించిన తర్వాత తుంబుర నారదులు ఇద్దరూ సంగీతంలో తమ విద్వత్తు ఇంకాపరిపూర?ం కాదని అంగీకరించారు. హనుమద్గానంతో తమకళ్లు తెరుచుకున్నాయని అన్నారు. వారి మాటలతో బాహ్య స్ప ృహలోకి వచ్చిన దేవతలు అక్కడకొచ్చినమహావిష?వును గమనించారు. ఆయన అభిప్రాయం కోరారు.తుంబుర నారదులిద్దరూ తన భక్తులే అయిన ఇద్దరిలోనూ ఇంకా అహం పూర్తిగానశించ లేదని, అందుకేవారు తమ విద్యలో ఇంకా పరిపూర?త సాధించలేక పోయారని, అహాన్ని వీడటం వల్లనే హనుమంతుడు పరిపూర?త సాధించాడని వివరించాడు విష?వు. నీతి: అహం ఉన్నంత కాలం ఏవిద్యలోనూ పరిపూర?త లభించదు. అహం విడనాడి తేనే పరిపూర?త సాధ్యం.

# శరీరం కేవలం గూడు.

**అదిఆత్మకుఆవాసంమాత్రమే!**

**-మనజీవితాన్ని దేవునికి ఎలా సమర్పించాలి**

**మంత్రాలయం ఆగష్టు19 పల్లె వెలుగు** మానవజన్మ కర్మబద్ధం. కనుక ప్రపంచంలో కర్మ నిష'తో ఉండాలి. కానీ అంతరంగంలో బ్రహ్మనిష'లో ఉండాలి. ఇదే మానవ జన్మకున్న విశిష్టత. సమ్యక్ ద ృష్టితో ప్రాపంచిక కర్తవ్యాలు నిర్వర్తించాలి. మేను మాత్రమే నేను కాదు. ఉన్నది ఒక్క నేనే. మూడు అవస్థలలో వున్న నేను అనే చైతన్యమే. హ ృదయం వెన్నవలె ఉండాలి. కాఠిన్యంతో కాకుండా. కారుణ్య హ ృదయంతో ప్రపంచంలో సంచరించాలి. సిద్ధాంత రాద్ధాంతాలు, వాదోపవాదాలు లేకుండా మనీషతో వుండాలి. మనీష అంటే స్థిరప్రజ్ఞ, స్థిమిత బుద్ధి. ఇది కాదు,ఇది కాదంటూ మనసును ఖాళీ చేసుకుంటూ పూర? చైతన్యంతోప్రవర్తించాలి. శాస్త్రాధ్యయనం మనసును పరిమళ భరితం చేసి, స్వాదువుగా తీర్చిదిద్దు కోవాలి. జడాత్మక దేహం అనుభవించే ఏవికారమూ నీది కాదు. ఎరుకతో ఉండాలి. దేనికీ అంటక, దేనినీ అంటించు కొనక కాంతి కటకం వలె, తామరపత్రం మీద నీటి బిందువువలె, తెరమీద బొమ్మవలె ఉండాలి. అంతా బ్రహ్మమే అనుకో గలగటమే అసలైన ముక్తి. దైవం మనతో కలవడానికి ఎప్పుడూ త్వర పడుతూ ఉంటాడు. ఇప్పుడే దైవ నామస్మరణ మొదలు పెడితే దైవం మన పక్కనే ఉంటాడు. ఇందులో ఎలాంటి సందేహమే లేదు. దైవనామ స్మరణే ఆధ్యాత్మికమైన జీవితానికి అపార ఆనందం కలిగిస్తుంది.

# ప్రతి పౌరుడు భారత రాజ్యాంగ చట్టాలను అనుసరించాలి





## ఎన్ హెచ్ ఆర్ సి. యాదాద్రి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం

## హాజరైన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య

## జిల్లా ఉపాధ్యక్షులుగా భూక్య రవీందర్, ప్రధాన కార్యదర్శిగా మందుల శ్రీకాంత్ నియామకం

**యాదగిరిగుట్ట టౌన్: ఆగస్టు 19( పల్లె వెలుగు** జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ముఖ్య నాయకుల సమావేశం జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల బిక్షపతి అధ్యక్షతన యాదగిరిగుట్టలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య హాజరై సంస్థ బలోపేతంపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ చట్టాలను అనుసరించి ప్రతి పౌరుడు తమ హక్కులను, బాధ్యతలను తెలుసుకోవాలని అవినీతి రహిత సమాజం కోసం క ృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కుల, మతాలకు అతీతంగా పరిపాలన సాగాలని కమ్యూనిటీల పేరుతో ఏర్పడిన విద్యావ్యవస్థలను రద్దు చేయాలని కామన్ విద్యా విధానం రూపొందించి వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్స్ అమలు చేసి న్యాయం చేయాలని ఆయన సూచించారు. దేశ సంపదను, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసే అవినీతి, అక్రమార్కులను కఠినంగా శిక్షించే చట్టాలు రావాలని ఫాస్ట్ ట్రాక్ కోర్టులు నిర్వహించాలని ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. అవినీతి అక్రమార్కులను సమాజంలో దోషులుగా చూపించే బాధ్యతను జాతీయ మానవ హక్కుల కమిటీ తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం జిల్లా కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. పలువురికి నియామకాలు అందించారు.

**జిల్లా ఉపాధ్యక్షులుగా: భూక్య రవీందర్ (తుర్కపల్లి)**

**జిల్లా ప్రధాన కార్యదర్శిగా: మందుల శ్రీకాంత్ (అడ్డగూడూరు) జిల్లా సంయుక్త కార్యదర్శి: శ్రావణ్**

**సోషల్ మీడియా కన్వీనర్ గా: లక్ష్మణ్** తదితరులకు నియామక పత్రాలు అందించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ మాపై ఎంతో బాధ్యతతో తమకు ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్యకు, రాష్ట్ర నాయకులకు క ృతజ్ఞతలు చెప్పారు. రాష్ట్ర, జిల్లా కమిటీల ఆదేశాల మేరకు పని చేస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కిషోర్, యాదాద్రి జిల్లా నాయకులు నాగిరెడ్డి, కురిమేటి రాజకుమార్, విజయ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై రాంచందర్ రావు సంచలన వ్యాఖ్యలు



కాంగ్రెస్ ప్రభుత్వం ) ఉద్యోగులను సైతం మోసం చేస్తోందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆరోపించారు. రాబోయే ఏ ఎన్నికలు అయినా బీజేపీ అభ్యర్థులే గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఇవాళ(మంగళవారం) వికారాబాద్ జిల్లాలో పర్యటించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాత మొదటి సారి వికారాబాద్ జిల్లాకు రాంచందర్ రావు వచ్చారు. జిల్లా పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రాంచందర్ రావుకు ఘనస్వాగతం పలికారు. ఆయనను గజమాలతో సన్మానించారు బీజేపీ శ్రేణులు. తేజ ఫంక్షన్ హాల్లో కార్యకర్తల సమావేశంలో పాల్గొని రాంచందర్ రావు ప్రసంగించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు ప్రజలను మోసం చేశాయని రాంచందర్ రావు ధ్వజమెత్తారు. ప్రత్యామ్నాయంగా తెలంగాణలోని ప్రజలు నమ్మకంతో బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగినా బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జోస్యం చెప్పారు రాంచందర్ రావు. రైతు బంధు నిధులు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్షలాది మంది రైతులకు ఏ ఒక్కసారి ఆపకుండా పీఎం కిసాన్ యోజన నిధులు జమ చేస్తున్నారని స్పష్టం చేశారు. రిటైర్‌మెంట్ డబ్బులు కూడా ఇవ్వకుండా ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు, ఉద్యోగులు నేడు బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పుకొచ్చారు. దేశవ్యాప్తంగా నరేంద్ర మోదీ పాలన వైపు చూస్తున్నారని వెల్లడించారు. కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని రాంచందర్ రావు దిశానిర్దేశం చేశారు.

## కేంద్రమంత్రి జేపీ నడ్డాను కలిసిన కాంగ్రెస్ ఎంపీలు.. ఎందుకంటే..




కేంద్ర ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డాను) తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు ఇవాళ(మంగళవారం) ఢిల్లీలో కలిశారు. కాంగ్రెస్ ఎంపీల ఫోరమ్ చైర్మన్ మల్లు రవి ఆధ్వర్యంలో జేపీ నడ్డాను ఎంపీలు కలిశారు. ఈ వారంలో 62 వేల మెట్రిక్ టన్నులు యూరియా రాష్ట్రానికి ఇస్తానని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. 14వేల మెట్రిక్ టన్నులు ఇప్పటికే తెలంగాణ రాష్ట్రానికి పంపినట్లు జేపీ నడ్డా చెప్పారు. ఒకటి రెండు రోజుల్లో రాష్ట్రానికి 14వేలు మెట్రిక్ టన్నులు యూరియా వస్తుందని కేంద్ర మంత్రి జేపీ నడ్డా స్పష్టం చేశారు.



**వారం రోజుల్లో 48 వేల మెట్రిక్ టన్నులు యూరియా: ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి** వారం రోజుల్లో 48 వేల మెట్రిక్ టన్నుల యూరియా ఇస్తామని కేంద్రమంత్రి జేపీ నడ్డా అన్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. వారం రోజులుగా యూరియా కోసం ఎంపీలు అంతా పోరాడుతున్నామని చెప్పుకొచ్చారు. పార్లమెంట్‌లో వాయిదా తీర్మానం కూడా ప్రతిపాదించామని అన్నారు. యూరియా కోసం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నేరుగా కేంద్రమంత్రి జేపీ నడ్డాను కలిశారని వివరించారు. ఎంపీలం పలుమార్లు మంత్రి నడ్డాను కలిశామని గుర్తుచేశారు. తాము పలుమార్లు మంత్రిని కలవడంతోనే యూరియా ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## హౌసింగ్ స్కీమ్‌లో అవినీతి.. మంత్రి ఉత్తమ్ చర్యలు



హుజుర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని జానపహాడ్ గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల చెల్లింపులో జరిగిన అవకతవకలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి (%వీఱఅఱర్వతీ ఖఘఎ ఖబమ్ఖితీ =వఎఎఎ%) సీరియస్‌గా స్పందించారు. అవకతవకల విషయం తన ద ృష్టికి వచ్చిన వెంటనే సదరు కార్యదర్శి వెంకటయ్యను సస్పెండ్ చేయడంతో పాటు ఏసీబీ కేసు నమోదు చేయాలంటూ జిల్లా కలెక్టర్‌ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. తక్షణమే రంగంలోకి దిగిన జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్ సదరు కార్యదర్శి వెంకటయ్యను సస్పెండ్ చేయడంతో పాటు ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు. ఒకటి, రెండు రోజుల్లో వెంకటయ్య అరెస్ట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.

## బార్ లైసెన్స్ దరఖాస్తుదారులకు శుభవార్త.. లైసెన్స్ రుసుములో భారీ తగ్గింపు..




బార్ లైసెన్స్ దరఖాస్తుదారులకు శుభవార్త. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన నూతన బార్ పాలసీ ప్రకారం లైసెన్స్ ఫీజు భారీగా తగ్గనుంది (%ధ్ఖితీ శ్రీఱఎవఅంవ ఖీవవ%). లైసెన్స్ ఫీజును తగ్గించడంతో పాటు ఫీజును వాయిదాల పద్ధతిలో చెల్లించే అవకాశం కూడా కల్పించనుంది. ఈ పాలసీ బార్ లైసెన్సీలకు లాభదాయకంగా మారనుందని ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. గతంలో బార్ లైసెన్స్ దారులు ఫీజు మొత్తాన్ని ఒకేసారి చెల్లించాల్సి వచ్చేది. బార్ లైసెన్స్ ఫీజు తగ్గింపుతో ఎక్కువ దరఖాస్తులు వచ్చే అవకాశం ఉంది (%ూా చీవఎం). కడపలో బార్ లైసెన్స్ ఫీజు గతంలో రూ. 1.97 కోట్లు ఉండగా, ఇప్పుడు దానిని రూ. 55 లక్షలకు తగ్గించారు. అదేవిధంగా అనంతపురంలో లైసెన్స్ ఫీజు రూ. 1.79 కోట్ల నుంచి రూ. 55 లక్షలకు తగ్గించారు. తిరుపతిలో రూ. 1.72 కోట్ల నుంచి రూ. 55 లక్షలకు, ఒంగోలులో రూ. 1.4 కోట్ల నుంచి రూ. 55 లక్షలకు తగ్గించినట్లు వెల్లడి ఎక్సైజ్ కమిషనర్ వెల్లడించారు. లైసెన్స్ దారులు ఫీజును ఆరు వాయిదాల్లో చెల్లించే సదుపాయం ఉంది. కొత్త బార్ విధానంలో దరఖాస్తు రుసుమును రూ. 5 లక్షలకు తగ్గించారు. రాష్ట్రం అంతటా ఒకే తరహాలో దరఖాస్తు రుసుమును రూ. 5 లక్షలగా నిర్ధారించారు. ఆరోగ్యకరమైన పోటీని ప్రోత్సహించడానికి బార్ లైసెన్సులను బహిరంగ లాటరీ ద్వారా కేటాయిస్తామని వెల్లడించారు. కొత్త దరఖాస్తుదారులను నూతన బార్ పాలసీ ఆకట్టుకుంటుందని అంచనా వేస్తున్నారు.

## సుదర్శన్ రెడ్డి అభ్యర్థిత్వం.. తెలుగు ప్రజలకు గర్వకారణం

ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి (%జీబర్ఱఎవ ాబఝతీంష్త్రుఅ =వఎఎఎ%) పేరు ప్రకటించడం తెలుగు ప్రజలకు గర్వకారణమని కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల (%ూ ాష్త్రుతీఎఱశ్రీఖ%) పేర్కొన్నారు. పార్టీలు, రాజకీయాలను పక్కన పెట్టి న్యాయ నిపుణుడికి ఇండియా కూటమి అవకాశం ఇవ్వడం హర్షణీయమని వ్యాఖ్యానించారు. సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన వ్యక్తి సుదర్శన్ రెడ్డి అని కొనియాడారు. దేశంలో ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతున్న ఈ సమయంలో సుదర్శన్ రెడ్డి లాంటి న్యాయరంగ నిపుణులు ఉప రాష్ట్రపతి పదవిలో ఉంటేనే%ా%రాజ్యాంగం పరిరక్షించబడుతుందని ఇండియా కూటమి బలంగా నమ్ముతుందని ఉదాటించారు వైఎస్ షర్మిల. ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి ప్రకటన తెలుగు వారికి దక్కిన గౌరవమని నొక్కిచెప్పారు. రాజకీయాలకు అతీతంగా తెలుగు రాష్ట్రాల ప్రజాప్రతినిధులు ఏకం కావాల్సిన సందరరే ఇదని తెలిపారు. తెలుగు బిడ్డకు దక్కిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనే సమయం ఇదని చెప్పుకొచ్చారు. సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సభ్యుడు కాదని... ఆయనకు ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేదని స్పష్టం చేశారు. ఆయన ఇండిపెండెంట్ ఎక్స్‌పర్ట్ కమిటీ చైర్మన్ అని వెల్లడించారు. సుదర్శన్ రెడ్డిని తెలుగు బిడ్డగా పరిగనణలోకి తీసుకుని, న్యాయరంగంలో ఆయన చేసిన విశేష సేవలను గుర్తు చేసుకుంటూ, రాజకీయాలు ఆపాదించకుండా తెలుగుదేశం, జనసేన, వైసీపీ, బీఆర్ఎస్ పార్టీలు సంపూర? మద్దతు ఇవ్వాలని కోరారు. సుదర్శన్ రెడ్డి అభ్యర్థిత్వం కోసం ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సహకరించాలని వైఎస్ షర్మిల విజ్ఞప్తి చేశారు.



## మిగ్-21 విమానాలకు వీడ్కోలు... ఛండీగఢ్ లో చివరి ల్యాండింగ్!

**భారత వాయుసేనలో ఒక శకం ముగింపు.. చివరిసారిగా గాల్లోకి మిగ్-21**

**సెప్టెంబర్ 19న చండీగఢ్‌లో చివరి ల్యాండింగ్**

**1971 యుద్ధంలో కీలక పాత్ర పోషించిన యుద్ధ విమానం**

**ప్రమాదాల కారణంగా 'ఫ్లయింగ్ కాఫిన్' అనే అపవాదు**

**తేజస్ విమానాల ఆలస్యంతోనే సేవల కొనసాగింపు**




భారత వాయుసేన చరిత్రలో చెరగని ముద్ర వేసిన మిగ్-21 యుద్ధ విమానాల ప్రస్థానం ముగింపు దశకు చేరుకుంది. ఆరు దశాబ్దాల పాటు దేశానికి సేవలందించిన ఈ తొలి సూపర్ సోనిక్ ఫైటర్ జెట్, సెప్టెంబర్ 19న చండీగఢ్ ఎయిర్‌బేస్‌లో తన చివరి ల్యాండింగ్ చేయనుంది. 1963లో వాయుసేనలో చేరిన ఈ విమానం, తన వేగం, చురుకుదనంతో ఒకప్పుడు ఆకాశంలో రారాజుగా వెలిగింది.

**యుద్ధ క్షేత్రంలో అసమాన ధీరుడు** 1971 భారత్-పాక్ యుద్ధంలో మిగ్-21 విమానాలు కీలక పాత్ర పోషించాయి. ఆ యుద్ధంలో పాల్గొన్న ఎయిర్ మార్షల్ (రిటైర్డ్) ప ృథ్వీ సింగ్ బ్రార్ తన అనుభవాలను గుర్తుచేసుకున్నారు. పాకిస్థాన్‌లోని ఎయిర్‌బేస్‌పై రెండు 500 కేజీల బాంబులు జారవిడిచి, శత్రువులకు చెందిన నాలుగు ఎఫ్-86 సాబ్రే జెట్‌ల నుంచి చాకచక్యంగా తప్పించుకున్నానని ఆయన తెలిపారు. "మ ృత్యువుకు క్షణాల దూరంలో ఉన్నాననిపించింది. కానీ మిగ్-21 వేగం, నా శిక్షణ నన్ను కాపాడాయి" అని బ్రార్ వివరించారు. 2019లో వింగ్ కమాండర్ అభినందన్ వర్ధమాన్ నడిపిన మిగ్-21 బైసన్, పాకిస్థాన్‌కు చెందిన ఆధునిక ఎఫ్-16 విమానాన్ని కూల్చివేసిందని భారత్ ప్రకటించగా, పాకిస్థాన్ ఈ వాదనను ఖండించింది.

**విజయాలతో పాటు వివాదాలు** ఎన్నో విజయాలను అందించిన మిగ్-21 విమానాలకు ప్రమాదాల రూపంలో తీవ్ర అపవాదు కూడా ఉంది. తరచూ ప్రమాదాలకు గురవుతుండటంతో మీడియా దీనికి 'ఫ్లయింగ్ కాఫిన్' (ఎగిరే శవపేటిక), 'విడో మేకర్' అని పేర్లు పెట్టింది. వివిధ మిగ్ వేరియంట్ల ప్రమాదాల్లో ఇప్పటివరకు 200 మందికి పైగా పైలట్లు ప్రాణాలు కోల్పోయారు. అయితే, ఈ పేరును పైలట్లు ఎన్నడూ అంగీకరించలేదని బ్రార్ స్పష్టం చేశారు. "ఈ పేరు మీడియా స ృష్టించింది. అమెరికా, యూరప్ వాయుసేనలతో పోలిస్తే మన ప్రమాదాల రేటు ఎప్పుడూ ఎక్కువగా లేదు" అని ఆయన అన్నారు.

**రిటైర్మెంట్‌కు కారణాలు** వాస్తవానికి ఈ విమానాలను 2022 నాటికే సేవ నుంచి తప్పించాల్సి ఉన్నా, దేశీయంగా తయారవుతున్న తేజస్ తేలికపాటి యుద్ధ విమానాల ప్రాజెక్టు ఆలస్యం కావడంతో వీటి సేవలను కొనసాగించారు. "ప్రతి విమానానికి ఒక సేవా కాలం ఉంటుంది. మిగ్-21 ఇప్పటికే ఆ గడువును మించి పనిచేసింది" అని బ్రార్ పేర్కొన్నారు. 2017 నుంచి దశలవారీగా మిగ్-21 స్క్వాడ్రన్లను తొలగిస్తూ వస్తున్న వాయుసేన, ఇప్పుడు ఈ ప్రక్రియను పూర్తి చేయనుంది. సోవియట్ యూనియన్‌కు చెందిన ఈ విమానాలను భారత్‌లో హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (%నూూ%) 1,200కు పైగా సమీకరించింది. మిగ్-21 వీడ్కోలుతో భారత వాయుసేన చరిత్రలో ఒక సువర? అధ్యాయం ముగిసినట్టే.

## రూ.50 వేలు తీసుకుంటూ దొరికిపోయిన మహిళా తహసీల్దార్

**రంగారెడ్డి జిల్లా ఆమనగల్‌లో ఏసీబీ దాడులు**

**రూ.50 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ తహసీల్దార్ లలిత**

**తహసీల్దార్‌తో పాటు మండల సర్వేయర్ రవి కూడా అరెస్ట్**

**భూమి రికార్డుల సవరణకు రూ.లక్ష డిమాండ్ చేసిన అధికారులు**

**ఇప్పటికే రూ.50 వేలు వసూలు చేసి, రెండో విడత తీసుకుంటూ దొరికిపోయిన వైనం**

**లంచం అడిగితే 1064కు కాల్ చేయాలని ప్రజలకు ఏసీబీ సూచన**




రెవెన్యూ కార్యాలయాల్లో లంచగొండితనం ఆగడం లేదు. తాజాగా రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలంలో ఒక మహిళా తహసీల్దార్, సర్వేయర్ లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. భూమి రికార్డుల సవరణ కోసం ఓ వ్యక్తి నుంచి రూ.50,000 తీసుకుంటుండగా అధికారులు వారిని అదుపులోకి తీసుకున్నారు. ఆమనగల్ మండలానికి చెందిన ఓ వ్యక్తి తన అమ్మమ్మ పేరు మీద ఉన్న భూమిని రిజిస్ట్రేషన్ చేయించడానికి, రికార్డులలోని తప్పులను సరిచేయడానికి స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని ఆశ్రయించారు. ఈ పని పూర్తి చేయడానికి తహసీల్దార్ చింతకింది లలిత, మండల సర్వేయర్ కోట రవి కలిసి బాధితుడి నుంచి రూ.1,00,000 లంచం డిమాండ్ చేశారు. ఇప్పటికే వారి ఒత్తిడితో బాధితుడు రూ.50,000 చెల్లించారు. మిగిలిన రూ.50,000 కోసం వారు వేధిస్తుండటంతో, బాధితుడు ఏసీబీని ఆశ్రయించారు. పక్కా ప్రణాళికతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు.. మంగళవారం తహసీల్దార్, సర్వేయర్ మిగిలిన రూ.50,000 లంచం తీసుకుంటుండగా వారిని పట్టుకున్నారు.

**లంచం అడిగితే ఫిర్యాదు చేయండి: ఏసీబీ** ఏసీబీ అధికారులు ప్రజలకు కీలక సూచన చేశారు. ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా లంచం డిమాండ్ చేస్తే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. టోల్ ఫ్రీ నెంబర్ 1064కు కాల్ చేసి లేదా వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ (%ఐవశ్రీఖఅష్త్రుఖఝ ాజదీ%), ఎక్స్ (ఏ%ఐవశ్రీఖఅష్త్రుఖఝాజదీ%) వంటి సామాజిక మాధ్యమాల ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఫిర్యాదుదారుల వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.

## నిజామాబాద్‌లో గూఢచారి పావురం కలకలం.. అదుపులోకి తీసుకున్న పోలీసులు


**నిజామాబాద్ జిల్లా బోధన్‌లో పావురం కలకలం**

**బాలుడికి అనుమానాస్పదంగా దొరికిన పక్షి**

**పావురం కాలికి కోడ్ రింగ్, రెక్కలపై అక్షరాలు**

**గూఢచారి పావురంగా అనుమానిస్తున్న గ్రామస్తులు**

**పావురాన్ని స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు**




నిజామాబాద్ జిల్లాలోని బోధన్ మండలంలో ఒక పావురం తీవ్ర కలకలం రేపింది. ఆ పావురం కాలికి ఒక కోడ్ రింగ్ ఉండటం, దాని రెక్కలపై కొన్ని సంకేత అక్షరాలు రాసి ఉండటంతో అది గూఢచర్యానికి ఉపయోగించే పావురమనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. బోధన్ మండలం, భవానిపేట గ్రామంలో ఒక మైనర్ బాలుడికి ఈ పావురం అనుమానాస్పద స్థితిలో కనిపించింది. దానిని పట్టుకుని పరిశీలించగా, దాని కాలికి ఒక రింగ్, రెక్కల కింద కొన్ని అక్షరాలు ఉండటాన్ని గమనించాడు. వెంటనే ఈ విషయాన్ని గ్రామస్తుల ద ృష్టికి తీసుకువెళ్ళాడు. పావురాన్ని చూసిన గ్రామస్తులు అది సాధారణ పావురం కాదని, గూఢచర్యం కోసం వాడే పక్షి కావచ్చని అనుమానించారు. గ్రామస్తులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటీన గ్రామానికి చేరుకున్న పోలీసులు పావురాన్ని పరిశీలించారు. కాలికి రింగ్, రెక్కలపై అక్షరాలు ఉండటాన్ని గుర్తించారు. ఆ పావురాన్ని తమ అదుపులోకి తీసుకున్నారు. ఈ పావురం ఎక్కడి నుంచి వచ్చింది? దాని కాలికి ఉన్న రింగ్‌లోని కోడ్, రెక్కలపై ఉన్న అక్షరాల అర్థం ఏమిటనే కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

పల్లె వెలుగు

బుధవారం 20-08 -2025

# ఏపీలో ప్రపంచ సుందరీమణుల సందడి

గుడ్లవల్లేరు మండలం డోకిపర్రులో ప్రపంచ సుందరీమణులు ఇవాళ(మంగళవారం) సందడి చేశారు. తెలుగు సంప్రదాయ వస్త్రధారణలో గ్రామంలో మిస్ వరల్డ్ ఓపల్ సుచాత చువాంగ్ శ్రీ (%వీఅంం ఔశీతీశ్రీస రాజుఖ్శ్రీ రాబఎ్ష్టఖ్ఘ జష్త్రబఖుఅస్త్ర%), మిస్ ఆసియా క ృషా? గ్రావిడెజ్ (%వీఅంం ~ాంఖు ఖతీఅంష్త్రఖు +తీుజఅఎయి%) పర్యటించారు. డోకిపర్రు మహాక్షేత్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామిని సుందరీమణులు దర్శించుకున్నారు. మంగళ హారతులు ఇచ్చి కుంకుమ బొట్లు పెడుతూ గ్రామస్తులు సుందరీమణులకు స్వాగతం పలికారు. దేవస్థాన ప్రాంగణంలో భారతదేశ సాంప్రదాయ కూచిపూడి, భరతనాట్య ప్రదర్శనలు చూసి సుందరీమణులు మురిసిపోయారు.

**సుధారెడ్డి సేవా కార్యక్రమాలు ఆదర్శం: ఓపల్ సుచాత చువాంగ్ శ్రీ** మరోవైపు.. క ృషా? జిల్లా డోకిపర్రు గ్రామంలో సుధారెడ్డి ఫౌండేషన్ %--% మెయిల్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ సెంటర్‌ను మిస్ వరల్డ్ ఓపల్ సుచాత చువాంగ్ శ్రీ, మిస్ ఆసియా క ృషా? గ్రావిడెజ్, సుధారెడ్డి ఫౌండేషన్ అధినేత సుధారెడ్డి ప్రారంభించారు. ముఖ్యఅతిథులుగా మిస్ వరల్డ్ ఓపల్ సుచాత చువాంగ్ శ్రీ, మిస్ ఆసియా క ృషా? గ్రావిడెజ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందరరేగా ఓపల్ సుచాత చువాంగ్ శ్రీ మీడియాతో మాట్లాడారు. గ్రామీణ మహిళల ఆరోగ్య రక్షణ కోసం సుధారెడ్డి చేస్తున్న కార్యక్రమం అభినందనీయమని ప్రశంసించారు. పేద మహిళలకు ఆరోగ్యాన్ని సంరక్షించే కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు. మిస్ వరల్డ్ గ్లోబల్ అంబాసిడర్ సుధారెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలు తమలాంటి వారికి ఆదర్శనీయమని కొనియాడారు. గ్రామీణ మహిళలు తప్పనిసరిగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఓపల్ సుచాత చువాంగ్ శ్రీ సూచించారు. 16 ఏళ్లకే తాను బ్రెస్ట్ క్యాన్సర్ బారిన పడ్డానని ఓపల్ సుచాత చువాంగ్ శ్రీ తెలిపారు. అవగాహనతో తొలి దశలోనే వైద్యం తీసుకున్నానని దానితో బ్రెస్ట్ క్యాన్సర్‌ను జయించానని ఉదాహరించారు. మహిళల్లో ఎక్కువగా బ్రెస్ట్ క్యాన్సర్ మరణాలు సంభవిస్తున్నాయని చెప్పుకొచ్చారు. తొలి దశలోనే గుర్తిస్తే ఈ వ్యాధి నుంచి బయటపడొచ్చని తెలిపారు. బ్రెస్ట్ క్యాన్సర్ ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు వస్తుందని సుధారెడ్డి ద్వారా తెలుసుకున్నానని అన్నారు.



ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనటం సంతోషంగా ఉందని వెల్లడించారు. తొలి దశలోనే బ్రెస్ట్ క్యాన్సర్ వ్యాధిని గుర్తించి తగ్గించుకోవచ్చని ఓపల్ సుచాత చువాంగ్ శ్రీ పేర్కొన్నారు.

**మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం అభివ ృద్ధి: కృషా? గ్రావిడెజ్** మహిళలు ఆరోగ్యంగా, బలంగా ఉంటేనే సమాజం అభివ ృద్ధి చెందుతుందని మిస్ ఆసియా క ృషా? గ్రావిడెజ్ తెలిపారు. క్యాన్సర్ మహమ్మారిని తరిమికొట్టేందుకు ముమ్ముందు మరిన్ని అవగాహన కార్యక్రమాలు చేపడతామని క ృషా? గ్రావిడెజ్ చెప్పుకొచ్చారు. ఇటువంటి మంచి కార్యక్రమాల్లో పాల్గొనటం సంతోషంగా ఉందని తెలిపారు. మహిళల్లో ఎక్కువగా వచ్చే బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహనతో పాటు తొలి దశలోనే చికిత్స అవసరమని చెప్పుకొచ్చారు. %వా=% ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు మెడికల్ సపోర్ట్ ఉండటం చాలా గ్రేట్ అని క ృషా? గ్రావిడెజ్ పేర్కొన్నారు.

**ఈ భూమిలో ఏదో మహత్యం: సుధారెడ్డి** సుధారెడ్డి ఫౌండేషన్ %--% మెయిల్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తున్నామని సుధారెడ్డి ఫౌండేషన్ అధినేత సుధారెడ్డి తెలిపారు. మహిళల్లో క్యాన్సర్ మరణాల పెరుగుతున్న కారణంగా తొలిదశగా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఈ భూమిలో ఏదో మహత్యం ఉందని.. అందుకే ప్రపంచ సుందరి వచ్చి మన మధ్యలో కూర్చొన్నారని తెలిపారు. తాము హైదరాబాద్‌లో ఉన్న తమ మనస్సు అంతా ఇక్కడే ఉంటుందని వెల్లడించారు. ఇక్కడ త్వరలో హాస్పిటల్ కట్టబోతున్నామని చెప్పుకొచ్చారు. ఈ గ్రామానికి అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నామని వివరించారు కింద గుడ్లవల్లేరు మండలాన్ని దత్తత తీసుకున్నామని ఉదాహరించారు. గ్రామంలో ప్రజలు చిన్న చిన్న ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని తెలిపారు. వారికి చిన్న సహాయం అందిస్తే తిరిగి వారు కోలుకుంటారని అన్నారు. తాము గ్రామ ప్రజల రుణం తీర్చుకుంటున్నామని సుధారెడ్డి తెలిపారు. బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన కలిగించేలా పింక్ పవర్ రన్ 2.0 ఈవెంట్ కార్యక్రమాన్ని ఆగస్టు 28వ తేదీన హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహిస్తామని సుధారెడ్డి పేర్కొన్నారు.

## ఎన్ హెచ్ ఆర్ సి. దుగ్గొండి మండల అధ్యక్షులుగా బొమ్మగాని వెంకటేశ్వర్లు

**నియామక పత్రం అందించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య**

**-వరంగల్ జిల్లా అధ్యక్షులు మేరుగు రాంబాబు**



దుగ్గొండి : ఆగస్టు 19 ( నంది పత్రిక )జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య దుగ్గొండి మండల అధ్యక్షులుగా పొనకల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బొమ్మగాని వెంకటేశ్వర్లను నియమించి నియమక పత్రం అందజేశారని జిల్లా అధ్యక్షులు మేరుగు రాంబాబు తెలిపారు. పేద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఏర్పడిన జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర జిల్లా కమిటీల ఆదేశాల మేరకు పనిచేయాలని ఆయన సూచించారు. ఈ సందరరేగా దుగ్గొండి మండల అధ్యక్షులుగా ఎన్నికైన బొమ్మగాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీకాంత్, నెహ్రూ నాయక్, వరంగల్ జిల్లా అధ్యక్షులు మేరుగు రాంబాబుకు, గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ కిషోర్ తదితరులకు క ృతజ్ఞతలు తెలిపారు. తనకిచ్చిన ఈ పదవిని నీతి నిజాయితీతో నిర్వహిస్తానని మండలంలో సంస్థ బలోపేతం కోసం క ృషి చేస్తానని ఆయన తెలిపారు. బొమ్మగాని వెంకటేశ్వర్లు నియామకంతో దుగ్గొండి మండల ప్రజలు, విద్యావంతులు, మేధావులు అభినందించి హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కేజీహెచ్‌లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**సీఎస్ఆర్ బ్లాక్‌లో నిలిచిన వైద్య సేవలు**

**తీవ్ర ఇబ్బందులు పడిన రోగులు**



కేజీహెచ్ సీఎస్ఆర్ బ్లాక్‌లో సోమవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆస్పత్రిలో నూతనంగా నిర్మించిన సీఎస్ఆర్ బ్లాక్ అత్యంత కీలకమైనది. తీవ్ర అనారోగ్యం బారినపడినవారికి ఆ బ్లాక్‌లోనే చికిత్స అందిస్తుంటారు. ముఖ్యమైన శస్త్ర చికిత్సలు, క్యాన్సర్ వైద్య సేవలు, స్కానింగ్‌లు అక్కడే నిర్వహిస్తారు. అయితే సోమవారం ఉదయం ఒక్కసారిగా బ్లాక్‌లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. జనరేటర్ కూడా పనిచేయకపోవటంతో సుమారు రెండు, మూడు గంటల పాటు రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్కానింగ్‌లు నిలిచిపోయాయి. దీంతో వైద్య సేవల కోసం కొత్తగా వచ్చిన రోగులు తిరిగి వెళ్లిపోయారు. ఐఆర్‌సీయూ విభాగంలో వైద్యులు రోగులకు క ృత్రిమ శ్వాస అందించినట్టు సమాచారం. ఈ క్రమంలో ఒక రోగి మ ృతి చెందినట్టు ప్రచారం జరిగినా, ఆసుపత్రి వైద్యాధికారులు ధ్రువీకరించలేదు. రెండు రోజులుగా ఏకధాటిగా వర్షాలు కురుస్తుండడంతో సాంకేతిక సమస్య తలెత్తి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగినట్టు అధికారులు అభిప్రాయపడ్డారు. మధ్యాహ్నం సుమారు ఒంటి గంట ప్రాంతంలో విద్యుత్ సరఫరా పునరుద్ధరించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## ఉచిత ప్రయాణానికి డిజిటల్ ఐడెంటిటీ ఓకే ఆధార్ జెరాక్స్ కాపీలకు కూడా...

**వారం పాటు అనుమతించాలని ఆర్టీసీ నిర్ణయం**

ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణానికి వారం రోజులపాటు డిజిటల్ ఐడెంటిటీ కార్డులు, జెరాక్స్ కాపీలను అనుమతిస్తున్నట్టు విశాఖ రీజియన్ అధికారులు సోమవారం ప్రకటించారు. స్త్రీశక్తి పథకం ద్వారా ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు (రాష్ట్రానికి చెందినవారిగా ధ్రువీకరణ కోసం) ఆధార్, ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్, బ్యాంక్‌పాస్ బుక్, రేషన్ కార్డు...వీటిల్లో ఏదో ఒకటి ఐడెంటిటీగా కండక్టర్‌కు చూపించాలి. కొందరు ఒరిజినల్ ఆధార్ కార్డులు చూపిస్తుండగా, మరికొందరు ఆధార్‌కార్డు జెరాక్సులు, ఇంకొందరు సెల్‌ఫోన్‌లో డిజిటల్ ఆధార్ కార్డులు, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడీ వంటివి చూపుతున్నారు. సిబ్బంది వాటిని అనుమతించేందుకు నిరాకరిస్తున్నారు. సమస్య అధికారుల ద ృష్టికి వెళ్లింది. అన్ని డిజిటల్ ఐడెంటిటీ కార్డులను వారం రోజుల పాటు అనుమతించాలని, ఈలోగా మార్గదర్శకాలు జారీచేస్తామని ఆర్టీసీ ప్రధాన కార్యాలయం అధికారులు సూచించారు. దీంతో విశాఖ రీజియన్‌లో డిజిటల్ ఐడెంటింటీని అనుమతిస్తున్నట్టు అధికారులు వెల్లడించారు. విశాఖలో వివిధ రాష్ట్రాలకు చెందినవారు ఉన్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన మహిళలకు ఈ పథకం వర్తించదు.

## వాయుగుండంగా మారిన అల్పపీడనం..

వాతావరణ పరిస్థితిపై వైజాగ్ తుపాను హెచ్చరిక కేంద్రం జగన్నాథ్ కుమార్ కీలక సమాచారం ఇచ్చారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారిందని చెప్పారు. మంగళవారం నాడు మీడియాతో మాట్లాడిన ఆయన.. ఒరిస్సాలోని భవానీ పట్నానికి 90 కిలోమీటర్ల దూరంలో వాయుగుండం కేంద్రీక ృతమై ఉందన్నారు. ఈ వాయుగుండం దక్షిణ ఒరిస్సా, దక్షిణం చత్తీస్‌ఘడ్ మీదుగా ప్రయాణించి అల్ప పీడనముగా బలహీనపడే అవకాశం ఉందన్నారు. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలుచోట్ల తేలికపాటి నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని జగన్నాథ్ తెలిపారు.

**వాయుగుండం ఎఫెక్ట్.. భారీ వర్ష సూచన..** వాయుగుండం ఎఫెక్ట్‌తో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా భారీ వర్షం కురిసే అవకాశం ఉందని జగన్నాథ్ కుమార్ తెలిపారు పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. అన్ని పోర్టులలోనూ మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోందన్నారాయన. కోస్తా తీరం వెంబడి 45 నుంచి 55 కిలోమీటర్లు వేగంతో ఈదురు గాలులు వీస్తాయని.. మత్స్యకారులు వేటకు వెళ్లవొద్దని వాతావరణ శాఖ అధికారులు సూచించారు.

**ఈ జాగ్రత్తలు తీసుకోండి..** భారీ వర్ష సూచన నేపథ్యంలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షితమైన ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించారు. పిడుగులు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో.. ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదన్నారు. వ్యవసాయ పనులకు వెళ్లిన వారు చెట్ల కింద తలదాచుకోవద్దని సూచించారు.

# విశాఖ ఉక్కు ప్లాంట్‌పై దుష్ప్రచారానికి తెరదించాలి

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్

మంగళగిరి చీఫ్ బ్యూరో ఆగస్టు 19 నంది పత్రిక

విశాఖ ఉక్కు ప్లాంట్ ప్రైవేటీకరణపై దుష్ప్రచారానికి తెరదించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ అన్నారు. ఈ సందరరేగా మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ "విశాఖ ఉక్కు ప్లాంట్ ప్రైవేటైజ్ అవుతుందంటూ వైసీపీకి అనుబంధంగా ఉన్న కొంతమంది నాయకులు, కార్మిక సంఘాల నేతలు చేస్తున్న ప్రచారం పూర్తిగా నిరాధారం. ఉక్కు ఆంధ్రలోకమనే నినాదాన్ని నమ్మి పోరాడిన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, విశాఖ ఉక్కు ప్లాంట్ ఎప్పటికీ ప్రైవేటీకరణ కాదు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్టీల్ ప్లాంట్ పరిరక్షణలో కీలకపాత్ర పోషించారు" అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.11,440 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.2,600 కోట్లు సమకూర్చి మొత్తం రూ.14,000 కోట్లకు పైగా నిధులు తెచ్చి ప్లాంట్‌కి ఆర్థిక ఊపిరి ఇచ్చిన విషయాన్ని పేర్కొన్నారు. ఈ నిధులతో ముడిసరుకు, విద్యుత్, నీటి అవసరాలు తీర్చేలా భరోసా కల్పించారని స్పష్టం చేశారు. 1998లో అటల్ బిహారీ వాజ్ పేయి గారు ప్రధాని ఉన్న సమయంలోనూ, విశాఖ ఉక్కు ప్లాంట్ కష్టాల్లో ఉన్నప్పుడు అప్పటి నేతలు కలసి రూ.1,350 కోట్లు తెచ్చి కాపాడిన విషయాన్ని గుర్తు చేశారు. నేడు మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు గారు, ఎంపీ భరత్ తో పాటు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వ సహకారంతో భారీ నిధులు సమకూర్చినందువల్లే ప్లాంట్ మళ్లీ లాభదాయక దిశగా పయనిస్తోందని వివరించారు. కొందరు కార్మిక సంఘ నేతలు ప్లాంట్ మొత్తం ప్రైవేటీకరణ అవుతుందని స ృష్టిస్తున్న అపోహలకు వాస్తవ ఆధారం లేదని స్పష్టం చేశారు. కొంతమంది కాంట్రాక్ట్ వర్క్‌లను మెరుగైన సేవలు అందించేలా ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం జరిగిందని, ఇది కొత్త విషయం కాదని, గతంలో కూడా ఇదే విధానం కొనసాగిందని తెలిపారు. ప్రస్తుతం ప్లాంట్‌లో 15 వేల మందికి పైగా కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని, వారి సహకారంతోనే ఉత్పత్తి కొనసాగుతోందని వివరించారు. ప్లాంట్‌లో మూడు బ్లాస్ట్ ఫర్నేసులు ఉన్నాయి. అందులో రెండు పూర్తిస్థాయి సామర్థ్యంతో నడిస్తేనే బ్రేక్‌ఈవెన్ సాధ్యమవుతుందని, ప్రస్తుతం పూర్తి సామర్థ్యంతో పని చేయడం వల్ల లాభాల్లోకి ప్రవేశిస్తుందని పేర్కొన్నారు. నెలకు రూ.240 కోట్ల జీతభత్యాల భారం ఉన్నప్పటికీ, పూర్తి స్థాయి ఉత్పత్తితోనే నెలకు రూ.100 నుండి రూ.200 కోట్లు లాభాలు సాధ్యమని వివరించారు. ఇక వైసీపీ పాలనలో 2020%--%25 మధ్యకాలంలో ప్లాంట్ కేవలం 20%--%30 శాతం సామర్థ్యంతోనే నడిచిందని, ఒక్క బ్లాస్ట్ ఫర్నేస్ మాత్రమే రన్ చేయడం వల్ల నష్టాల్లో కూరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాదు ఆ సమయంలో కొందరు కార్మిక నాయకులు కాంట్రాక్టు ఉద్యోగాల పేరుతో రూ.3 నుండి రూ.8 లక్షల వరకు వసూలు చేసి, వందలాది మంది "బ్రాస్ట్ వర్కర్స్" పేరుతో జీతాలు తీసుకునేలా అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఈ అంశాలపై కఠిన విచారణ తప్పదని స్పష్టం చేశారు. ఇకనైనా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు ఆపాలని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. విశాఖ ఉక్కు ప్లాంట్‌ను పూర్తి స్థాయిలో లాభాల్లోకి తీసుకెళ్లడం కూటమ ప్రభుత్వ లక్ష్యమని, అది ఎప్పటికీ పబ్లిక్ సెక్టార్‌లోనే కొనసాగుతుందని హామీ ఇచ్చారు. నిర్వాసిత కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించే దిశగా చర్యలు కొనసాగుతాయని, 8,000 మంది నిర్వాసితులకు న్యాయం జరిగేలా ఇప్పటికే కేంద్రాన్ని ఒత్తిడి తీసుకొచ్చామని పేర్కొన్నారు.

అదేవిధంగా, సోషల్ మీడియా ద్వారా తప్పుడు వార్తలు వ్యాప్తి చెందడం రాష్ట్రానికి ప్రమాదకరమని నేతలు హెచ్చరించారు. "అజ్ఞానం కన్నా తప్పుడు జ్ఞానం ప్రమాదకరం" అని చెబుతూ, ఎవరైనా సమాచారాన్ని పంచే ముందు వాస్తవాలు తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అమరావతి వరద ముంపు, విశాఖ స్టీల్ ప్రైవేటైజేషన్ వంటి దుష్ప్రచారాలు వైసీపీకి అనుబంధమైన వ్యక్తుల వల్లనే జరుగుతున్నాయని, ఇటువంటి ప్రయత్నాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత, మంత్రి నారా లోకేష్ పర్యవేక్షణలో విశాఖ స్టీల్ ప్లాంట్ అభివ ృద్ధి, పబ్లిక్ సెక్టార్ బలోపేతం, నిర్వాసితులకు న్యాయం, కార్మికుల సంక్షేమం అన్నీ సాధ్యమవుతాయని ఆయన స్పష్టం చేశారు. "ప్లాంట్ ప్రైవేటీకరణ అవుతుంది"

అనే వాదనకు ఎలాంటి ఆధారాలు లేవని, ఎవరైనా ఇలాంటి ప్రచారం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# మరింత మెరుగ్గా.. బీసీ హాస్టళ్ల నిర్వహణ

**వంద మార్కులతో హాస్టళ్ల పనితీరు అంచనా**

**విభాగాల వారీగా మార్కులు కేటాయింపు**

**విద్యార్థుల హాజరుకు 10 మార్కులు**

**ఉత్తీర్ణత శాతానికి 40 మార్కుల్ను**

**పీ-4 మోడల్ అమలుకు 6 మార్కులు**

**అత్యధిక మార్కులు సాధించిన వార్డెన్లకు బదిలీలు, పదోన్నతుల్లో ప్రాధాన్యం**

**బీసీ విద్యార్థులకు నాణ్యమైన విద్యే లక్ష్యం : మంత్రి సవిత**

అమరావతి చీఫ్ బ్యూరో ఆగస్టు 19 నంది పత్రిక

కార్పొరేట్ విద్యా సంస్థల హాస్టళ్లకు ధీటుగా, సొంతింటిని మరిపించే సౌకర్యాలతో బీసీ బిడ్డలకు ఆరోగ్య భద్రతతో కూడిన నాణ్యమైన విద్యను అందించేలా రాష్ట్రంలో బీసీ హాస్టళ్ల నిర్వహణకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. నిధులు, పరికరాలు అందించడమే కాకుండా మంచి పనితీరు కనబరిచే హాస్టళ్లకు మార్కులు వేయనుంది. అత్యధిక మార్కులు సాధించిన హాస్టళ్ల వార్డెన్లకు బదిలీలు, పదోన్నతల్లో ప్రాముఖ్యతనిచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 1,110 బీసీ హాస్టళ్లు ఉన్నాయి. వాటిలో 747 ప్రీ మెట్రిక్ హాస్టళ్లు, 363 పోస్టు మెట్రిక్ హాస్టళ్లు ఉన్నాయి. 660 వసతి గ ృహాలు ప్రభుత్వ భవనాల్లో ఉండగా,. మిగిలిన 450 హాస్టళ్లు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. అధికారంలోకి కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి బీసీ హాస్టళ్లపై ప్రత్యేక ద ృష్టి సారించింది. 104 బీసీ సంక్షేమ హాస్టళ్లలో ఎస్ఆర్ శంకరన్ రిసోర్సు సెంటర్లను ఏర్పాటు చేసింది. గత ప్రభుత్వం చెల్లించకుండా మిగిల్చిన రూ.76.38 కోట్ల డైట్ ఛార్జీలను కూటమి ప్రభుత్వం చెల్లించింది. వసతి గ ృహాల్లో ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ (ఎఫ్.ఆర్.ఎస్.) అటెండెన్స్ విధానాన్ని ప్రవేశ పెట్టి పారదర్శకతకు పెద్దపీట వేసింది. వసతి గ ృహాల భవనాల్లో మరమ్మతులకు రూ.13.10 కోట్లు మంజూరు చేసింది. డీఎంఎఫ్, సీఎస్ఆర్ ఫండ్స్, ఇతర వనరుల ద్వారా రూ.20 కోట్లకు పైగా జిల్లా కలెక్టర్ల ద్వారా సమీకరించి, వసతి గ ృహాల్లో మరమ్మతులు, విద్యార్థులకు కావాల్సిన సౌకర్యాలను కల్పించింది. వసతి గ ృహాలకు అవసరమైన వంట పాత్రలతో పాటు విద్యార్థులకు అవసరమైన సామాగ్రి కొనుగోలుకు రూ.18 కోట్లు అందజేసింది. వసతి గ ృహ పిల్లలకు సన్నబియ్యంతో నాణ్యమైన, రుచికరమైన భోజనం అందిస్తోంది. కూటమి ప్రభుత్వానికి చెందిన పలువురు ఎమ్మెల్యేలు తమ నిధులతో తమ నియోజక వర్గాల్లో ఉన్న బీసీ హాస్టళ్లలో అభివ ృద్ధి పనులు చేపట్టారు. ఎంపీలు బస్తిపాటి నాగరాజు, కలిశెట్టి అప్పలనాయుడు తమ ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి కోటి రూపాయల చొప్పున బీసీ హాస్టళ్ల అభివ ృద్ధికి కేటాయించారు.

**హాస్టళ్ల నిర్వహణకు మార్కులు** విమర్శలకు తావివ్వకుండా పారదర్శకతతో బీసీ హాస్టళ్ల నిర్వహణకు కూటమి ప్రభుత్వం నిర?యించింది. దీనిలో భాగంగా, బాగా పనిచేసే హాస్టళ్లకు 100 మార్కులు ఇవ్వనుంది. మార్కులను ప్రతి ఏటా యాన్యువల్ కానిడేన్షియల్ రిపోర్టు(ఏసీఆర్) ద్వారా వార్డెన్ల పనితీరును రాష్ట్ర కార్యాలయానికి అందజేయనున్నారు. విధుల్లో చిత్తశుద్ధితో పనిచేసే వార్డెన్లకు కూడా ప్రోత్సాహించేలా ప్రణాళికులు రూపొందించింది. అత్యధిక మార్కులు సాధించిన వార్డెన్లకు బదిలీలు, పదోన్నతుల్లో ప్రాధాన్యమిచ్చేలా చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు హాస్టల్ పనితీరు అంచనా విధానానికి శ్రీకారం చుడుతోంది.

**మార్కులు కేటాయింపు ఇలా...** బీసీ హాస్టళ్ల పనితీరు మెరుగుపరిచే ప్రణాళికల్లో భాగంగా 100 మార్కులు కేటాయిస్తోంది. విద్యార్థుల హాజరుకు 10 మార్కులు, పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభకు 20 మార్కులు, ఉత్తీర?తా శాతం ఆధారంగా మరో 20 ఇవ్వనున్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మెనూ అమలు చేస్తే 10 మార్కులు, హాస్టళ్లలో ఎటువంటి ఘటనలూ చోటుచేసుకోకపోతే మరో 5 మార్కులు ఇవ్వనున్నారు. హాస్టళ్ల నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, పచ్చదనం పెంపుదలకు 5 మార్కులు, పేరెంట్స్ మీటింగ్స్ కు 4 మార్కులు, ఎప్పటికప్పుడు హాస్టళ్లలో వైద్య శిబిరాల ఏర్పాటుకు 4 మార్కులు, రికార్డుల నిర్వహణ, సకాలంలో బిల్లుల అందజేతకు 4 మార్కులు, సాంకేతిక విద్య అమలు, విద్యార్థులతో చేయించే నూతన ఆవిష్కరణలకు 4 మార్కులు, పీ-4 మోడల్ అమలుకు 6 మార్కులు, హాస్టళ్ల నిర్వహణపై విమర్శలు రాకుండా మెరుగైన పనితీరు కనబర్చే వార్డెన్లకు 2 మార్కులు ఇవ్వనున్నారు.

**బీసీ విద్యార్థులకు నాణ్యమైన విద్యే లక్ష్యం** బీసీ హాస్టళ్ల నిర్వహణపై సీఎం చంద్రబాబు ప్రత్యేక ద ృష్టి సారించారు. కార్పొరేట్ విద్యా సంస్థల ధీటుగా బీసీ హాస్టళ్లలో సౌకర్యాలు కల్పిస్తున్నాం. బీసీ హాస్టళ్లలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్య భద్రత అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. సన్నబియ్యం భోజనం అందిస్తున్నాం. సీసీ కెమెరాలు, ఇన్వర్టర్లు, స్వఛమైన తాగునీటికి ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నాం. గత ప్రభుత్వం పెట్టిన డైట్ బకాయిలు, కాస్మొటిక్ చార్జీలు చెల్లించాం. ఎప్పటికప్పుడు డైట్ బిల్లులు, కాస్మోటిక్ ఛార్జీలు చెల్లిస్తున్నాం. హాస్టళ్ల మరమ్మతులకు నిధులు మంజూరు చేశాం. హాస్టల్ విద్యార్థులకు తల్లికి వందనంతో పాటు డాక్టర్ సర్వేపల్లి రాధాక ృష?న్ విద్యా మిత్ర కిట్లు అందజేశాం. కంప్యూటర్ విద్యకు ప్రాధాన్యమిస్తున్నాం. హాస్టల్ విద్యార్థులకు కంటికి రెప్పలా కాపాడుకుంటున్నాం. బీసీ హాస్టళ్ల నిర్వహణ మెరుగుపరచడంతో పాటు విధి నిర్వహణలో చిత్తశుద్ధితో పనిచేసే వార్డెన్లకు గుర్తింపు ఇవ్వాలనే ఉద్దేశంతోనే మార్కులు విధానం తీసుకొస్తున్నాం. ఈ విధానంతో బీసీ హాస్టళ్లు పనితీరు మరింత పెరుగుపడడం ఖాయమన్నారు



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com